ఫ్రాన్స్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
బాంబే మరకా గొప్ప తయారి

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA – Regd. No. H/HD 231 – Licenced to post Without prepayment – హైదరాబాదు – శుక్రవారం – 8-2-1985 – సంపుటం 71 – సంచిక: 304 – పుటలు – 8 వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION

పూర్తి రక్షణకు 'బైసన్' బ్రాండ్ టార్పాలిన్నే యెన్నుకోండి
BISON BRAND
మాన్యుఫాక్చరర్స్: కార్గో టార్పాలిన్ ఇండస్ట్రీస్
జె. పి. ఎన్. రోడ్, పి. బి. నెం. 6566.
బెంగుళూరు - 560002. (ఫోన్: 224326)
స్టాకిస్టులు—డీలర్లు కావలెను — ఇంగ్లీషులో వ్రాయండి.

కాంగ్రెస్ జాబితాలో దాదాపు 150 కొత్తముఖాలు

రాజశేఖరరెడ్డి, మదన్ మోహన్, బాగారెడ్డి, జీవన్ రెడ్డి, జనునకు టిక్కెట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 7:
సినీనటి జమున, రాష్ట్ర ఎ.సి.సి. (ఐ) అధ్యక్షుడు డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి రద్దయిన శాసనసభలో కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ ఎ. మదన్ మోహన్ ప్రస్తుత తులకూశాసనసభ ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో పోటీచేయడానికి కాంగ్రెస్ (ఐ) టికెట్లు లభించాయి.

శ్రీపతి జమున గుంటూరుజిల్లా మంగళగిరి నుండి పోటీ చేస్తారు.

పార్టీ పార్లమెంటరీబోర్డు ఆమోదించిన 290 మంది అభ్యర్థుల జాబితాను సి.సి.సి. (ఐ) గురువారం నాయంత్రం విడుదల చేసింది. నాయిగనియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను ఇంకా ప్రకటించవలసి ఉన్నది.

గుడివాడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుపై సినీనటుడు కృష్ణ దాసగారైన యువజన కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ వి. సూర్యనారాయణబాబు పోటీ చేస్తారు.

ఎన్ఆర్‌పై హిందూపూర్‌లో శ్రీ ఇ. అదిమూర్తి- సత్యవేడులో శ్రీ రామచంద్రారెడ్డి పోటీ చేస్తారు.

కాంగ్రెస్ (ఐ) జాబితాలో గతంలో ఎప్పుడో ఒకప్పుడు మంత్రులుగా పనిచేసిన 24 మంది అభ్యర్థులు, రద్దు చేయబడిన శాసనసభలోని 35 మంది సభ్యులు ఉన్నారు.

పార్టీ మహిళలకు 29 మంది దాకా నిలబెట్టింది. వీరిలో 10 మంది యువజన కాంగ్రెసు (ఐ) నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా నాయకులకు టిక్కెట్లు లభించాయి. వీరిలో రాష్ట్ర యువజన కాంగ్రెసు [ఐ] అధ్యక్షుడు శ్రీ డి. చిన్నారెడ్డి కూడా ఉన్నారు.

టిక్కెట్లు లభించిన మాజీ మంత్రులలో మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ సి. జగన్నాథరావు, శ్రీ ఎం. బాగారెడ్డి ఉన్నారు.

ఎన్. టి. ఆర్. మంత్రి వర్గంలో మంత్రిగా ఉండి తర్వాత భాస్కరరావు మంత్రి వర్గంలో చేరి లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన శ్రీ టి. జీవన్‌రెడ్డికి, లోక్‌సభ ఎన్నికల అనంతరం డా. ఎం. చెన్నారెడ్డి పార్టీ ఎన్. డి. పి. బి. నుండి రాజీనామా చేసిన శ్రీ జి.వి. సుదాకరరావుకికూడా టిక్కెట్లు లభించాయి.

1983లో నంగారెడ్డినుండి కాంగ్రెస్(ఐ) తరుగుడాటు అభ్యర్థిగా పోటీచేసి అస్థానాన్ని గెలుచుకుని, గత సెప్టెంబరులో శ్రీ ఎన్. టి. రామారావు తిరిగి అధికారానికివచ్చాక తెలుగుదేశం పార్టీలో చేరి, లోక్‌సభ ఎన్నికల ముందు రాజీనామా చేసిన శ్రీ వి. రామచంద్రారెడ్డికి కూడా అదే స్థానానికి టిక్కెట్టు ఇవ్వబడింది.

ఇద్దరు సి. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శులు శ్రీమతి లక్ష్మీదేవి, శ్రీ కె. రాజేంద్ర ప్రసాద్‌లకు కూడా టిక్కెట్లు లభించాయి. శ్రీపతి లక్ష్మీదేవి కల్యాణదుర్గం నుండి, శ్రీ రాజేంద్రప్రసాద్ రేపల్లె నుండి పోటీ చేస్తారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు (ఎం. పి.) కు మూడు దశాబ్దాల తర్వాత ఖమ్మం జిల్లా సత్తుపల్లి సీటు ఇవ్వబడింది. మాజీ మంత్రి స్వర్గీయ కొదాటిరాజమల్లు సతీమణి శ్రీమతి దేవకీదేవికి ఆదిలాబాదు జిల్లా చిన్నూరు సీటు యిచ్చారు.

ప్రాభవించిన అంచనాల ప్రకారం, రద్దయిన శాసనసభలోని 60 మంది కాంగ్రెసు సభ్యులలో దాదాపు అందరికీ తిరిగి టికెట్లు లభించాయి. 294 స్థానాలు గల ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 150 మంది కొత్త వారికి సీట్లు లభించాయి.

ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి తిరిగి కడప జిల్లా పులివెందుల నుండి రద్దయిన శాసన సభలో కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ ఎ. మదన్‌మోహన్ తిరిగి సిద్దిపేట నుండి ఇం.కాం. అభ్యర్థులుగా పోటీ చేస్తారు.

మాజీ మంత్రులలో శ్రీ దనుమోలు వెంకట్రావుకు కృష్ణా జిల్లా పైలవరం సీటు, శ్రీ పాలడుగు వెంకట్రావుకు నూజివీడు సీటు, శ్రీ టీడీపీరావుకు ఆదిలాబాద్ జిల్లా బోథ్ (షె.తె) సీటు, శ్రీ జి. వి. సుధాకరరావుకు అక్కిపేట, సీటు, శ్రీ కె. పాపయ్యకు సత్తెంపల్లి జిల్లా రాపన్నపేట, సీటు ఇవ్వబడ్డాయి.

శ్రీ దాగారెడ్డి జహీరాబాద్ నుండి పోటీచేస్తారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావుపై గుడివాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా శ్రీ వి. సూర్యనారాయణబాబు పోటీ చేస్తారు.

ఎన్ ఆర్‌పై హిందూపూర్‌లో శ్రీ ఇ. అదిమూర్తి- సత్యవేడులో శ్రీ రామచంద్రారెడ్డి పోటీ చేస్తారు.

కాంగ్రెస్ (ఐ) జాబితాలో గతంలో ఎప్పుడో ఒకప్పుడు మంత్రులుగా పనిచేసిన 24 మంది అభ్యర్థులు, రద్దు చేయబడిన శాసనసభలోని 35 మంది సభ్యులు ఉన్నారు.

పార్టీ మహిళలను 29 మంది దాకా నిలబెట్టింది. వీరిలో 10 మంది యువజన కాంగ్రెసు (ఐ) నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా నాయకులకు టిక్కెట్లు లభించాయి. వీరిలో రాష్ట్ర యువజన కాంగ్రెసు [ఐ] అధ్యక్షుడు శ్రీ డి. చిన్నారెడ్డి కూడా ఉన్నారు.

టిక్కెట్లు లభించిన మాజీ మంత్రులలో మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ సి. జగన్నాథరావు, శ్రీ ఎం. బాగారెడ్డి ఉన్నారు.

ఎన్. టి. ఆర్. మంత్రి వర్గంలో మంత్రిగా ఉండి తర్వాత భాస్కరరావు మంత్రి వర్గంలో చేరి లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన శ్రీ టి. జీవన్‌రెడ్డికి, లోక్‌సభ ఎన్నికల అనంతరం డా. ఎం. చెన్నారెడ్డి పార్టీ ఎన్. డి. పి. బి. నుండి రాజీనామా చేసిన శ్రీ జి.వి. సుధాకరరావుకికూడా టిక్కెట్లు లభించాయి.

1983లో నంగారెడ్డినుండి కాంగ్రెస్(ఐ) తరుగుడాటు అభ్యర్థిగా పోటీచేసి అస్థానాన్ని గెలుచుకుని, గత సెప్టెంబరులో శ్రీ ఎన్. టి. రామారావు తిరిగి అధికారానికివచ్చాక తెలుగుదేశం పార్టీలో చేరి, లోక్‌సభ ఎన్నికల ముందు రాజీనామా చేసిన శ్రీ వి. రామచంద్రారెడ్డికి కూడా అదే స్థానానికి టిక్కెట్టు ఇవ్వబడింది.

ఇద్దరు సి. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శులు శ్రీమతి లక్ష్మీదేవి, శ్రీ కె. రాజేంద్ర ప్రసాద్‌లకు కూడా టిక్కెట్లు లభించాయి. శ్రీపతి లక్ష్మీదేవి కల్యాణదుర్గం నుండి, శ్రీ రాజేంద్రప్రసాద్ రేపల్లె నుండి పోటీ చేస్తారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు (ఎం. పి.) కు మూడు దశాబ్దాల తర్వాత ఖమ్మం జిల్లా సత్తుపల్లి సీటు ఇవ్వబడ్డారు. మాజీ మంత్రి స్వర్గీయ కొదాటిరాజమల్లు సతీమణి శ్రీమతి దేవకీదేవికి ఆదిలాబాదు జిల్లా చిన్నూరు సీటు యిచ్చారు.

ప్రాభవించిన అంచనాల ప్రకారం, రద్దయిన శాసనసభలోని 60 మంది కాంగ్రెసు సభ్యులలో దాదాపు అందరికీ తిరిగి టికెట్లు లభించాయి. 294 స్థానాలు గల ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 150 మంది కొత్త వారికి సీట్లు లభించాయి.

శృంగారవరంకోట: ప్రకటించలేదు.
పాడేరు: (ఎస్.టి) సత్యరాసపాలరాజు
మూడుగులు: కె. రామానాయుడు
బోడవరం: జి. కన్నంనాయుడు
అనకాపల్లి: ఎం. సత్యనారాయణ
పరవాడ: ఎస్. చిరంజీవినాయుడు
ఎలమంచిలి: వీసం నన్యానినాయుడు
పాయకరావుపేట (ఎస్. టి) జి. హర్షకుమార్
నర్సీపట్నం: రాజాసాగిరాజువంద్రరాజు
చింతపల్లి (ఎస్. సి.): కె. వీరభద్ర శమంతకమణి
ఎల్లవరం (ఎస్.టి): జి. ప్రకాశరావు
జార్గంపాడి: సి. అచ్యుతదేవాయి
రాజమండ్రి: ఎ. సి. జె. రెడ్డి (పర పాలక సంఘం అధ్యక్షుడు)
కడియం: సి. హెచ్. మహామహేశ్వర్
జగ్గంపేట: పరాసం శేషగిరరావు
పెద్దాపురం: డి.సత్యనారాయణమూర్తి
ప్రత్తిపాడు: ఎస్. ఎస్. రాజమనోహర్
తుని: శ్రీమతి ఎం. ఎస్. విజయలక్ష్మి
పిఠాపురం: ఎస్. వీరభద్రరావు
సంబర: బోలశనాయుడు
కాకినాడ: డి. సూర్యారావు
తాళ్ళరేవు-పి. రాజశేఖర్
అనపర్తి-పి. అమ్మిరెడ్డి
రామచంద్రాపురం - పి. సుభాష్‌చంద్రబోస్
అలమూరు-పి. సూర్యప్రకాశ్ రావు
మమ్మిడివరం (ఎస్.సి.) డాక్టర్ జి. కె. వరప్రసాద్
అల్లవరం (ఎస్. సి.) - శ్రీమతి కె. రాధమణి
అమలాపురం-పి. కామేశ్వర్‌రావు
కొత్తపేట-పి. ఆర్. కె. రాజు
నగరం-జి. రామారావు
రాజోలు-పి. హనుమంతరావు
నరసాపురం-ఎం. సూర్యనారాయణ
పాలకొల్లు: బి. వెంకటరావు
ఆచంట (ఎస్.సి.) శ్రీమతి కె. అంబుజ
పీలవరం: బండి నాగేంద్ర వెంకట రమేశ్ నాయుడు
ఉండి: డి.వి. బాలసుబ్రహ్మణ్యం
పెనుగొండ: పి.వి. సత్యరాజు
తణుకు: కె. అనంతరామమూర్తి
అత్తిలి: కె. సత్యనారాయణరాజు
జాదేపల్లిగూడెం: ఇ.వి.ఎం. ప్రసాద్
ఉంగటూరు: డి. లక్ష్మణరావు
దెందులూరు: శ్రీమతి ఎస్. పేరిపాల్ పద్మావతిదేవి.
ఏలూరు: బండిదాల సత్యనారాయణ
గోపాలపురం: (ఎస్.సి) శ్రీమతి ఎస్. యూస్రీరాణి
కొవ్వూరు: బి. శేషగిరిరావు
పోలవరం (ఎస్.టి) : ఆర్. లక్ష్మీనారాయణ
దింతలపూడి: ఎం. సత్యనారాయణ
జగ్గయ్యపేట: పెద్దకాపాటి వెంకటేశ్వరరావు
నందిగామ: ఎం. గాంధీ
విజయవాడ (పశ్చిమ): ఎం. కె. బేగ్
విజయవాడ (తూర్పు): వి. మోహన రంగారావు
కడిరి: ఎస్. మహ్మద్‌యూసఫ్
నల్లమడ: ఎ వీరప్ప
గోరంట్ల: ఎం. రఘునాథరెడ్డి
హిందూపురం: ఇ. అదిమూర్తి
మడకశిర: వై. టి. ప్రభాకరరెడ్డి
పెనుకొండ: జి. వీరన్న
కళ్యాణదుర్గ్ (ఎస్. సి.): శ్రీమతి ఎం. లక్ష్మీదేవి
రాయదుర్గ్: వి. ఉల్లికొండప్ప
ఉరవకొండ: వి. గోపినాథ్
గుత్తి: ఎ. జగదీష్
సింగనమల (ఎస్. సి.) - శ్రీమతి పి. అనంతపురం-నారాయణరెడ్డి
దర్మవరం-కె. సూర్యప్రకాశ్ రెడ్డి
తాడిపత్రి-దివాకర్‌రెడ్డి
అలూరు: మసాల ఈరన్న
ఆదోని: రాయచోటి రామయ్య
ఎమ్మిగనూరు: దేవేంద్రగౌడ్
కోడుమూరు (ఎస్.సి.): దామోదరం మనుస్వామి
కర్నూలు: దాబూద్‌ఖాన్
పత్తికొండ: వి. రామకృష్ణారెడ్డి
బోన్-శ్రీ కె. కోదండరామిరెడ్డి
కోయిలకుంట్ల-డాక్టర్ రామిరెడ్డి
ఆళ్ళగడ్డ-శ్రీ జి. ప్రతాపరెడ్డి
పాణ్యం-శ్రీమతి వనజాక్షి
నందికొట్కూరు-శ్రీ టి. కేశవయ్యరెడ్డి
నంద్యాల-శ్రీ జి. పార్థసారథిరెడ్డి
ఆత్మకూరు-శ్రీ నాగలక్ష్మిరెడ్డి
కంకిపాడు-పిన్నా వెంకటేశ్వరరావు
పైలవరం-దనుమోలు వెంకటరావు
తిరువూరు (ఎస్. సి.) - మువులగు నూజివీడు-పాలడుగు వెంకటరావు
గన్నవరం-కె. పి. రెడ్డయ్య
ఉయ్యూరు-ఎం. సుబ్బారెడ్డి
గుడివాడ- యు. సూర్యనారాయణబాబు
మొదినేపల్లి - పిన్నమనేని కోటేశ్వరరావు
పైడికలుపు-కె. బాపిరాజు
పమర్రేశ్వరం-పి. నిరంజనరావు
బందరు: శ్రీమతి తిరుమాని పేరంగాయారు
నిడుమోలు: (ఎస్. సి.)ఎం. వినయబాబు
అవనిగడ్డ: మండలి వెంకటకృష్ణారావు
కూచినపూడి: డి. వెంకటయ్య
రేపల్లె: కె. రాజేంద్రప్రసాద్
వేమూరు: పి. ఎల్. వి. ప్రసాదరావు
దుగ్గిరాల: ఎల్. నవకారెడ్డి
తెనాలి: శ్రీమతి డి. ఇందిర
పొన్నూరు: పి. హెచ్. వెంకటరావు
బాపట్ల: గంగరాజు శ్రీనివాస్
ప్రత్తిపాడు: చుక్కా పీటర్ పాల్
గుంటూరు (1): మహ్మద్‌జానీ
గుంటూరు (2): జయరాం బాబు
మంగళగిరి: శ్రీమతి జమున
తాడికొండ (ఎస్.సి.): కె. సాంబశివరావు
పత్తెపల్లి: శ్రీమతి కె. ఓ. పద్మజత
పెదకూరపాడు: సయ్యద్ మహబూబ్
గురజాల: కె. వి. నరసిరెడ్డి
మాచెర్ల - ఎస్. కృష్ణ
మినుకొండ- సి. హెచ్. వెంకట నారాయణరావు
నరసరావుపేట - కె. ఆంజనేయులు
చిలకలూరిపేట- సోమేపల్లి సాంబయ్య
చీరాల - ఎ. సర్వేశ్వరరావు
పరచూరు - గాదె వెంకటరెడ్డి
మార్టూరు - పాదినేని చౌదరయ్య
అద్దంకి - కె. హనుమయ్య
ఒంగోలు - పి. మాలకొండయ్య నాయుడు
సంతనూతలపాడు (ఎస్. సి.) - సి. హెచ్. పాల్
కందుకూరు: ఎం. ఆదినారాయణ రెడ్డి
కనిగిరి: ఎం. ప్రభాకరరావు
కొండేపి: జి. అచ్యుతకుమార్.
కంభం: కందుల నాగార్జునరెడ్డి
దర్శి: డాక్టర్ ఎస్. పిచ్చిరెడ్డి
మార్కాపురం: ఎస్. కె. పి. కొండల రెడ్డి
గిద్దలూరు: ఎం. వి. ఆర్. రెడ్డి
ఉదయగిరి: ఎం. రాజామోహన్
కావలి: కె. యానాదిగౌడ్
అల్లూరు: పెర్ల అనందరావు
కోవూరు: దేవకుమారరెడ్డి
అత్మకూరు: డాక్టర్ బి. సుందరరామి రెడ్డి
రాపూరు: ఎం. వెంకటదామనాయుడు
నెల్లూరు: కె.వి. సుబ్బారెడ్డి
సర్వేపల్లి: విజయకుమారరెడ్డి
గూడూరు (ఎస్.సి.): డాక్టర్ ఎం. రామయ్య
సూళ్ళూరుపేట (ఎస్.సి.): వి. నాగయ్య
వెంకటగిరి: పి. బాలకృష్ణారెడ్డి
శ్రీకాళహస్తి: పి. పట్టాభిరెడ్డి
సత్యవేడు (ఎస్. సి) : డాక్టర్ కె. బాలసుందరం
నగరి: ఆర్. చెంగారెడ్డి
పుత్తూరు: ఎం. ప్రసాద్
పేరంబెరి (ఎస్. సి) : శ్రీమతి డాక్టర్ జి. కుతూహలం
చిత్తూరు: ఆర్. కె. గోపినాథన్
పలమనేరు (ఎస్.సి) : డాక్టర్ ఎస్. మణ్యంగం
కుప్పం: డాక్టర్ ఎస్. కృష్ణ
పుంగనూరు: శ్రీమతి పద్మావతి
మదనపల్లి: ఆల్లూరి సుబ్రహ్మణ్యం
తంబళ్ళపల్లి టి. ఎస్.: శ్రీనివాసరెడ్డి
వాయల్పాడు: ఎస్. అమరనాథరెడ్డి
పీలేరు: రామచంద్రారెడ్డి
చంద్రగిరి: బాలకృష్ణమోహరి
తిరుపతి: ఎం. రామిరెడ్డి
కోడూరు (ఎస్. సి.) : ఎస్.వెంకట సుబ్బయ్య
రాజంపేట: శ్రీమతి ప్రభావతమ్మ
రాయచోటి: ఎస్. నాగిరెడ్డి
లక్కిరెడ్డిపల్లి: జి. మోహన్‌రెడ్డి
కడప-ఎం. చంద్రశేఖర్ రెడ్డి
బద్వేలు - డాక్టర్ వి. శివరామకృష్ణారావు
మైదుకూరు-డాక్టర్ డి. ఎల్. రవీంద్ర రెడ్డి
ప్రొద్దుటూరు - ఎన్. ఎం. పార్థసారథి
జమ్మలమడుగు- టి. హృషీకేశ్వరరెడ్డి
కమలాపురం-డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి
పులివెందుల - డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి
అట్మంపేట: శ్రీమతి సి. జయలతి
నాగర్‌కర్నూలు: శ్రీ వి. ఎస్. గౌడ్
కల్వకుర్తి: శ్రీ జె. చిత్తరంజన్‌దాస్
షాద్‌నగర్ (ఎస్.సి.) : శ్రీ బి. కిష్టయ్య
దేవరకద్ర: శ్రీ పి. రంగారావు
మహబూబ్‌నగర్: శ్రీమతి కె. జయలక్ష్మీదేవి
వనపర్తి: శ్రీ జి. చిన్నారెడ్డి.
కొల్లాపూర్-కె. వెంకటేశ్వరరావు
అలంపూర్-శ్రీమతి బి. అనురాధమ్మ
గద్వాల-డి. కె. సమరసింహారెడ్డి
అమరచింత-కె. పీతారెడ్డి
మక్తల్-జి. నరసింహులు నాయుడు
కొడంగల్-గురునాథరెడ్డి
కొత్తూరు-ఎం. చంద్రశేఖర్
వికారాబాదు-కె. ఆర్. కృష్ణస్వామి
పర్గి-అహమ్మద్ జరీప్
చేవెళ్ళ- కె. విక్రంరెడ్డి
ఇబ్రహీంపట్నం - ఎం. వి. సత్యనారాయణ
మహేశ్వరం-కె. ప్రకాశ్‌గౌడ్
హయత్‌నగర్-మేజర్ కె. ప్రభాకర రెడ్డి
పటన్‌నగర్-పి. ఎల్. శ్రీనివాస్
సికిందరాబాదు-గౌరీశంకర్
ఖైరతాబాదు : పి. జనార్దనరెడ్డి
సికిందరాబాదు కంటోన్మెంటు(ఎస్.సి): టి. వై. రేబల్
మలక్‌పేట: డాక్టర్. గోవర్ధనరెడ్డి
అసిఫ్‌నగర్ : కె. శ్రీపతి సారథ్
జహీరాబాద్: శ్రీమతి కె. లలితా రావు యాదవ్
కార్వాన్: శ్రీమతి శివలాల్
యాకుత్‌పురా: సయ్యద్ హుస్సేన్
చాంద్రాయణగుట్ట: ఎడీవ్ సుల్తాన్
బార్కాస్: మీర్ రహీముద్దీన్
చేంపేల్: జి. సంజీవరెడ్డి
నర్సాపేట: ఎ. మదన్‌మోహన్
దుబ్బాక: కె. సీతారాంరెడ్డి
గజ్వేల్ (ఎస్.సి.) : జి. వైద్యయ్య
సర్దాపూర్: సి. జగన్నాథరావు
ముదిరాజ్
సంగారెడ్డి: రాపవం. దారెడ్డి
జహీరాబాదు: ఎం. బాగారెడ్డి
నారాయణగౌడ్: శివరావు సేట్కుర్
మెదక్: ఎం. ఎస్. లక్ష్మీనారాయణ్
రామాయంపేట: మత్యంరెడ్డి
అందోల్: లక్ష్మణ్‌బాబు
బాలకొండ: శ్రీమతి జి. ప్రమిళాదేవి
ఆర్మూరు: సంతోష్‌రెడ్డి
కామారెడ్డి: బి. ఆర్. విఠల్
ఎల్లారెడ్డి: జి. నరసింహాగౌడ్
జుక్కల్ (ఎస్. సి.) : శ్రీ గంగారాం
బాన్సువాడ: ఆర్. వెంకట్రాంరెడ్డి
బోధన్: ఎ. హనుమంతరెడ్డి
నిజామాబాదు: తాహెర్ బిన్ హంబల్
డిచ్‌పల్లి: ఎ. బాల్‌రెడ్డి
మహేశ్: శ్రీమతి కనకరత్నజ్యోతి
విశ్వకోట్: జి. వి. నరసారెడ్డి

[6వ పేజీ చూడుడు]

గూఢచారి కేసులో అనుమానితుడు, వ్యాపారవేత్త యోగేష్ మనెకెలాలను బుధవారంనాడు ఢిల్లీలోని చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచటానికి తీసుకువస్తున్నదృశ్యం.

10వ తేదీన తమిళనాడు ముఖ్యమంత్రిగా ఎం. జి. రామచంద్రన్ ప్రమాణస్వీకారం

మద్రాసు, ఫిబ్రవరి 7:
తమిళనాడు ముఖ్యమంత్రిగా శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఈ నెల 10వ తేదీన ప్రమాణ స్వీకారం చేయగలరని గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. ఖురానా నేడు యిక్కడ ప్రకటించారు. శ్రీ ఎం. జి. ఆర్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం యిది పదునారవ సారి.

శ్రీ రామచంద్రన్ ఈరోజు ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నరును కలుసుకున్నప్పుడు ప్రమాణ స్వీకారం తేదీ నిర్ణయమయింది.

శ్రీ ఎం.జి.ఆర్.ను ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించిన గవర్నర్ పత్రికల వారితో మాట్లాడుతూ కొత్త మంత్రుల జాబితాను ముఖ్యమంత్రి 9వ తేదీన తమకు అందజేయగలరన్నారు.

కొత్త మంత్రివర్గంలో ఎంతమంది వుంటారనే విషయాన్నిగానీ, తాను ఏభాగానైనా తీసుకుంటాడా లేదా అన్న విషయాన్నిగానీ ముఖ్యమంత్రి తమకు చెప్పలేదని శ్రీ ఖురానా అన్నారు.

రాజ్‌భవన్‌లో జరిగిన ఒకసదస్సు కార్యక్రమంలో శ్రీ ఎం. జి. ఆర్. ప్రమాణ స్వీకారం చేస్తారని, కొత్తమంత్రులు అందరూ అదేరోజున ఆయనతోపాటు ప్రమాణస్వీకారం చేస్తారో లేదో తమకు తెలియదని శ్రీ ఖురానా అన్నారు.

శ్రీ రామచంద్రన్ మానసికంగా బాలపడుకునాగానూ, శారీరకంగా దృఢంగానూ ఉన్నారని శ్రీ ఖురానా అన్నారు. ఫిబ్రవరి 4న ఆ తరువాత డల్లాసులో శ్రీ రామచంద్రన్‌ను కలుసుకున్నప్పుడు తనకీ అభిప్రాయం కలిగిందన్నారు.

శ్రీ రామచంద్రన్‌కు చికిత్స చేసిన డాక్టర్ల బృందం గత కొద్ది నెలలుగా పంపిన నివేదికలను పరిశీలించనిమీదట రాష్ట్రంగా నిపుణులను సంప్రదించనిమీదట తాము ఆయనను మంత్రివర్గ నిర్మాణం చేయవలసిందిగా ఆహ్వానించామని గవర్నర్ చెప్పారు.

న్యూయార్క్ హాస్పిటల్లో ఆయనకు

[6వ పేజీ చూడుడు]

కార్మికమంత్రికి టిక్కెట్టు నిరాకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 7:
కార్మిక మంత్రి శ్రీ అంబటి ప్రభాకర రావుకు తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు నిరాకరించాడు. మల్లేశ్వరం నియోజకవర్గానికి లోగడ పార్టీ అయనను అభ్యర్థిగా నిర్ణయించింది. అయితే నేటి రాత్రి కడపటి చేసిన మార్పులలో అయన పేరును తొలగించి, శ్రీ తలుపుల హనుమంతరావును అభ్యర్థిగా నిర్ణయించారు.

గత సంవత్సరంలో శ్రీ రామారావు తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన మంత్రివర్గ విస్తరణలో శ్రీ ప్రభాకరరావుకు మంత్రి పదవి లభించింది.

నేటిరాత్రి తెలుగుదేశం పార్టీ మరో అరు నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇవేగాక పార్టీ ఇంకా 10 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించవలసి ఉంది.

కావలి: ఎం. వి. నారాయణ
ఉరవకొండ: సుర్రం నారాయణ
అనంతపురం: ఎస్. రామకృష్ణ
మంథని: బి. సర్వారావు
జగిత్యాల: జి. రాజేశం గౌడ్.

పిడతల, ఓంకార్‌కు తె. దే. మద్దతు?

ఆదు శాసనసభ నియోజక వర్గాలకు కొత్త అభ్యర్థులలో తెలుగుదేశం పార్టీ గురువారం ఇవటం ఎనిమిదవ జాబితాను విడుదల చేసింది.

అయితే ఈ జాబితాలోని ఆరింటిలో రెండు నియోజకవర్గాలలో గతంలో ప్రకటించిన అభ్యర్థులను వొలగించి, వారి స్థానాలలో మరొకరిని నియమించటం జరిగింది.

నిజామాబాదు జిల్లాలోని రోడిన్ నియోజకవర్గానికి గతంలో ప్రకటించిన శ్రీ ఎ. కేశగిరిరావు, నిడదవోలు స్థానానికి శ్రీ ఎమ్. రాజులను ఇప్పుడు తొలగించి, వారి స్థానానికి రోడిన్ స్థానానికి శ్రీ జమీరుద్దీన్ దాయాదాను, నిడదవోలు స్థానానికి శ్రీ ఎం. వెంకటేశ్వరరావును అభ్యర్థులుగా నిర్ణయించటం జరిగింది.

ఇక మీదాబట్నంజిల్లా పాయకరావుపేట నియోజక వర్గానికి శ్రీ బూరాన అప్పారావు, అ తరువాత మాజీ సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డికి తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వబడ్డ.

అదే విధంగా మాజీ శాసన సభ్యుడు మార్క్సిస్ కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా నాయకుడైన శ్రీ ఎం.ఓంకార్ పోటీ చేస్తున్న పరంగల్ జిల్లా సర్పంపేట స్థానంలో తెలుగుదేశం పార్టీ అసమ్మతి అభ్యర్థిని నిలబెట్టక పోవడమునకు మద్దతు కొంటున్నారు.

ఆంధ్రలో మరో 15 ఎన్నికల గుర్తులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:
నవ్వే నెలలో శాసన సభ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలలో స్వేచ్ఛా చిహ్నాల సంఖ్యను పెంచుతూ ఎన్నికల సంఘం ఒక నోటిఫికేషన్ జారీ చేసింది.

రాజస్థాన్‌కు 17 కొత్త చిహ్నాలను ఇచ్చారు. దీనితో అక్కడ గల ఎన్నికల చిహ్నాల సంఖ్య 46కి పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 15 కొత్త ఎన్నికల గుర్తులను కేటాయించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల గుర్తుల సంఖ్య 258 పెరిగింది.

స్వేచ్ఛా చిహ్నాల కేటాయింపులో ఇండిపెండెంటు అభ్యర్థుల తన్నాసమాదు చేయబడని లేదా గుర్తింపు పొందని కొన్ని పార్టీల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఇదివరకు ఉండగా తెలుగుదేశం పార్టీ కర్ణాటక, ఒరిస్సా, పాండిచేరిలలో కూడా "సైకిలు" గుర్తుపైనే పోటీ చేయనిచ్చారని ఎన్నికల సంఘాన్ని కోరింది.

8 మంది మంత్రుల రాజీనామా

రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) టికెట్లు లభించకపోవడంతో 8 మంది మంత్రులు తమ పదవులకు రాజీనామా ఇచ్చారు. బీహార్‌లో 11 మంది శాసన సభ్యులు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

మహారాష్ట్రలో నలుగురు మంత్రులు, ఒరిస్సా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఒక్కొక్క మంత్రి టిక్కెట్లు రాకపోవడం వల్ల, వైతిక కారణాల వల్ల తమ పదవులకు రాజీనామా చేశారు.

టికెట్ల కేటాయింపులో అక్రమ పక్షపాతం, బంధుప్రీతి మూలాన ఆరోపిస్తూ అందుకు నిరసనగా బీహారు శాసన సభ్యులు 11 మంది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ఆర్.సి.ఐ. అభ్యర్థులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 7:
రాష్ట్రంలో రివల్యూషనరీ పార్టీ వచ్చే శాసన సభ ఎన్నికల్లో 23స్థానాలకు స్వతంత్రంగా పోటీ చేస్తుందని అపార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జె. ఈశ్వరీబాయి ప్రకటించారు.

తమపార్టీ విశాఖపట్టణంజిల్లాలో రెండు, ఆదిలాబాదుజిల్లాలో అయిదు తూర్పుగోదావరి జిల్లాలో రెండు, పశ్చిమగోదావరి జిల్లాలో ఆరు, నెలూరుజిల్లాలో నాలుగు, కృష్ణా జిల్లాలో రెండు స్థానాలు, నిజామాబాదులో, ఆంధోల్ (మెదక్‌జిల్లా) స్థానాలకు పోటీ చేస్తుందని శ్రీమతి ఈశ్వరీబాయి ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర సిబ్బందికి 2 పిడతల డి.ఏ.

హైదరాబాదు, ఫిబ్రవరి 7:
రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, ఉప

మైన్ వోనర్లకు గమనిక

1984 సంవత్సరానికి మినరల్ కన్సర్వేషన్ & డెవలప్‌మెంట్ రూల్స్ 1958 లోని రూలు 14 (1)(a) క్రింద యూనివర్ల్ రిటర్న్‌ను 1985 మార్చి 1 నాటికి దాఖలు పర్చవలసివుంది. వాటిని సకాలంలో కంట్రోలర్ జనరల్, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, మినరల్ స్టాటిస్టిక్స్ డివిజన్ న్యూ సెక్రటేరియట్ బిల్డింగ్, నాగపూరు-440001 కు పంపండి. అలా చేయని పక్షంలో జరిమానా విధించబడవచ్చును.

కంట్రోలర్ జనరల్, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, న్యూ సెక్రటేరియట్ బిల్డింగ్, నాగపూరుచే జారీచేయబడింది. davp (06(181)/84

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (CON) 1,

కార్యాలయము, ముషీరాబాద్, హైదరాబాదు - 500 020.

No. COS (CON)/DIS/55-11/85-SPD

తేదీ: 29-1-1985

టెండరు-కం-వేలం అమ్మకం

వైస్-చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ వారి ఉత్తర్వుల మేరకు హైదరాబాద్ పద్ద స్క్రాప్‌పై మెటీరియల్స్, స్క్రాప్ వాహనాలు పాత మోడల్ వెహికిల్స్, టిబాండ్ టిటాన్, కామెర్, డ్రాడ్జి మరియు బెడ్ బిర్డ్‌లకు చెందిన విడిభాగాలు మరియు విజయవాడ పద్ద టూటా డి.ఎం. 312 మరియు 1210 ఎ.టి.లు "ఉన్నచోటనే ఉన్న విధంగానే" అను పద్ధతి మీద, విజయనగరం పద్ద 5 మరియు 6 మార్చి 1985, విద్యాధరపురం, విజయవాడ పద్ద 8 మరియు 9 మార్చి 1985, హైదరాబాద్ పద్ద 12 మరియు 13 మార్చి 1985 నాడును, కరీంనగర్ పద్ద 15 మరియు 16 మార్చి 1985 నాడును, కడప పద్ద 19 మరియు 20 మార్చి 1985 నాడు జరుగును.

స్క్రాప్ వాహనములకు మరియు స్క్రాప్ సామగ్రికి విడివిడిగా అమ్మకమునకు గల టెండరు ఫారములకు రూ. 12/- (రూపాయలు పండ్రెండు) నగదు చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) లేదా రూ. 16 (అక్షరాలా పదహారు రూపాయలు మాత్రం)ను మునిసిపల్ అధికారి ద్వారా చెల్లించి సోర్స్ ఆఫీసర్ డిస్పోజల్స్, విజయనగరం, విజయవాడ, హైదరాబాద్ (వుప్పల్) కరీంనగర్ మరియు కడప వారి నుండి పొందవచ్చును.

ప్రతి టెండరుతోపాటు ధరావతు సొమ్ము క్రింద కోట్ చేసిన విలువలో 5% సొమ్మును డిడి రూపంలో చెల్లించవలెను. ధరావత్తు సొమ్ము లేకుండాను అసంపూర్తిగా ధరావత్తు అందుకొన్న టెండర్లు తిరస్కరించబడును. ధరావత్తుసొమ్ము అసంపూర్తిగా అందుకోబడిన టెండరు తిరస్కరింపబడుటయే గాక, టెండరు ద్వారా అందుకోబడిన అసంపూర్తి ధరావత్తు స్వాధీన పర్చుకోబడును. వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు వేలం మొత్తంలో 5% ను నగదుగానిగాని లేదా డిమాండ్ డ్రాఫ్టు రూపంలో డిపాజిట్ చేయవలెను. వేలం మరియు టెండర్లు తెరవిన తర్వాత టెండర్ కం వేలం లో హెచ్చు టెండరుదారుడు/పాటదారుడు అదనంగా ధరావత్తు సొమ్ము క్రింద 5% చెల్లించవలెను. టెండరుదారుడు లేదా ఇతని ప్రతినిధి ఈ మొత్తాన్ని చెల్లించుటకు హాజరు కావలెను, ఈ అదనపు 5% చెల్లించని పక్షంలో, ఇదివరకే చెల్లించిన 5% ధరావత్తు స్వాధీన పర్చుకోబడును. విజయం పొందని టెండరుదారులు మరియు పాటదారుల ధరావత్తు సొమ్మును అక్కడికక్కడే డిప్యూటీ సిఎంవో గారిచే తిరిగి యివ్వబడును. విజయం పొందని టెండరు దారులచే యివ్వబడిన డిమాండు డ్రాఫ్టులనే వారికి తిరిగి యివ్వబడును. డిమాండ్ డ్రాఫ్టులను హైదరాబాద్ మరియు కరీంనగర్ ప్రాంతములకుగాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మీదను, మరియు కడప, విజయవాడ మరియు విజయనగర్ ప్రాంతాలకు సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద ఆయా రీజన్లకు చెందిన డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పేర్న పొందవలెను.

వీలు వేసిన టెండర్లు స్టోర్స్ ఆఫీసర్ (డిస్పోజల్) విజయనగరం, విజయవాడ, హైదరాబాద్, కరీంనగర్ మరియు కడప వారి చిరునామాకు వేలము ప్రారంభమునకు ఒక గంట ముందుగా చేరునట్లు పంపవలెను.

వాహనములకు మరియు స్క్రాప్‌పైనకు విడివిడిగా టెండరు ఫారములు విజయనగరం పద్ద 18-2-85 నాడును, విజయవాడ పద్ద 21-2-85 నాడును హైదరాబాద్‌పద్ద 25-2-85 నాడును, కరీంనగర్ పద్ద 28-2-85 నాడు కడప పద్ద 4-3-85 నాడును అమ్మకమునకు లభించును. తపాలా రవాణాలో టెండర్లు ఆలస్యంగా అందినను లేదా పోయినను యీ కార్పొరేషన్ బాధ్యత వహించదు.

ప్రవేశము డబ్బు క్రింద గేటు వద్ద రూ. 10 (అక్షరాలా పది రూపాయలు మాత్రం) వసూలు చేయబడును. ఇది తిరిగి ఇవ్వబడదు. వేలము/పాటయందు పాల్గొనే ప్రతి వ్యక్తి నుండి ధరావతు సొమ్ము క్రింద రూ. 1000 (ఒక వేయి రూపాయలు మాత్రం)ను వసూలు చేయబడును. ఇది వేలం ముగిసిన తర్వాత ఇందుకు సంబంధించిన అక్కౌంట్సు ఆఫీసరి (ఎస్&ఎస్) వారిచే తిరిగి ఇవ్వబడును,

(సం) చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు

DIPR No. 132/Ad II/C2/85

ఆంధ్ర సచిత్రవారపత్రిక తప్పక చదవండి

"అధునాతన కుటీర పరిశ్రమలు"రు 35/-
లఘుపరిశ్రమలపై తాజా ప్రచురణ
ఆధునిక కాస్మెటిక్స్‌కి కీలకం రూ. 40/-
డిటెర్జెంట్ సోపుల తయారీ రూ. 40/-
కోబల్ ప్రోగ్రామింగ్ మేడ్ యీజీ రు. 21
అధునాతన కుటీరపరిశ్రమ 20 వ ప్రచురణ రూ. 100/- పోస్టేజి రూ. 8/-
COTTAGE INDUSTRY (P. I)
P.B.1262, Anguri Bagh, Delhi-6

భారత తంతి తపాలా శాఖ

టెండర్లు కోరుచూ ప్రకటన

పీలేరు టి.ఇ. భవనం వద్ద 1-80ఎం వ్యాసం దిగుబడివిని ఆర్ సి సి స్టాండింగ్‌లతో ఏర్పాటు చేయుట మరియు స్థలమును పూడ్చు పనికి పి & టి సివిల్ విభాగం, పి డబ్ల్యు డి, సి.పి.డబ్ల్యు. డి ఎం ఇ ఎస్ & రైల్వేలకు చెందిన అర్హులైన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు భారతరాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి & టి సివిల్ డివిజన్ నం-II, హైదరాబాద్ - 500027 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 67.773. దరావతు సొమ్ము రు. 1.694. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 6. టెండరు జారీకి అఖరు తేదీ: 18-2-1985 నాడు మ. 3 గం. టెండరు పారాల జారీకిగాను కాంట్రాక్టరుల జాబితాలో నున్నట్లు నిదర్శనం, ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, ఇంజనీర్ ఇన్‌చార్జి సంతకం చేసిన యింతవరకు నిర్వహించివున్న పనుల జాబితాతో పాటు అనుభవం సర్టిఫికేటు దాఖలు పర్చవలెను. టెండర్లు 19-2-1985నాడు మ. 3 గం.లవరకు అందుకోబడి, అదేరోజు మ. 3.30గం.లకు తెరువబడును.

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి

టెండరు నోటీసు నం, C/510/85. ఎన్-ఎఫ్ సి, హైదరాబాద్‌పద్దగల వివిధ భవనాలకు పెయింటింగు మరియు మరియు వెల్ల వేయుటకు (White Washing) ఇటువంటి స్వభావం మరియు స్థాయిగల పనులు చేసివున్న సివిల్ డబ్ల్యు డి, రైల్వేలు, ఎం.ఇ.ఎస్.ఎ.సి.పి. డబ్ల్యు డి వగైరాలకు చెందిన అనుమతింపబడిన మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు 20-2-85 నాటికి సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్) సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇసిఐఎల్ పోస్టు, హైదరాబాదు-500762 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 3.00 లక్షలు, దరావత్తు సొమ్ము రు. 7500 టెండరు పారాలకుగాను దరఖాస్తు పెట్టుకొని, దానితోపాటు యీ క్రింది డాక్యుమెంట్లు జతపర్చినపుడు 8-2-85 నుండి 18-2-85 వరకు పనిరోజులలో ఉ. 10 గం. మరియు సా. 4 గం.ల మధ్య పొందవచ్చు)ను (1) మానేజర్ (సైనాస్) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ వారిపేర్న తీసికొన్న రు. 30 లకు క్రాసుచేసిన బిపిఓ. (2)చెల్లుబాటులోగల యిటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్ (3) గత 5 యేండ్ల కాలంలో ఇటువంటి స్వభావం మరియు స్థాయిగల పనులు నిర్వహించినట్లు నిదర్శనంగా క్లయింట్లనుండి పొందిన సర్టిఫికేట్లు/టెస్టి మోనియల్స్‌తోపాటు చేసివున్న పనుల జాబితా (4) ఆర్థిక స్థోమత నిదర్శనంక్రింద బ్యాంకర్లనుండి లేదా తత్సమానమైనవారినుండి సాల్వెన్సీ సర్టిఫికేటు. అసంపూర్తి దరఖాస్తులు పరిశీలింపబడవు. ఇతర వివరాలు, వివరాలుగల టెండరు నోటీసును యీ కార్యాలయంలో చూడవచ్చును.

davp 645(388)84

7వ ప్రణాళికలో వ్యాధి నిరోధ పథకాలకు ప్రాధాన్యత

బొంబాయి, ఫిబ్రవరి 7

ఏడవ పంచవర్ష ప్రణాళికలో అనుసరించే ఆరోగ్య కార్యక్రమాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వ్యాధి నిరోధక పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని ప్రణాళికా సంఘం సభ్యుడు ప్రొఫెసర్ యం.జి.కె. మీనన్ సోమవారం ఇక్కడ చెప్పారు.

"వికలాంగులకు ఉపాధి" అనేఅంశంపై రెండవ అఖిలభారత మహాసభను ప్రారంభిస్తూ మన ఆరోగ్య కార్యక్రమాలకు కేంద్ర దీపపు అస్పత్రి అని, అది కూడా పట్టణాలకే పరిమితమై వుందని అయన అన్నాడు. ఇందువల్ల వ్యాధి నిరోధక కార్యక్రమాలను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అలక్ష్యం చేయడం జరుగుతున్నదని ఆయన అన్నాడు.

ఎడవ ప్రణాళికలో కొత్త బొషధాలు, వాక్సిన్‌లు తయారు చేసే అంశానికంటే మారుమూల గ్రామాల్లో కూడా బోరియో తదితర వాక్సిన్లు సులభంగా లభించడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని ప్రొఫెసర్ మీనన్ చెప్పారు.

ఇప్పుడు లభిస్తున్న మందులు సక్రమంగా సరఫరా అయ్యేట్టు చూస్తే దేశంలో అనేక మందిని అనారోగ్యం బారి నుంచి రక్షించ గలుగుతామని అంటూ, చౌకగా మందులు, వైద్యపరికరాలు తయారు చేయవలసి వుందని, అభివృద్ధి చెందిన దేశాల్లో దొరికే ప్రతి దానిని మనం ఇక్కడ తెచ్చుకోవాలమని శ్రీ మీనన్ అన్నాడు.

ప్రొఫెసర్ ఎం. జి. కె. మీనన్‌కు ఇటీవలనే "పద్మవిభూషణ్" లభించింది.

ఇండో-జాపనీస్ ప్రతినిధులు జపాన్ సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7

మార్చి 17 నుండి సెప్టెంబర్ 16వ తారీఖు ఇండో-జాపనీస్ అసోసియేషన్‌కు చెందిన 40 మంది ప్రతినిధులు జపాన్‌ను సందర్శిస్తారని నేషనల్ కౌన్సిల్‌వర్ ఇండోజపనీస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజు తెలిపారు.

ఈ అధ్యయన బృందం త్యుకుబా, టోక్యోలను కూడ సందర్శిస్తుందనీ, అంతర్జాతీయ యువజన సంవత్సరంలో భాగంగా ఒక ప్రత్యేక బృందం కూడ జపాన్‌కు వెళుతుందనీ, వివరాలు తెలుసుకొనగోరు వ్యక్తులు తనని సంప్రదింద వచ్చని శ్రీ కృష్ణంరాజు చెప్పారు.

బాలగోపాల్, వరవరరావుల విడుదలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:

పౌర హక్కులకోసం ఆందోళన చేసి నిర్బంధింపబడ్డవారందరినీవిడుదలచేయాలని పలువురు ప్రముఖులు ప్రధాని శ్రీ ఎన్. టి. రామారావుకు విజ్ఞప్తి చేశారు. యూనియన్ వర్ కిల్ రిలీఫ్, అధ్యక్షుడు శ్రీ రజనీ కోఠారి విజ్ఞప్తి చేశారు.

కాకతీయ విశ్వ విద్యాలయానికి చెందిన డా. కె. బాలగోపాల్, తెలుగుకవి, లెక్చరర్ అయిన డా. పి. వర వరరావు లిద్దరినీ ఇదివరలో ప్రభుత్వం అరెస్టుచేసి నిర్బంధించిందని, వారిపై బనాయించిన తప్పుడు కేసులను ఉప సంహరించి, వారిని విడుదల చేయాలని ఆయన కోరాడు.

బొంబాయిలో కాల్పులు: 5 గురి మరణం

బొంబాయి, ఫిబ్రవరి 7:

రైల్‌రోకో ఆందోళన కాదుకు దారుణ్యాలు దిగి రైళ్ళకు ఆటంకాలు కలిగించినందున రైల్వే పోలీసులు వారిని చెదరగొట్టడానికి కాల్పులు జరిపారు. 5 గురు మరణించారు. 7 గురు గాయపడ్డారు, గుంపులు పోలీసులపై రాళ్ళు విసిరారు. థటాణేజిల్లా యేండర్‌వద్ద ఈ సంఘటనలు జరిగాయి, విరార్-బొరివి మధ్య షటిల్ సర్వీసు నడపాలని జనం కోరారు. రాజధాని ఎక్స్‌ప్రెస్, ఇతర రైళ్ళ కిటికీల అద్దాలు చెక్కలు విరగగొట్టారు.

ఇల్లు అమ్మకం

గుంటూరు జిల్లా, నరసరావుపేట, ప్రకాష్ నగర్‌లో 12-19-4 నెంబరుగల ఇల్లు అమ్మకమునకు గలదు. అమ్మకందారు: శ్రీ శ. సంప్రదించండి.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నం. C.84/F/11/A.P.Exp.

తేదీ: 25-1-1985

(1) రైల్వే డిపార్టుమెంటు వారిచే సికిందరాబాద్ మరియు న్యూఢిల్లీ మధ్య వారానికి నాల్గుసార్లు నడిచే ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు జతచేసిన పాంట్రీ కార్లను (ii) సికిందరాబాద్ మరియు తిరుపతి మధ్య ప్రతిరోజూన నడిచే కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు జతపర్చిన కిచెన్ కార్లను 1-3-1985 నుండి మూడేండ్ల కాలం శుభ్రపర్చడానికిగాను చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్ వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి,

(2) నియమ నిబంధనలలో గల టెండరు ఫారాలు వగైరాలకుగాను నెట్టు 1 కి రు. 10/- (తిరిగీ యివ్వబడదు) చెల్లించి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) దక్షిణ మధ్య రైల్వే, రైల్ నిలయం, సికిందరాబాద్ వారి కార్యాలయం నుండి 1-2-1985 నుండి 15-2-1985 నాడు మ. 3 గం. వరకు పొందవచ్చును, రు. 10/-లను డివిజనల్ క్యాషియర్ (పి). దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్, అర్.ఎన్. వారికి జమకట్టి అటుమీదట పొందిన నగదు రసీదును. టెండరు ఫారాలను పొందుటకుగాను దాఖలు పర్చవలెను.

(3) దరావత్తు సొమ్ము రు. 3.750/- లను డివిజనల్ క్యాషియర్(పే). దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్, అర్, ఎన్. వారికి 15-2-1985 నాడు మ. 12 గం.లకు లేదా అంతకుముందుగా చెల్లించవలెను.

(4) టెండర్లు 16-2-1985 నాడు మ. 3 గం.ల వరకు అందుకోబడి, అదేరోజు సా. 4 గం.లకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్,

PUB 631/84-85

భారత ప్రభుత్వము

మినిస్ట్రీ ఆఫ్ లేబర్. డైరెక్టరేట్ ఆఫ్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ & ట్రయినింగ్

శ్రమశక్తి భవన్. రఫీ మార్గ్, న్యూఢిల్లీ-110001.

ప్రవేశ ప్రకటన

ఆరు నెలల పరిమితి గల మిల్‌రైట్ మెయింటెనెన్స్ మెకానిక్ ట్రేడుయొక్క ఇన్‌స్ట్రక్టర్స్ కోర్సు 1985 మార్చి 1 వ తేదీ నుండి ప్రారంభమగును.

విద్య మరియు సాంకేతిక అర్హతలు:-(1) మెట్రిక్యులేషన్‌తోపాటు ఐ టి ఐ ఫిట్టర్ / టర్నర్ / మిషనిస్ట్ ట్రేడు గల్గి, రెండేండ్ల ప్రాక్టికల్ అనుభవం.

లేదా

(2) మెకానికల్ ఇంజనీరింగ్ నందు డిప్లమా. అనుభవం గల్గిన డిప్లమా దార్లకు ప్రాధాన్యత యివ్వబడును.

ఈ కోర్సు గ్రూప్ ఇన్‌స్ట్రక్టర్లు/ఫోర్మెన్/సూపర్‌వైజర్లకు మరియు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్లకు కూడా ఉపయోగపడుతుంది.

i) దుసుము:- గవర్నమెంట్ ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ వారిచే ప్రతిపాదింపబడినవారికి - లేదు.

ii) ఇతడులచే ప్రతిపాదితులు / అభ్యర్థు లందరికి ట్రయినీకి నెలకు రు. 30 లేదా అందులో భాగం.

హాస్టల్ వసతులు:- నామకార్థపు అద్దె నెలకు రు. 2.50 మరియు సర్వీసు చార్జీలు రు. 10 లపై హాస్టల్ వసతి లభిస్తుంది.

వివరాలు మరియు దరఖాస్తు ఫారాలకుగాను డైరెక్టర్ అడ్వాన్స్‌డ్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్, గిల్‌రోడ్, లూధియానా-141003 వారికి వ్రాయండి.

దరఖాస్తు ఫారములు అందుకొనుటకు ముగింపు తేదీ 20 ఫిబ్రవరి 1985.

గమనిక:- ఏ కారణం తెలియజేయకనే కోర్సును కొనసాగించకుండుటకు / మార్పు చేయుటకు డి.జి. ఇ టి / డైరెక్టర్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్ వారికి అధికారం కలదు.

davp (90(114)84

రాజకుమారి అమృత్ కౌర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్

అండ్రూస్ గంజ్, న్యూఢిల్లి-49

ప్రవేశపు ప్రకటన

1985 జూలై మధ్యకాలం నుండి 1986 మే మధ్యకాలం వరకు నిర్వహించబడు డిప్లొమా ఇన్ నర్సింగ్ ఎడ్యుకేషన్ మరియు అడ్మినిస్ట్రేషన్‌లో (10 నెలలు) ప్రవేశమునకై దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశ అర్హతలు: (ఎ) మెట్రిక్ / ఎస్.ఎస్.ఎల్.సి. లేదా తత్సమానమైనది. (బి) నర్సు మరియు మిడ్‌వైఫ్‌గా రిజిస్ట్రేషన్ గల్గి వున్నట్లు తెల్పు సర్టిఫికేటు (పురుష నర్సులు మిడ్‌వైఫరీకు బదులుగా ప్రత్యామ్నాయ అర్హతలు గల్గి వుండవచ్చును.) (సి) కనీసం 3 ఏండ్ల అనుభవం. (డి)మంచి ఆరోగ్యం గల్గి వుండాలి.

నిర్ణీత ఫారంలో దరఖాస్తులు ప్రిన్సిపాల్, రాజకుమారి అమృత్ కౌర్ కాలేజ్ ఆఫ్‌నర్సింగ్, అండ్రూస్ గంజ్, న్యూఢిల్లీ -110049 నకు 15-4-1985 నాటికి చేరునట్లు పంపవలెను. ప్రాస్పెక్టస్ కోసం ప్రిన్సిపాల్‌నకు వ్రాయవచ్చును. 1985 లో కాలేజీచే జారీ చేయబడిన నిర్ణీత ఫారమునందే దరఖాస్తులు దాఖలు పరచవలెను. davp 564(55)84

ప్రకటన

నాగ్లయింటయిన కొడా నారాయణగారి కుమార్తె కోటేశ్వరరావుగారికి విజయవాడ పూలతావి వీధిలో 11-20-6 దోడు నెంబరుగాగల మేడయున్నూ, మార్వాడీగుడి సందులో 11-55-12 దోడు నెంబరుగాగల మేడయున్నూ, పూలతావి వీధిలో 22½ తదరవు గజమున విస్తీర్ణముగల స్థలమున్నూ అందులోని రేకులపెట్టె వగయిరాలున్నూ యుండియున్నవి. పదడు ఆస్తులు అన్నియు నాగ్లయింటు యొక్క స్వార్జితపు ఆస్తులు అయియున్నవి. పదడుఆస్తులలో నాగ్లయింటు నిజత్త కుమారులైన 1) నాగేశ్వరరావు 2) పాండురంగారావు 3) వెంకటనారాయణరావు మరియు 4) సీతారామారావు అను వారలకు ఎట్టి హక్కు భుక్తములు లేవు. కావున నాగ్లయింటు కుమారులలో ఎవరైనా లావాదేవీలు జరిపేయడల అట్టివి నాగ్లయింటును గాని వారి ఆస్తులకు గాని ఎంతమాత్రమూ బైండు చేయజాలవని అందరికి ఇందుమూలముగా తెలియచేయడమయినది.

డి. ఆర్. యస్. పూర్ణచంద్రరావు,
అడ్వకేటు-విజయవాడ.

పంచాయతీరాజ్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయము, భద్రాచలం

ఖమ్మం జిల్లా

టెండరు నం. హెచ్. డి/5/84-85

తేది. 31-1-1985

స్వల్పకాలిక టెండరు నోటీసు

పై టెండరులో పేర్కొనబడిన పనులకు లమ్‌సమ్ (L.S.) కాంట్రాక్టు పద్ధతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్, భద్రాచలం గారిచే వీలు వేయబడిన టెండర్లు రిజిష్టరు కాంట్రాక్టర్ల వద్ద నుండి కోరబడుచున్నవి. టెండర్లు 15-2-85వ తేది సాయంత్రం 3-30 గం.ల వరకు స్వీకరింపబడి ఆదేరోజు సాయంత్రం 4 గం.లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే తెరువబడును.

టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తులు కంట్రాక్టర్ల నుండి 11-2-1985 సాయంత్రం 5-00 గం.ల వరకు స్వీకరింపబడును. పదడు పనులు కాలకు టెండరు షెడ్యూలు మా కార్యాలయం నుండి 13-2-1985 తేదీన ఆఫీసు పనివేళలందు పొందగలరు. టెండరులోని ఇతర షరతులకు, పనుల వివరముల కొరకు ఈ కార్యాలయం పనివేళలందు తెలుసుకొనవలయును.

కార్యనిర్వాహక సాంకేతికాధికారి

పం. రా. భద్రాచలం, ఖమ్మం జిల్లా

మదనపల్లె మునిసిపాలిటీ

ఉపాధ్యాయిని ఉద్యోగ ప్రకటన

మదనపల్లె పట్టణమునందు పని నిసిపాలిటీ యాజమాన్యమున గల పాఠశాలయందు పని చేయుటకు, వెకండరీ గ్రేడు టీచరు ట్రెయినింగు నందు ఉత్తీర్ణులై ఎస్.ఎస్.నిల్.సి. లేదా తత్సమాన విద్యార్హతలుగలిగినఅభ్యర్థినులనుండిదరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతలు గలిగిన అభ్యర్థినులు యీ ప్రకటన ప్రచురణ అయిన తేదీ నుండి 15 రోజుల లోపున వారి దరఖాస్తులు, చేర్మెనుగారికి గాని, లేదా మునిసిపల్ కమీషనరుగారికి గాని పంపించు కొనవలయును. ఇందుకు స్త్రీ అభ్యర్థులు మాత్రము దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. దరఖాస్తులు వారి బయోడేటా గల అనుభవము తెలియజేయుచూ తెల్ల పేపరుపై వ్రాసి పంపించుకోవలెను. గడువుతీరిన తరువాత వచ్చు దరఖాస్తులు పరిశీలింపబడవు.

[సం] డి. సి. రెడ్డి,
కమీషనరు

మదనపల్లె,
తేది. 1-2-85

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి) వారి కార్యాలయం: వరంగల్ సర్కిల్, హనుమకొండ.

నోటిఫికేషన్

నం. TS/SEW/AE (T)/58/84-85

విషయం:- టెండర్ల వాయిదా గురించి.

రిఫరెన్సు:- 1) ఈ కార్యాలయం సి.టి.ఎన్. నం. 27/83-84 తేదీ: 15-1-84

2) దీని నోటిఫికేషన్ నం 56, తేదీ 15-1-85 పై బిట్ టెండరు నోటీసు మరియు దీని దరిమిలా నోటిఫికేషన్లను పాక్షికంగా సవరిస్తూ యీ క్రింది పనులకు యీ క్రింది విధంగా వాయిదా వేయబడినవి.

క్రమ సంఖ్య	సి.టి.ఎన్. నం.	పని పేరు	దరఖాస్తు నకు అఖరు తేది	టెండరు షెడ్యూళ్ళు సరఫరా కు తేది	టెండర్లు అందుకొను & తెరువబడు తేది
1)	27/	సెంట్రల్ ప్రిజన్, వరంగల్ అవరణలో 24 గదుల నిర్మాణం-(II & అపై తరగతి)	26-2-85	1-3-85	6-3-85

టెండరు నోటీసులోని యితర నియమనిబంధనలలో మార్పు వుండదు.

వై. గీతారామారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్&బి

DIPR No. 465/Ad. I/C2/85 వరంగల్ సర్కిల్, హనుమకొండ.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

సికిందరాబాద్ డివిజన్, (ప్లేగ్రౌండు సెక్షన్)

టెండరు నోటీసు

నం. 4060/APRO/84-85 తేదీ: 30-1-85

విషయం:-ఎం.సి.హెచ్. సికిందరాబాద్ డివిజన్. ఈత కొలను పామగ్రి కొనుగోలు చేయుట గురించి.

స్పెసిఫికేషన్లలో తెలిపిన ప్రకారం ఈత కొలనుకు అవసరమైన వివిధ రకాలైన సామగ్రిని సరఫరా చేయుటకు, కొన్ని నిర్మాణాలను చేపట్టుటకు మరియు యితర పనులకుగాను డీలర్లు/తయారు దారులు/ఫ్యాబ్రికేటర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ప్రతి అయిటంనకు సీలువేసిన కవరుమీద స్పష్టంగా ప్రాని అసిస్టెంట్ కమీషనర్, ఎం.సి.హెచ్. సికిందరాబాద్ డివిజన్, వారి బాండునకు 16-2-1985 నాడు మ. 2 గం. లేదా అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. పదడు టెండర్లు అసిస్టెంటు కమీషనర్, ఎం.సి.హెచ్. సికిందరాబాద్ డివిజన్ వారిచే అదేరోజు మ. 3 గం.లకు హాజరయిన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

సరఫరా చేయవలసిన సామగ్రి జాబిత, సుమారు పరిమాణం, వివరాలు మరియు టెండరు ఫారములను యీ కార్యాలయములోని మునిసిపల్ ఖజానాలో రు. 5 (అయిదు రూపాయలు మాత్రం) చెల్లించిన మీదట అసిస్టెంట్ వర్క్స్ రిలేషన్స్ ఆఫీసర్, ఎం.సి.హెచ్. సికిందరాబాదు డివిజన్ వారినుండి టెండర్లు అమ్మకానికి అఖరు రోజైన 11-2-85నాడు మ. 12-30గం.లకు ముందుగా ఏ పని రోజునయినా పొందవచ్చును.

ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునయినా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు ఆడిషనల్ కమీషనర్, ఎం.సి.హెచ్. సికిందరాబాద్ డివిజన్ వారు అధికారం కల్గియున్నారు. అతితక్కువ టెండరును అంగీకరించుటకు వీరు బద్ధులుకారు. యీ విషయంలో వీరి నిర్ణయమే తుది నిర్ణయం.

(సం) అదనపు కమీషనర్,
మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాద్,
సికిందరాబాద్ డివిజన్.

నవ వనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగు ఇంజనీర్ ఐడి కార్యాలయం

నీటి పారుదలశాఖ, అనంతపూర్

సవరణ నోటీసు

నెం. 476 ఎం తేది: 30-1-85

విషయం:- టెండరు నోటీసు నెం. 196 ఎం తేదీ 12-1-85నకు సవరణ

రెఫరెన్సు:- ఈ కార్యాలయపు టెండరు నోటీసు నెం. 196 ఎం. తేది: 12-1-85.

ఈ కార్యాలయపు లేఖ నెం. 196 ఎం తేదీ: 12-1-1985 ప్రకారం ఈ క్రింది పనికి పిలువబడిన టెండర్లు ఈ క్రింది విధంగా వాయిదా వేయబడినవి.

1) కర్నూలుజిల్లా, నోన్ తాలూకా, పూటకొండ గ్రామం సమీప లో దాకిలేవు వంకకు అడ్డంగా ఒక క్రొత్త చెరువు నిర్మాణం (మిగులుపని)

		క్రింది తారీకుకు బదులు	ఈ క్రింది విధంగా చదువవలెను.
1)	దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరుతేది	7-2-1985	6-3-1 85
2)	టెండరు షెడ్యూళ్లు జారీ చేయబడు తేది (కార్యాలయపు వేళలలో)	9-2-85 నుండి 11-2-85	8-3-85 నుండి 11-3-85
3)	టెండర్లు అందుకొనబడు తేది	15-2-85 సా. 3గం. వరకు	15-3-85 సా. 3గం. వరకు
4)	టెండర్లు తెరువబడు తేది	15-2-85 సా. 3.30 గం.	15-2-85 సా.3.30 గం.లకు

వారిజినల్ నోటిఫికేషన్‌లోని ఇతర షరతులు మరియు నిబంధనలలో ఎలాంటి మార్పులు లేక యథాతథంగా వుండును.

టి. కృష్ణమూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్ ఐడి
ఇరిగేషన్ సర్కిల్, అనంతపూర్.

DIPR No. 392/Ad1/C2/84

దక్షిణ మధ్య రైల్వే

నోటిఫికేషన్

క్రమ సంఖ్య	లెవల్ క్రాసింగ్ నెం.	కిలో మీటరేజి	స్టేషన్‌ల మధ్య	రహదారి రోడ్లు	వోవర్ హాలింగ్ తేదీ మరియు సమయం
1)	20	139/6-7	గుల్లగూడ-శంకరపల్లి	శంకరపల్లి-చేవెళ్ళ రోడ్డు	13-2-1985 09.00 గ





విజయవంతమైన 16వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30 6-00 9-00



సుదర్శన్ 70 ఎంఎం ఎ/సి హైదరాబాద్ లక్ష్మి (నల్గొండ)
సీతారామ (కరీంనగర్) దుర్గాకళామందిర్ కాత్రగూడెం
— నైజాం: శ్రీ కాయిరకృష్ణ

విజయవంతమైన 7 వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు 2-30 6-00 9-00

శ్రీనివాస 35 ఎంఎం (నారాయణగూడ) హైదరాబాద్
అజంతా 70 ఎంఎం ఎ/సి-సికింద్రాబాద్ రోజూ ఉ॥ 11-15 గం.కు
నైజాం: శ్రీ కాయిరకృష్ణ

11 వేల మంది నామినేషన్లు దాఖలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:

గత సాయంత్రంవరకు 11 రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో 2534 స్థానాలకు 11 వేల మందికి పైగా నామినేషన్లు వేశారు. వీరిలో 9గురు ముఖ్యమంత్రులు, పలువురు ప్రతిపక్ష నాయకులు ఉన్నారు.

వీరు మహారాష్ట్ర, యు.పి., బీహార్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టి. ఎన్. టి. రామారావు నల్గొండ, హిందూపూర్ నియోజకవర్గాల నుండి నామినేషన్లు దాఖలు చేశారు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్రలలో నామినేషన్లు దాఖలుచేయడానికి నేడే ఆఖరి రోజు. ఈ రాష్ట్రాలలో దాఖలు చేయబడిన నామినేషన్లు 8500 పైగా ఉన్నాయి.

నామినేషన్లు వేసిన ప్రతిపక్ష నాయకులలో ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నీలమణి రౌత్రాయ్, బీహార్ శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ ఉన్నారు.

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. గుండూరావుకు కాంగ్రెస్ (ఐ) టిక్కెట్టు లభించ లేదు. శ్రీ ఎస్. బంగారప్పకు, శ్రీమతి చంద్రప్రభా అర్స్‌కు కాంగ్రెస్ (ఐ) టిక్కెట్లు లభించాయి. జనతా పార్టీ నాయకుడు శ్రీ ఎస్, నిజలింగప్ప అల్లుడు శ్రీ ఎం.వి. రాజశేఖరన్ కనకపూర్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటీచేస్తాడు. ఈ నియోజక వర్గం నుండి ఉపఎన్నికలో శ్రీ రామకృష్ణహెగ్డే ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ బోర్డు కర్ణాటక, రాజస్థాన్ అభ్యర్థుల జాబితాను నేడు ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, సిక్కిం, పాండిచ్చేరిల జాబితాలను పూర్తి చేయడానికి ఈ రోజు రాత్రి పార్లమెంటరీబోర్డు తీవ్రంగా కృషి చేస్తున్నది.

బోర్డు అన్ని రాష్ట్రాలకన్నా ఆంధ్రప్రదేశ్ అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నట్టు కన పడుతున్నది. శ్రీ బ్రహ్మానంద రెడ్డి అభ్యర్థులుగా ఉన్న, 12 మంది సభ్యుల రాష్ట్ర సమన్వయ సంఘాన్ని పునఃపరిశీలించి అభ్యర్థులను ఎంపిక చేసే పనిని అప్పగించారు.

22 సీట్ల అభ్యర్థులపై సమన్వయ సంఘం ఒక అంగీకారానికి రాలేకపోయింది సంఘం సభ్యులు ఏవరి జాబితాలను వారు సమర్పించారు.

ఆంధ్ర జాబితాను శ్రీ దర్బారాసింగ్ అధ్యక్షులుగా ఉన్న బోర్డు ఉపసంఘం నిశితంగా పరిశీలిస్తున్నది. ఏ.ఐ.సి.సి. సంయుక్త కార్యదర్శులు ముగ్గురు కూడా ఈ పనిలో నిమగ్నులై ఉన్నారు.

84-85 లో ఆర్థికాభివృద్ధి 4 శాతం

బొంబాయి, ఫిబ్రవరి 7:

1984-85 సంవత్సరంలో ఆర్థికాభివృద్ధి నేడు నాలుగు నుంచి 4.5 శాతం వరకు వుంటుందని రిజర్వుబాంకు కరెన్సీ ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన నివేదికలో అంచనా వేసింది. 1983-84 సంవత్సరంలో అత్యధిక స్థాయిలో 7.6 శాతం ఆర్థికాభివృద్ధిని దేశం సాధించింది.

ఇందువల్ల భారతదేశం ఆర్థిక పరిస్థితి 1983-84, 84-85 సంవత్సరంలో బలపడిందని నివేదిక పేర్కొన్నది. 1983-84 సం॥ లో సాధించిన ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ రంగంలో ప్రగతికారణంకాగా 1984-85 సంవత్సరంలో అభివృద్ధికి పారిశ్రామిక రంగంలో ప్రగతి కారణం.

1984-85 సంవత్సరంలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి రేటు 25 శాతం, పారిశ్రామిక రంగంలో అభివృద్ధి రేటు 7 లేక 8 శాతం వుంటుందని అంచనా.

మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో వర్షాభావం ఏర్పడిన, నైరుతీదిశను పవనాలు మొత్తం మీద వృష్టి కురంగానే వున్నాయి పరదల వల్ల అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, యు. పి. లలో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను వల్ల తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలో పంటలు పాడైనాయి. రబీ పంట పరిస్థితి బాగానే వున్నది.

ఏది ఏమైనా 1984-85 సంవత్సరంలో ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం 15కోట్ల 86 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించ గలమనే అనిపిస్తున్నది.

అయితే వాణిజ్య పంటల పరిస్థితిబాగా వుండక పోవచ్చు, చమురు గింజల ఉత్పత్తి ఆశా జనకంగానే వుంది. 1983-84 సం॥లో కోటి 28 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యంకాగా 1984-85 సంవత్సరానికి కోటి 80 లక్షల టన్నులు లక్ష్యంగా నిర్ణయించారు. బెంగాల్, అస్సాంలో వరదలవల్ల జనుము పంట ఉత్పత్తి దెబ్బతినవచ్చు. చీకపీడల వల్ల వత్తి పంట దెబ్బ తిన్నది. చెరకుపంట లక్ష్యం ఈ ఏడాది పెంచలేదు.

ఇకపోతే 1984 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో పారిశ్రామిక ఉత్పత్తి 7.2 శాతం పెరిగింది. అంతకు ముందు సంవత్సరం ఇదేకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి 4 శాతం మాత్రమే పెరిగింది. విద్యుదుత్పత్తి రంగంలో అభివృద్ధి ఇందుకు ఒక ప్రధాన కారణం.

1984-85 సంవత్సరంలో ధరల పరిస్థితిసరళింది. సంవత్సరంమొదట్లో పరిస్థితి కొంత ఆందోళనకరంగావున్నా తర్వాత ఈ ధోరణి మారింది. 1984 మార్చి ఆఖరునుంచి ఆగస్టు మూడవవారంవరకూ ధరల పెరుగుగల అంతకు ముందు సంవత్సరం స్థాయిలో వుండటం ఆందోళన కలిగించింది, తర్వాత తగ్గుదలనుకూడ లెక్కలోకి తీసుకొంటే మొత్తం ఏడాదిలో పెరుగుదల అంతకు ముందు సంవత్సరం కంటె తక్కువగా వుంటుంది.

గూఢచారి కేసు: ప్రముఖ వ్యాపారస్తుని రిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:

గూఢచారి ముఠాలో కీలక వ్యక్తి కుమార్ నారాయణ్‌ను నియమించిన మనెక్‌లాల్ కంపెనీ ఎం. డి., ప్రముఖ వ్యాపారి యోగేశ్ టి. మనెక్‌లాల్‌ను పది రోజులపాటు నిర్బంధంలో వుంచాలని అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజస్ట్రేటు శ్రీ భరత్‌భూషణ్ ఆదేశించాడు. రిమాండు ప్రొసీడింగ్సు రహస్యంగా జరిగాయి. విదేశ వెనుకవైపుగుమ్మంగుండా ఆయనను తీసుకెళ్ళిపోయాడు.

మనెక్‌లాల్‌ను కోర్టులో హాజరు పరచేటప్పుడు మరో ముగ్గురు నిందితులు పి. గోపాలన్, చతుర్వేది, జగదీశ్ దండర్ అరోరాలను నేరం వప్పుకోలు ప్రకటన నిమిత్తం తీసుకువచ్చారు. వీరితో మొత్తం 8 మంది ఇలా సాక్ష్యమిచ్చినట్లవుతుంది.

మెట్రోపాలిటన్ మేజస్ట్రేటు శ్రీ కె.సి. లోహియా ఎదుట ఇచ్చిన వాంగ్మూలంలో శ్రీ చతుర్వేది తాను తూర్పు ఐరోపా రాజ్యాల తరఫున పని చేశానని అంగీకరించినట్లు తెలిసింది. తూర్పు ఐరోపా రాజ్యాల దౌత్యాధికారుల అపహరణ వార్త గురించి అధికారులను ప్రశ్నించగా విదేశాంగశాఖ ప్రతినిధి జవాబిస్తూ దర్యాప్తు సాగుతున్నాయని, సమయం తర్వాత కొనసాగుతుందని మాత్రమే చెప్పాడు.

16 గురు నిందితులలో 5 గురి జామీను దరఖాస్తులను మేజస్ట్రేటు తిరస్కరించాడు. ఆ ఐదుగురు కుమార్ నారాయణ్, టి. ఎన్. శేర్, ఎన్. శంకరన్, గోపాలన్, అశోక్ కుమార్.

యోగేశ్ మనెక్‌లాల్ తరఫున న్యాయవాది దరఖాస్తును కూడా మేజస్ట్రేటు ఎత్తివేయలేదు. దేశ సమగ్రత, సార్వభౌమాధికారాలు ఈ కేసులో ముఖ్యమయిన అంశం గనుక జామీను ఇవ్వటం వీలు పడదని న్యాయమూర్తి స్పష్టం చేశాడు.

చతుర్వేది సాక్ష్యం 20 పుటల నిండా నమోదుచేశాడు. కుమార్ నారాయణ్‌నుంచి ముఖ్యమయిన ప్రాజెక్టులతాలూకు వాణిజ్య పత్రాలు కొనుగోలు చేసి, తిరిగి వాటిని జయిర్కా, అగర్వాల్‌లకు అమ్మకం చేసే వాడినని చతుర్వేది వివరించాడు.

గోపాలన్, అరోరా కూడా చాలా విభ్రాంతి కలిగించే విషయాలు వెల్లడించారని తెలిసింది. ఇదుపురూ నేరం అంగీకరించారు. అరోరాఎన్ని ఏయే పైప్పు కాను కుమార్ నారాయణ్‌కు అందజేసినదీ తెలిపాడు. జగదీశ్ తనవారి ద్వారా తనకు కుమార్ నారాయణ పరిచయం అయ్యాడని చెప్పాడు,

గోపాలన్ తన సాక్ష్యంలో ఇంచుమించు అన్ని రహస్యపత్రాలను కుమార్ నారాయణ్‌కు అందజేసినట్లు అంగీకరించాడు,

యువత సదస్సు

హైదరాబాదు, ఫిబ్రవరి 7:

ఆలోచనని ఆలోచనామయం చేసి, ఆచరణశీలమైన అవగాహనని సమాజంలో రూపు కట్టించాలన్న లక్ష్యంతో ఈనెల 10న యువభారతి సాహితీ సంస్థ "యువత" సదస్సుని నిర్వహిస్తోంది.

సంస్థ కార్యనిర్వాహకులు పై విషయాన్ని తెలుపుతూ ఈ సదస్సులో సుమారు 500 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు. యువతకు సంబంధించిన సమస్యలపై ప్రశ్నావళి ఆధారంగా ఇంటర్వ్యూ నగరాలలోని ప్రముఖులను ఇంటర్వ్యూ చేయబోతున్నట్లు వారు తెలిపారు.

"యువత" సదస్సులో 21 అంశాలను ప్రధానంగా తీసికొని ఆరు రంగాలుగా విభజించటం జరిగిందనీ, రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామీరంగనాథానందసదస్సును ప్రారంభిస్తారని కూడ వారు తెలిపారు.

శ్రీయుతులు హరిహరశర్మ ప్రిన్సిపాల్, వరదాచారి (జర్నలిస్టు), రాజారామదాసు, అక్కిరాజు రమాపతిరావు, వాకాటి పాండురంగారావు, పొత్తూరి వెంకటేశ్వరరావు, ముదిగొండ శివప్రసాద్, శ్రీ మతులు పరిమళా సోమేశ్వర్, కారదలు ఈసదస్సులో పదాన పత్రాలు సమర్పిస్తారు.

గుత్తి, ఫిబ్రవరి 7:

గుత్తి ఆర్. ఎస్. లో నేత్రవ్యాధులతో బాధపడుతున్న వారికి స్థానిక వినోబాధర్మ ప్రచారమండలి ఉచితంగా మందులు యివ్వడానికి నిర్ణయించింది. స్థానిక బాల్వాడీ ఉపాధ్యాయుల వద్ద నుంచి ఆ మందులను తీసుకోవచ్చునని సర్వోదయ నాయకుడు శ్రీ వి. గురప్ప ప్రకటించాడు. (కం)

పంచాయతీరాజ్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయము, భద్రాచలం

ఖమ్మం జిల్లా

టెండరు నం. హెచ్. డి/4/84-85

తేది. 31-1-1985

టెండరు నోటీసు

పై టెండరులో పేర్కొనబడిన పనులకు అమ్మకం (L.S.) కాంట్రాక్టు పద్ధతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్, భద్రాచలం గారిచే సీలు చేయబడిన టెండర్లు రిజిష్టరు కాంట్రాక్టర్ల వద్ద నుండి కోరబడుచున్నవి. టెండర్లు 25-2-85వ తేది సాయంత్రం 3-30 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4 గం.లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే తెరవబడును.

టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తులు కంట్రాక్టర్ల నుండి 21-2-95 సాయంత్రం 5-00 గం.ల వరకు స్వీకరించబడును. సరళ పనులు తాలూకు టెండరు షెడ్యూలు యీ కార్యాలయం నుండి 23-2-1985 తేదీన ఆఫీసు పనివేళలందు పొందగలరు. టెండరులోని ఇతర షరతులకు, పనుల వివరముల కొరకు ఈ కార్యాలయం పనివేళలందు తెలుసుకొనవలయును.

కార్యనిర్వాహక సాంకేతికాధికారి

పం. రా. భద్రాచలం, ఖమ్మం జిల్లా

పన్నులు సకాలంలో చెల్లిస్తే

× వడ్డీ మరియు పెనాల్టీ ఆదా అవుతుంది.
× ఆందోళన, ఆతృత వుండదు.
× మంచి పౌరునికి గుర్తుగా వుంటారు.
× దేశ నిర్మాణానికి పనరుల సేకరణకు తోడ్పడుతుంది.

పన్ను చెల్లింపునకు చివరి తేదీ వుంది.
అయితే చివరి తేదీవరకు ఆగడమెందుకు,

ఆలస్యంచేస్తే పన్ను కట్టలేకపోవచ్చు.

డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ (రిసర్చ్, స్టాటిస్టిక్స్ & పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్
న్యూఢిల్లీ- 110001.

davp 84/309



రు. 1000 విలువ వేసే బహుమతులు గెలవండి

PHILLIPS (INDIA) announce this Sales Promotion Plan to popularise their products.

1వ బహుమతి యేజ్జి మోటారు సైకిలు లేదా రు. 13,000 నగదు.
రెండవ బహుమతులు కలర్ టివి లేదా రు. 9,000 నగదు ఒక్కొక్కటి.
మూడవ బహుమతులు • తగ్గింపు ధర రు. 500/-కు మూడు స్పీడ్‌లుగల మిక్సర్-కమ్-గ్రైండర్‌లు./
• తగ్గింపుధర రు. 325/-కు రెండు స్పీడ్‌లుగల మిక్సర్-కమ్-గ్రైండర్‌లు. OR TAPE RECORDER
• తగ్గింపుధర రు. 225/-కు రెండు బ్యాండ్‌ల ట్రాన్సిస్టర్‌లు. OR TWO-IN-ONE AT REDUCED RATE RS. 900/

పై క్రింది మూడు లైనులలో మేము పరకొండునుంచి 19 వరకు అంకెలను, ఎటునుంచి కూడినా మొత్తం నలభైఅయిదు వచ్చే విధంగా ఉపయోగించాము
పర్వాంతు పరిహాడు పరహాడు
పంకొమ్మిరి పరిహాను పరకొంతు
పర్వాలసు పరమూరు పర్దెనిపిరి

మూడు వేదువలనివరి ౬. అదే విధంగా మూడు పర్వాంతు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో ఎటు వైపు నుంచి కూడినా నాలో నలభై ఎనిమిది.వచ్చే విధంగా ఉపయోగించవచ్చును ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి



మా ఎంబ్లెంతు, తిల్లానాతం పైన, లేదా పాస్ బుక్కు పైన అంకెను లేదా హాండిలో మాత్రం క్రాసు 15 రోజులలోగా పంపించండి. అప్పుడు మంచి పనరకు పంపబడుతుంది. ఆ పనరలో ఆరుగురు కట్టు కట్టబడిన పనరలు వస్తాయి. ఆ పనరలో ఆరుగురి అడ్రసులు ఎంబ్లెంతు ఎంబ్లెంతు ఆధారంగా ప్రతి నెల ఉత్తరం రాయబడుతుంది. ఇవ్వబడు పనరకు పాస్ బుక్కు తయారుచేయబడుతుంది. అక్షరం పర్వతం తుది పర్వతం. అప్పుడు పనరాలు రిజిస్ట్రేషనుకు పంపిన లోపల అందాలు

PHILLIPS (INDIA) (TL)
POST BAG NO. 4, PATEL NAGAR NEW DELHI-110008

NEW ARRIVALS OCTOBER 1984

GOVERNMENT OF INDIA PUBLICATIONS

Sr. No.	Title	Price Rs. P.
1	Careers in Printing (Print 1984). PDGET. 252	2.80
2.	कमाने के साथ-साथ सीखो (प्रिन्ट 1984) PDGET. 241	8.25
3.	Public Enterprises Survey 1982-83. Volume 3, (Print 1984). (Diglot). PFD. 258.82.83. III (D).	136.00
4.	A Review of the Classification of Timber for Different end-Uses. (Print 1984). PFRI. 208	6.50
5.	Report of the Commission for Scheduled Castes and Schedule Tribes (April 1980-March 1981). Third Report. (Print 1983). PHD. 56.4.80.3.81.	20.00
6.	Central Excise Tariff Working Schedule (Fifth issue) 1.7.1984. (Print 1984). PDSI. 4.84	65.00
7.	Brochure on Central Civil Services (Temporary Service) Rules 1965. (Diglot). (Print 1984). PDP. 38.	6.50
8.	National Accounts Statistics 1970-71-1981-82. (Print 1984). PDOS. 13.71.82.	61.00
9.	Agricultural Situation in India, June 1984.	4.00
10.	Defence Science Journal. April 1984. (Special issue on Food Research).	15.00
11.	Indian Labour Journal, August, 1984. (Silver Jubilee Year).	10.60
12.	Social Defence. October, 1983.	2.00

Supply below Rs. 2.00 is made by Book Post and 20% of the cost of publication towards Postage Charges may be sent Extra. For supply above Rs. 2.00 and below Rs. 10.00, please remit 20% of the cost of Publication towards Postage + Registration charges. For sepply of Rs. 10.00 and above the postage and Registration charges are borne by this Deptt. Supply can also be made by V.P.P. upto Rs. 50.00.

For your requirements of publications released by various Ministries/Departments of the Govt. of India, the periodicals and Gazette of India (all parts), please contact any our Sales Deptt/Counters or book your orders and address enquiries to the undersigned.

I) Kitab Mahal, Baba Kharak Singh Marg, State Emporia Unit No. 21 New Delhi Tel. 343708.
II) Book Depot, 8, K.S. Roy Road, Calcutta. Tel. 233853.
III) Sale Counter, Udyog Bhawan, Gate No. 3, New Delhi. Tel. 372082.
IV) Sale Counter, UPSC Dholpur House, New Delhi Tel. 383991.
V) Sale Counter, Head Quarters Civil Lines, (Behind Old Sectt.) Delhi-110054. Tel. 2517409, 2517662.
VI) Sale Counter, Revenue Building, New Delhi (Custom Gate).
VII) Sale Counter, Delhi High Court, New Delhi (Room No. 264-C).

These publications can also be had from our authorised agents and sale and return agents (including State Government) all over country and abroad.

Address your enquiries to:

M.B. LAL SHRIVASTAV, DY. CONTROLLER (MARKETING)
KRISHAN PRATAP, CONTROLLER OF PUBLICATIONS

davp 84/237

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29.
Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షనామ సం. మాఘమాసం బ. తదియ : శుక్రవారం

1985 వ సం. ఫిబ్రవరి 8: శుక్రవారం బ. తదియ : వ. 12-15. ఉ. వ. 1 రా. 1-38. వర్జ్యం : వ. 10-28 మొదలు 11-50 వరకు.

1985 వ సం. ఫిబ్రవరి 9: శ వారం : బ. తదియ : వ 9-21. హస్త : రా. 11-36 వర్జ్యం: వ 9-19 మొదలు 10-47 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్
[మహాభారతము]

శ్రీ రక్తాక్షనామ సం. మాఘమాసం బ. తదియ : శుక్రవారం

సాంఘిక న్యాయంతోకూడిన అభివృద్ధి

1984 - 85 లో భారతదేశంలో ఆర్థికాభివృద్ధి 1983-84 కన్నా తక్కువ ఉందని రిజర్వుబాంకువారు ఇటీవలే వెలువరించిన తమ నివేదికలో వెల్లడించారు. 1983-84 సంవత్సరంలో వ్యవసాయం బాగా పెంపొందింది. అందుచేతనే కావచ్చు ఆ ఏడాది అభివృద్ధి శాతం 7.6 ఉంది. 1984 - 85 సంవత్సరంలో వ్యవసాయంకన్నా పరిశ్రమలే అధికంగా అభివృద్ధి చెందాయి. ఈ సంవత్సరంలో అభివృద్ధి శాతం 4.5 ఉంది. ఈ అంకెలని పట్టి పరిశ్రమలకన్నా వ్యవసాయమే ఎక్కువ అభివృద్ధి శాతం రావటానికి తోడుపడిందని గ్రహించవచ్చు. ఈ ఏడు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లలో వానలు బాగా పడక పంటలు దెబ్బతిన్నాయి. అయినప్పటికి నైఋతి ఋతుపవనం మొత్తంమీద బాగానే ఉందని తెలుస్తోంది. ఈ పాంతంలో కొన్నిచోట్ల అనావృష్టి బాధ కలిగితే అస్సామ్, పశ్చిమ బెంగాల్, బీహారు, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో వరదబాధ సంక్రమించి పంటలు దెబ్బతిన్నాయి. (ఆంధ్ర, తమిళనాడులలో సయితం తుఫానుబాధ కలుగకపోలేదు.) ఇంత ఎతున నష్టం కలిగినా దేశం మొత్తంమీద 1984-85 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 15556 లక్షల టన్నులు ఉండగలదని నిపుణులు అనుకుంటున్నారు. వాణిజ్యపు పంటలుమాత్రం ఆశించినంతగా లేవు. మానె గింజల ఉత్పత్తి బాగానే ఉంది కాని జనుము, పత్తి, వేరుశనగ పంటలు తగ్గాయి. కొన్ని అంశాలు తగ్గి కొన్ని పెరిగి చివరికి వ్యవసాయోత్పత్తి పోయిన సంవత్సరంకన్నా ఒక శాతం ఎక్కువగానే ఉంటుందని ఎదురుచూడబడుతోంది. 1984 - 85 సంవత్సరం మొదటి ఆరు నెలల కాలంలో పారిశ్రామికోత్పత్తి 7 శాతం పయిగా అభివృద్ధి చెందటం గమనించతగిన విషయం. ఇంతకి ముందు సంవత్సరంలో ఇదే కాలంలో పెరుగుదల 4 శాతం మాత్రమే. భారతదేశంలో కేంద్రీకృత ప్రణాళికాపద్ధతి అవలంబించబడింది. ఇది ఆశించినంతగా ఫలితాలు ఇవ్వలేదు. చీనాలో కేంద్రీకరణం మితిమీరిపోయి కొంతకాలంగా వికేంద్రీకరణం కావాలన్న మాటలు అధికంగా వినపడుతున్నాయి. ఎవరు ఎన్ని మాటలు చెప్పినప్పటికి భూగోళంమీద ఎక్కువ అభివృద్ధి — వ్యవసాయంలోనూ, పరిశ్రమలలోనూ కూడా — సాధించిన దేశాలు జపాన్, పాశ్చాత్య దేశాలే ఈ దేశాలలో అభివృద్ధి పేర స్వేచ్ఛ అణచివెయ్యబడడంలేదు. భారతదేశం వ్యక్తిగత స్వేచ్ఛలకి తగిన ప్రాధాన్యం ఇస్తూనే కేంద్రీకృత ప్రణాళికావద్ధతిని అనుసరిస్తోంది. ఈ పద్ధతిని వదులుకోవటం తేలికకాదు. జపాన్లో, పాశ్చాత్య దేశాలలో సయితం ప్రభుత్వం ప్రోత్సాహంతోనే అభివృద్ధి వీలయిందనవచ్చు. భారతీయులలో పెల్లుబికే ఉత్సాహాన్ని సాంఘిక న్యాయంతోకూడిన అభివృద్ధి సాధించటంకోసం ప్రభుత్వంవారు ప్రయత్నించాలి వ్యవసాయానికి తగినంత ప్రాముఖ్యం లభించాలి అంతేకాదు, పాశ్చాత్యదేశాలలో కొందరు అంటున్నట్లు, బొగ్గు - ఇనిరి విప్లవం తరువాత చమురు—ఇంజనులు విప్లవం వచ్చి తగ్గిపోయి ఎలెక్ట్రానిక్ విప్లవం వస్తోంది భారత దేశం ఈ మూడవ విప్లవంలో పాలుగొనక తప్పదు

జ్వాలా గ్రామం బలహీన వర్గాలకి పశువులు

బాపట్ల, ఫిబ్రవరి 7 : "కాపా" సంస్థ ఆధ్వర్యంలో వాడు దత్తం తీసుకున్న జ్వాలా గ్రామంలో బలహీన వర్గాలవారైన 10 మందికి పాడి ఎతువులను, 15 మందికి సైకిళ్ళను ట్రస్టీయన్ ఎయిడ్ లండన్ ఏరియా కార్యదర్శి మాక్సుపీల్డ్ అందించారు.

సభకు శ్రీ జార్జి వసంతరావు అధ్యక్షత వహించాడు. సంస్థ కో ఆర్డినేటర్ శ్రీ దేవదాసు నివేదిక సమర్పిస్తూ గ్రామాల్లో 'రైతు సేవా సంస్థ' ను స్థాపించి రైతులకు ఐయిదేళ్ళ ఋణ దాదాల నుంచి విముక్తులను చేసి ప్యాకులద్వారా సహకారం అంద చేస్తామని అన్నాడు

ఓవర్సీస్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీ పి. వెంకటేశ్వరరావు స్థానిక మేనేజర్ శ్రీ పి. చంద్రమోహన్ మాట్లాడారు

శ్రీ షేక్ సందనసమ్పూర్ణ అనంతరం బాల్వాడి బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. (వి)

గొర్రుల మండలి

విజయవాడ, ఫిబ్రవరి 7 : అఖిలభారత గొర్రుల మండలి విజయవాడ శాఖ ఆధ్వర్యంలో శ్రీ ఎన్ ఆర్. ఎస్ మూర్తి కార్యదర్శిగా శ్రీ ఇ సుబ్బారావు కోశాధికారిగా శ్రీ కె. వి. బి. ఆదాధ్యక్షులు. అర్థ వైకింగ్ కార్యదర్శిగా శ్రీ ఎన్. మస్తాన్ రావు. సహాయ కార్యదర్శులుగా శ్రీ పి. శ్యాంసన్ రాయల్ శ్రీ షేక్ బికారి ఎన్నికయ్యారు.

మాట సగంలోనే మూగపోతున్న ఫోనులు

బాపట్ల, ఫిబ్రవరి 7 : ఇవటకు సమీపంలోని పిట్లవారిపాలెం టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ క్రింద అల్లూరు కాజీపాలెం, కరిపూడి, మట్లపూడి గ్రామాలు ఉన్నాయి. ఈ పోస్టు కరెంటుమీద ఏపనీ చేస్తున్నాయి. మనం మాట్లాడుతూ ఉండగానే లైను కట్ అవుతూ వుంటుంది. కరెంటు పోతే పోస్టు ఎని చేయదు వెంటనే ఈ కేంద్రాన్ని బ్యాటరీ మీద నడిపే విధంగా మార్చాలి. (వి)

ప్రకృతి కటాక్షం లేని ప్రత్తి పంట

మన దేశంలోని వాణిజ్య పంటలలో పాలుగొనుటకు ఎంత ప్రాధాన్యత వున్నదో ప్రత్తికూడా అంతే ప్రాముఖ్యత ఉన్నది. ఈ ప్రత్తిపంట ఇటీవలి సంవత్సరాలలో మహారాష్ట్రలో దాగా విస్తరించింది. దాదిగుంటూరు ప్రకాశం, అదిలాబాద్ జిల్లాలలో విస్తారంగాను. కర్నూలు, కృష్ణా జిల్లాలలో పరిమిత స్థాయిలోను ఉంది.

ప్రత్తిపంటకు ఇదివరకే వేలంపద్ధతి అమలులో వుంది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ సంస్థ అయిన కాటన్ కార్పొరేషన్ (సి. సి) వారు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డులలోనగాక, ఇతరత్రా కూడా కేంద్రాలు పెట్టి వేలం నిర్వహిస్తున్నారు.

కాటన్ కార్పొరేషన్ అధికారులు గుంటూరు జిల్లాలో గుంటూరు, ప్రత్తిపాడు, నరసరావుపేట, గుణపవరం, పెదనందిపాడు, మార్టూరు పిడుగురాళ్ళ, మంగళగిరిలోను, ప్రకాశంజిల్లాలో ఒంగోలు ఇంకొల్లు ఉప్పుగుండూరు మేదరమెట్ల, పరుచూరు, పూసపాడులోను, కృష్ణాజిల్లాలో నందిగామలోను, కర్నూలుజిల్లాలో మూడు కేంద్రాలలోను, అదిలాబాద్ జిల్లాలో ఎనిమిదిచోట్ల వేలంద్వారా ప్రత్తి కొనగోలు కేంద్రాలు ఈ సీజనులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ప్రత్తికి సముచితమైన ధర చెల్లిస్తామని. మొత్తం పైకాన్న వారంరోజులలోగా చెల్లిస్తామని. సి. సి. తరపున గుంటూరు ప్రాంతివాడు ప్రచురించిన కరపత్రాలను గ్రామాలలో విరివిగా పంపిణీ చేశారు.

సి. సి. గుర్తించిన యార్డులలో కాకుండా. బయటనే క్రయవిక్రయాలు జరిగితే సర్టిఫికేట్ ధర్మ తీసుకుంటామని ప్రకటించాడు.

ప్రత్తి సీజను నవంబరు మొదటి వారంలో ప్రారంభమవుతుందని. గుంటూరు ప్రకాశం జిల్లాలలో మార్కెట్ యార్డులను కాము ప్రకటించినప్పటికి. అవి పనిచేయడం లేదని. రైతులు తమ సరకును ఆ యార్డులకు తీసుకువెళ్ళడం, మళ్లీ కరపత్రాల ప్రచారం ముమ్మరం చేశామని అధికారులు చెప్పారు ధర పెరుగుతుందనే భావంతో రైతు తన సరకును బయట పెట్టడంలేదని తెలిపారు.

ఒక్క ప్రకాశం జిల్లాలోనే వివిధ రకాల ప్రత్తి 83-84 లో 66 వేల 78 హెక్టార్లలో వేయగా. 84-85 లో 92 220 హెక్టార్లలో వేయడం జరిగింది. ఈ జిల్లాలో పాలుగొనటం తగ్గిపోతూ. ప్రత్తి క్రమంగా పెరుగుతున్నది. 1984-85 సీజనులో ఈ జిల్లాలో కందుకూరు. కనిగిరి ఎర్రగొండపాలెం, దర్శి దొనకొండ తాలూకాలలో కొత్తగా ప్రత్తిపేరాడు.

ఎమ్. సి-15 విషయంలో దిగుబడి 5 నుంచి 6 క్వింటాళ్ళ వరకు అలాగే హైబ్రిడ్ విషయంలో 10 నుంచి 12 క్వింటాళ్ళ వరకు ఉంటుందని దిగుబడి కూడా అధికారులు అంటారు. ఇవి సక్రమంగా వండితే ఎచ్చే పలితాలు కావచ్చునని భావించారు.

అయితే. రైతులు చెప్పిన విషయాలు వేరువిధంగా వున్నాయి. ఒంగోలు తాలూకాలో ఒకరైతు యిలా చెప్పాడు:

పది ఎకరాలపై కౌలురేటు కలుపుకుని తనకు రు. 50 వేల ఖర్చు అయిందని. కాని దిగుబడి అయిదు క్వింటాళ్ళకు మించి లేదని. దీనివల్ల నష్టం ఎకరాకు రు 2వేల పైన్నున ఉంటుందని చెప్పాడు.

ప్రేదర్లు ఇలా అన్నారు: "విత్తనాల రేట్లు పెరిగిపోయాయి. మార్కెట్ సరిగా లేదు ఎగుమతులకు అర్డర్లు లేవట. ఇందువల్ల మేము. రైతులవద్ద సరుకు కొనుగోలు చేయలేక పోతున్నాము."

రేటును పరిగణిస్తున్న దృష్టిలో ప్రేదర్లు ముందుకు రావడంలేదని, దళారీల బెదిరింపులు, గిట్టుబాటు ధర ప్రకటించి. మొత్తం సరుకు కొనడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కొందరు రైతులు సూచించారు.

ఇక అద్దంకి తాలూకాలో పత్తికు నాణ్యం తగ్గి రేటు పడిపోయింది. ఇక్కడ రేటు రు. 560 కు మించి పలకడం లేదు. వర్షాభావం వల్ల పంట దిగుబడి యీ పారి బాగా తగ్గిపోయింది మార్కెట్ రేటు రు. 617 వరకు పుండగా. కాటన్ కార్పొరేషన్ వారి రేటు రు 600 కి మించి లేదు. అద్దంకిలో రు. 560. ఒంగోలు ప్రాంతంలో రు. 600 ఇలా రకరకాలుగా రేట్లు ఉంటున్నాయి.

రేటు ప్రధాన కారణం.

సరకు విక్రయం కాకుండా ఉండడానికి రేటు ప్రధాన కారణంగా కనబడుతోంది

దిగుబడి తక్కువగా నాణ్యత లేదని జిన్నింగ్ మిల్లువారు చెబుతూ. క్వింటాళ్ళకు రు. 530 కి మించి రేటు ఇవ్వలేమంటున్నారు. అయితే ఈ రేటుపై రైతులు ముందుకు రావడం లేదు కనీస రేటు రు. 600 కు తగ్గరాదని. ఈసారి వర్షాభావం వల్ల పంట దిగుబడి తగ్గిపోగా దోమపోటువల్ల దిగుబడితో పాటు నాణ్యతకూడా తగ్గిపోయిందని. తెగుళ్ళ నివారణకు గతంలో కంటే ఈసారి సీజనులో బాగా డబ్బు ఖర్చు పెట్టామని. అందువల్ల తాము అన్నివిధాల నష్టపోయామని రైతులు ఆందోళన తెలిపారు.

ప్రస్తుత పరిస్థితివల్ల ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎకరాకు రెండు క్వింటాళ్ళ దిగుబడి కూడా లేదన్నారు.

ఇక ఒంగోలు ప్రాంతంలో గత ఏడాది దిగుబడి ఎకరాకు సగటున 12 క్వింటాళ్లు. ఈసారి దిగుబడి 5 లేదా 8 క్వింటాళ్ల మాత్రమే వుంది. గత ఏడాదిలో రు 600 రేటుకు విక్రయిస్తేనే ఎకరాకు రు. 2 వేల పైన్నున నష్టం వచ్చిందని. ఈ సీజనులో పరిస్థితి మరింతగా దిగజారి పోయిందని వారు చెప్పారు

పోయిన పంట తిరిగొచ్చాడు. అందువల్ల ఇకనుంచి అయినా పంటరక్షణకు అధికారులు గట్టి చర్యలు తీసుకొనడం. అధికారుల కృషికి రైతులు సహకరించడం సముచిత మార్గమని భావించవచ్చు. రైతుల దుస్థితి చెల్లింపులపై మారిపోరియం విధించడం, లేదా దీర్ఘకాలిక వాయిదాలలో వసూలు చేయడంవల్ల చికిత్సపోయిన చిన్న, సన్నకారు రైతులకు సహాయపడినట్లు కాగలదు. అలాగే. ప్రభుత్వం వీలైనంత మేరకు గిట్టుబాటు ధరను నిర్ణయించి, రైతులోగల అసంతృప్తిని తొలగించి, సరకు మార్కెట్ యార్డులకు వచ్చేటట్లు అధికారులు తగిన చర్యలు తీసుకోగలరని ఆశించవచ్చు.

సి. ఎస్. బోస్

ఒంగోలు మార్కెటింగ్ యార్డులో ప్రత్తిబేళ్ళవేలంపాట దృశ్యం.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

99 వ సర్గ

సహోదర మహాపార్శ్వౌ హతౌ దృష్ట్వా తు రాక్షసా
తస్మిం శ్చ నిహతే వీరే విరూపాక్షే మహాబలే 1
ఆ విషేణ మహాన్ క్రోధో రావణం తం మహామృధే
మూతం సంబోధయా మాస వాక్యం చేదమ బాంధవా 2

కాను నమ్మిన వీరులు, బలిష్ఠులు మహోదర మహాపార్శ్వులు. వారితో సమానుడు విరూపాక్షుడున్ను యుద్ధములో వానరులచే దారుణంగా చచ్చిపోయారంటే ఆ యుద్ధ సిద్ధ సన్నద్ధికి రావణుడు విదారించడం ఎలాగున్నా కోపించడం 'సహజం సారథిని ప్రోత్సహిస్తూ అన్నాడు.

"హతానా మమామాత్యానాం రుద్ధస్య నగరస్య చ
దుఃఖమేషో ఏనేష్యామే హత్వాతే రామలక్ష్మణే 3
రామవృక్షం రణేహన్మి సీతా పుష్ప ఫలప్రదం
ప్రశాఖయస్య సుగ్రీవో జాంబవాన్ కుముదోనలః 4
మైందశ్చ ద్వి విదశ్చైవ అంగదో గంధమాదనః
హనుమాంశ్చ సుషేణశ్చ సర్వే చ హరియూథపాః 5

మరణించిన మంత్రులకు సంబంధించిన వారికి, కోటిమూకలు అరికట్టిన లంకకి పట్టిన దిగులార్చి. దుర్భిక్షమూ తొలగిస్తాను. ఇంతకీ మూలం ఆ నరమాత్రులు రామలక్ష్మణులు వాళ్లని హతమార్చాలి. పోనీ రథం ఆ రామునిపై చెట్టను తెగగొట్టాలి. సీత ఆ చెట్టుకి పువ్వు. అది తొడిమనుంచి తుప్పున త్రుంచివేయాలి. ఆ చెట్టుకి కొమ్మలు సుగ్రీవుడు జాంబవంతుడు. కుముదుడు. నలుడు. మైందద్విదులు. అంగదుడు. గంధమాదనుడు, హనుమంతుడు, సుషేణుడు, ఇంకా పేడుగల వానరవీరులు, వాళ్ళంతా తెగి ఎగిరిపడాలి.

[సశేషం]

దినఫలం

8.2.1985 శుక్రవారం — శక సం: 1906 - మాఘం-18

* మేషం : ఏమనుకొంటే ఏం లాభం! పెద్ద బరువు నెత్తికెక్కింది. జాగ్రత్తగా తుడుచుకోదగిన దినం. ఉత్తరాల వలన ముఖ్య వ్యవహారం అనుకూలమని గ్రహిస్తారు. స్వల్పంగా శ్రమపడవలసిన దినం.
* వృషభం : మీ ఆరోగ్యమందు ఏదో లోపం కనిపించనున్నది. గ్రహించి, ఆహార విహారాదులందు జాగ్రత్తగా మెలగాలి. రాజకీయరంగాన దిగినందున మీకు నష్టమేమిటాడు.
* మిథునం : అప్రయత్నంగా ధనరాబడికి అవకాశమున్నది. పదిమందిలో పేరు తెచ్చుకోగల సన్నివేశాలందు తోడ్పాటు ఉండటం గమనార్హం.
* కర్కాటకం : ఆరోగ్యరీత్యా బాగా పుంజుకొంటారు. అధిక వ్యయానికి బాగా గురి కావలసినదినం. రాజకీయాల్లో తోడ్పాటు పుచ్చుకోవాలనుకుంటారా? మంచిదే.
* సింహం : నూతన మిత్రులను కలసికొంటారు. బంధువులతో లేనిపోని పేచీలు రాకుండా, జరిగిపోయాలు. వైపకార్యాలు వాయిదా పడకుండా చూసుకోండి.
* కన్య : అత్యవసరంగా ప్రయాణింపవలసి వస్తుంది. రాజకీయంగా యత్నించుట మేలా కాదా? అని గదా పరిశీలన. దిగుండి రంగంలో 'శని' గ్రహం అనుకూల్యత గలదు
* తుల : పిలాస వస్తువులకరణకు సదవకాశం. ధనవృద్ధి. బంధువర్గంతో సంభాషణాదులకు. రాజకీయంగా మేలు పుంజుకొనుట ఉత్తమదినం.
* వృశ్చికం : మీ ఆలోచనలు ఫలవంతం కాగలవు ఒకానొకని 'సిఫారసు మీద కోరిన వ్యవహారానికి అనుకూలాయకం కాగలదు. వృత్తియందు పెంపుకనిపిస్తుంది.
* ధనుస్సు : వయోవృద్ధులు జాగ్రత్తపడాలి. ఉద్యోగమందు వెనుక ముందు ఆలోచించి మెలగాలి. ఉత్తరాల మూలంగా ముఖ్య వార్తలందుతాయి. ఆరోగ్య రీత్యా జాగ్రత్తపడాలి
* మకరం : దూర ప్రాంతాలనుండి అనుకూల వర్తమానం అందుతుంది. నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. ఎవరో ఒకరు మీదు తలపెట్టిన కార్యానికి దోహదం చేయగలరు. గ్రహించండి.
* కుంభం : ఇష్టదేవ దూరప్రయాణం చేసి యిబ్బంది పడినాడుగదా! ఈ దినం దొంగతనం జరుగుతుందేమో. గమనించి మెలగండి. వృత్తిలో ఎంతో మెలకువ అవసరం.
* మీనం : రాజకీయంగా మేలు. విద్యార్జనయందు అనుకూలం. దూరప్రాంతాలకు వెళ్ళవలసిన అగత్యం. అప్పులు వసూలుచేసికొనుటకు యత్నించటం సాధ్యం. దినాంతాన అనుకొనని మేలేదో జరుగనున్నది. గమనించండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

రేఖలు

కత్తి కనబడని ప. గో. జిల్లా

(ఆంధ్రపత్రిక విలేకరి)

ఏలూరు ఫిబ్రవరి 7 : ఒక్క కత్తిపాల కేసులు మినహా మరేవిధమైన కత్తికేసులు నిన్నటిదాకా పశ్చిమగోదావరి జిల్లానుండి నమోదు కావడంలేదని రాష్ట్ర ఆహారకత్తి నియంత్రణశాఖ డైరెక్టరు. డాక్టరు శ్రీమతి కె రాజ్యలక్ష్మి వెల్లడించారు.

పట్టుకొన్న పాలకేసుల్లో కూడా బాలనరకు కోర్టులో నిలబడకుండా పోతున్నాయనీ ఆమె విలేకరులకు చెబుతూ. ఈ జిల్లాలోని ముప్పయిరెండు పంచాయితీ ఆహార తనిఖీ అధికారులు. వారి సిబ్బంది ఈ కత్తి కేసులు పట్టుకోవడం పట్ల అంతగా ఆసక్తి చూపడంలేదన్నారు

సరకు పరిమితమైన సిబ్బంది వున్న కారణంగాను, ముప్పయిరెండు కొన్ని పంచాయితీ ప్రాంతాలు ప్రభుత్వం గుర్తించబడిన ప్రాంతమైనందున ఆ ప్రాంతాలలో తమ సిబ్బంది ఆహార నమూనాలు తీసి, కేసులు పెట్టే నోటిఫైడ్ ప్రాంత ఆహార తనిఖీఅధికారులు అభ్యంతరాలు పెడుతున్నారని. అందువల్ల ఎక్కువ సంఖ్యలో కేసులు పెట్టలేకపోతున్నందుకు తమ నిస్సహాయత తెలిపారు.

ఈ జిల్లాలో కత్తిరంగులు కలిపిన తీపి నిల్వలు బయటపడ్డాయి విపరీతంగా అమ్ముతున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు.

కొబ్బరినూనెలో పేడనెగ నూనె కలిపి అమ్ముతున్నారే గాని. సామోలిన్ నూనెలో కత్తి జరిగినట్లు తమదృష్టికి రాలేదన్నారు

విజయనగరంలో కిసరి పప్పును కందిపప్పులో కలిపి అమ్మే వ్యాపారిని పట్టుకొన్నామని అయితే అతడు కుష్టురోగి కావడంతో ఆస్పత్రిలో చేర్చినట్లు ఆమె చెప్పారు.

రాష్ట్రం మొత్తంమీద గత ఏడాది 600 కేసులు పెట్టినట్లు చెప్పారు

అప్పటి కేసులు ఇప్పుడు 1978లో ఈ శాఖ ప్రారంభించినప్పుడు పెట్టిన కేసులు. కోర్టులలో 1984లో పరిష్కారం అవుతున్నాయనీ. 1984లో 55 వేలు 1983లో 48 వేలు రూపాయలు అపరాధ సుంకం క్రింద వసూలు తమశాఖ చేసినట్లు పేర్కొన్నారు.

రేపూడి దొంగల ముఠాకు కారాగారశిక్ష

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 7 : పశ్చిమ గోదావరి జిల్లాలో అనేక దోపిడీలలో సంబంధం వున్న కృష్ణాజిల్లా రేపూడి గ్రామానికి చెందిన ఒక దోపిడీ ముఠాకు ఇక్కడి సబ్ కోర్టు జడ్జి శ్రీ డి. ఉమామహేశ్వరరావు ఒకటి మూడు ముద్దాయిలకు 7 సంవత్సరాలు రెండు, నాలుగు ముద్దాయిలకు రేసంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ గౌతంకుమార్ డి ఎస్ పి. శ్రీ జె చంద్రశేఖరరావుల ఆధ్వర్యంలో గూడెం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. మధుసూదనరావు కేసు దర్యాప్తు చేశారు.

ముద్దాల వద్దనుండి పలువిధ కేసులకు సంబంధించిన 60 వేల రూపాయలు బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన సాక్షి తాడేపల్లి గూడెం మాజీ మునసబు శ్రీ వి.వి. భాస్కరరాజుపై వత్తిడి వచ్చినప్పటికి అయన ధైర్యంగా సాక్ష్యం చెప్పారు.



సీట్ల సర్దుబాటు

ఆర్యా మొన్నటి లోక్సభ ఎన్నికలలో ప్రేశిడెంటయిన కాంగ్రెస్ ప్రభంజనం వీయగా మనరాష్ట్రంలో దాదాపు ఆ పార్టీ జీర్ణావస్థకు చేరుకుందని చెప్పవచ్చు ఈ ఓటమికి కారణాలను వెతుక్కుంటూ కాలయాపన చేసే కంటే రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పరిస్థితిని మెరుగుపరచుకొనే ప్రయత్నాలు చేయాలి.

లోక్సభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయానికి గల కారణం ఎన్.టి. ఆర్ ఆకర్షణ శక్తి కన్నా మిత్రపక్షాలతో ఆ పార్టీ చేసుకున్న ఒప్పందం వల్ల కాంగ్రెసేతర ఓటర్ల ఓట్లు చీలకుండా ఎన్. టి. ఆర్. నివారించగలిగి సత్ఫలితాలను సాధించాడనే వాస్తవాన్ని మరిచిరాదు.

అట్లే రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్, ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీతో ఒక అవగాహన, ఒప్పందమునకు వచ్చి సీట్ల సర్దుబాటు చేసుకుంటే పరిస్థితి కొంత అళాసకరంగా వుంటుందనుటలో సందేహం లేదు ఉత్తరదక్షిణ రృవాలయిన సి.జె.పి. కమ్యూనిస్టులు ఇందిరా కాంగ్రెసును ఎదురించడంలో ఒకేతాటి మీద నడువవర్గిస్తువుడు ఇం. కాం ప్ర.స్వా. తి.దే పార్టీలు ఉన్నా అభ్యర్థులను రంగంలో ఉంచితే అసోసియేషనూ, అభ్యంతరకరమా కానేదు

తె.దే. పార్టీ జనతా, బి.జె.పి. సి.పి.ఐ సి.పి.ఎం, సి.పి.ఎం.కె.పి. మున్నగువారు సంఘటితమై కాంగ్రెస్సును ఒంటరిదాన్ని చేసి 'డీ కొంటున్న ప్రస్తుత తరుణంలో ఇందిరా కాంగ్రెస్కూ, ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీలకు అధికార తెలుగుదేశాన్ని గద్దెదిగిపోనే చిత్తశుద్ధి విజంగా వుంటే, ఎలాంటి తాత్సారానికి తావీయక వెంటనే వాడుభయులూ ఎన్నికల ఒప్పందం చేసుకోవాలని (మజ్లిస్ పార్టీతో కూడా) ఆశిస్తున్నాను.

మూడెళ్ల కరుణాసాగర్, రామారావుగారి కుమారుడు. మెయిన్ రోడ్—గుడివాడ.

విజయవాడ—మచిలీపట్నం జిల్లాలు

ఆర్యా 1-2-85 లేఖలలో పాటిలేశ్వరరావు. స్వాతంత్ర్య సమరయోధుడు. పాత బాంకు రోడ్, క్రొత్తపేట గుంటూరువారి లేఖ చాల అత్యవసరంగాను. కాలాను గుణంగాను నన్ను ఆకర్షించినది. నేను తిరువూరు తాలూకా పొదుపుగా, మచిలీపట్నంలో చదువుతూ విద్యార్థిని దశనుండి మన కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నం విషయమైన అనేక ఇబ్బందులను అనుభవిస్తూ, మరియు ఇతరులు విమర్శాత్మక మాటలను వింటూ వచ్చాము. ప్రస్తుతం మచిలీపట్నంలో ఒక వాద్యకాయమైన ఉద్యోగిగా ప్రభుత్వానికి సంబంధించిన అనేక సమావేశములు విజయవాడలో ఎదుగుట మనము చూచుచున్నాము.

ఈనాడు ఒక స్వాతంత్ర్య సమరయోధుడు దానికి ఒక ముఖ్యాంశముగా పెడుగులోనికి తీసికొని. రాలోవు ఎన్నికలలో ఈ విషయమై కృషిచేసి నాదించుకొనుట అవసరము ఉద్యోగియగు మనకు చాల ఆనందదాయకం ఇది చాల అత్యవసరం అని నా అభిప్రాయం.

వి. ఎస్ కుమారి 20-49/5. గాంధీ నగరం, మచిలీపట్నం.

అభినందన

ఆర్యా క్రికెట్ పెట్టు జీవితంలో ప్రవేశించి తన మొదటి మూడు టెస్టులలోనూ వరుసగా మూడు సెంచరీలు పాదించి పాత రికార్డులను బ్రేక్ చేస్తూ సరిక్రొత్త ప్రపంచ రికార్డు స్థాపించిన అజరుద్దీన్కు మా అభినందనలు

అజరుద్దీన్ ఇంకా అనేక మన విజయాలు సాధించాలని మా శుభాకాంక్షలు

వి. రేడ్డిరాజు. అశోకనగర్. ఏలూరు 534002.

శుభాకాంక్షలు

ఆర్యా. ఆంధ్రప్రదేశ్కు చెందిన యువ క్రీడాకారుడు "సూపర్ స్టార్" శ్రీ అజరుద్దీన్ ప్రపంచ రికార్డు స్థాపించిన శుభ సమయంలో నా శుభాకాంక్షలు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో ఎగురవేస్తున్న ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ఎల్లవేళలా వుండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం.

గాదిరాజు రంగరాజు (కార్టూనిస్టు) బొబ్బిలివారి వీధి. గొల్లల కోడేరు.

* * *

ఆర్యా! కాన్పూర్ టెస్టుతో మూడు టెస్టులలో పాల్గొనిన మహమ్మద్ అజరుద్దీన్ వరుసగా మూడు టెస్టులలో సెంచురీలు పాదించి ప్రపంచ రికార్డు నెలకొల్పినందులకు అభినందనీయుడు. యీ రికార్డు భారత ప్రజలందరు గర్వించదగ్గ విషయం. మన టీముకు ఒక మంచి బ్యాట్స్మేన్ లభ్యమైనాడు.

గుడ్ల సంజీవరావు. కళ్యాణ సింగుపురం కోరాపుట్ (జిల్లా). ఒరిస్సా రాష్ట్రం. పి. పి. 765016.

దర్శవరం కళాశాల విద్యార్థుల శ్రమదానం

జాతీయ సేవా పథకం క్రింద ధర్మవరం డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు గ్రామీణాభివృద్ధికి పూనుకొన్నారు

రాయలసీమ పస్తుతం కడవు సీమగా మారింది. కడవు సీమలో గ్రామ సీమలు కూడా అర్థికంగా వెనుకబడి పోయాయి

అనంతపురం జిల్లాలో కూడా ప్రస్తుతం ఇదే సమస్య. ముఖ్యంగా ధర్మవరం డిగ్రీ కళాశాల విద్యార్థులు దాదాపు 100 మందికిపైగా గత ఏడాది 1984 నుండి ఈ పథకం అమలు పరుస్తున్నారు.

గత సంవత్సరం నవంబరు నెలలో నెల్లూరు తుఫాను బాధితుల సహాయార్థం వీరు పట్టణమంతా తిరిగి. 3 000 రూపాయల సేకరించి. దాదాపు 400 కేజీల బియ్యం 500 జతల బట్టలు. సేకరించి. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రధాన ఎన్. ఎస్.ఎస్ డైరెక్టర్ శ్రీ ఎమ్.డి. నారాయణరాయుడుకు స్వయంగా అందజేశారు

ఈ కార్యక్రమం స్థానిక ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎం. సాయినాథ్ ఆధ్వర్యాన ఉత్సాహ వంతులైన విద్యార్థుల నిర్వహణలో జరిగింది.

1985 సంవత్సరం సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా కాలాన్ని వృధా చేయక విద్యార్థులు తమగ్రామమైన గ్రామీణ అభివృద్ధియానికి కృషి చేయాలనే తలంపుతో 2వ తేదీ నుండి 11వ తేదీవరకూ ధర్మవరానికి 15 కి మి దూరంలో నున్న వెనుకబడిన తాలూకా కేంద్రం చెన్నేకొత్తపల్లి విభాగంలోని ముత్తవకుంట్ల గ్రామంలో ఈ జాతీయ సేవా పథకం క్రింద దాదాపు 2 కి.మీ పొడవుగల రోడ్డును నిర్మించారు. గతుకులు. గోతులు మయంతో నిండిన

అంతటా ఆశక్తి

నీలంరాజు లక్ష్మీప్రసాద్

ఏ మనిషిలోనైనా అసాధారణమైన ప్రతిభ కనుపించినప్పుడు ఈ శక్తి అత్యం ఇతరిదేనా అనే అనుమానం కలుగుతుంది. అత్యంత సుందరమైన స్త్రీ పురుషుల నెవరినైనా చూసినప్పుడు వీరికి ఈ అందం ఏ దేవుడు అనుగ్రహించాడో అనుకుంటాం. అలౌకిక ఆనందాన్ని కలుగజేసే ఏ ప్రతిభను చూచినా ఈ మహత్తర శక్తి ఎక్కడిదో అనిపిస్తుంది.

ప్రతిభావంతమూ, అసాధారణమూ అయిన గుణాలు, లక్షణాలు కనిపించినప్పుడు మాత్రమే మామూలు మనుషులకు ఈ శక్తి ఎక్కడిదోననే సందేహం కలుగుతుంది. మహానుభావులకు సృష్టిలో ఈకొన సుంది అ కొన వరకూ అంతా అ శక్తి ప్రేరణేనని తెలుస్తూ ఉంటుంది. సామాన్యులుగా కనుపించే వారిలో కూడా, ఆ శక్తి ప్రభావాన్ని ఈ మహాపురుషులు గమనించ గలుగుతారు. అలాంటి వారికి ఇందుగల దందులేదనే సందేహం కలగదు. పరమ మూర్ఖుడైన వాడితో మొదలిడి పరమ భాగవతోత్తమునైన వాడి వరకూ అందరిలోనూ వారు ఈ శక్తినే దర్శిస్తుంటారు. పాపిష్ఠి కన్న ఎత్తిన వాడైనా అతి పుణ్యశాలిగా జీవితం గడిపినవాడైనా, అందరూ ఆ శక్తిచే ప్రభావితులనేది వారికి గోచరమవుతూనే వుంటుంది.

మనిషి తనకు దక్కిన శక్తియుక్తులను స్వయంకృషితో ఇబ్బడిముబ్బడిగా పెంచి, తన శ్రేయస్సుతోబాటు తోటివారి శ్రేయస్సుకు కూడా పాటుపడడం దర్శనం, ఈ లక్షణాన్ని గుర్తెరిగిన వాడే విజ్ఞుడైన జ్ఞాని. మిగిలా వారందరూ అజ్ఞానులే. ఎంత తుడువుకున్నా, ఎన్ని డిగ్రీలు సంపాదించినా, శ్రుతి పాండిత్యమెంత కలిగివున్నా, ఉద్యోగాలు చేసినా ఈశ్వరుని అజ్ఞానులే. తమకున్న కొద్దిపాటి తెలివితేటలు, శక్తి యుక్తులు యావత్తూ తమ ప్రతిభేనని, వేరొక శక్తి ఎక్కడున్నదని వికటాట్టహాసం చేసే వారందరూ మూర్ఖులే. తమ మిడిమిడి జ్ఞానంతో ఎవేవో ప్రగల్భాలు పలుకుతుంటారు. నోరు పారేసు కుంటుంటారు. సంపంలో కొంత గుర్తింపు లభించిన తదనంతరం ఎవేవో అహంకారాలు ప్రదర్శిస్తుంటారు. వారెంత వీరెంత అని అరిచోసుకుంటూ వుంటారు జీవితమంతా ఈ అజ్ఞానాహంకారాలతోనే చెల్లిపోతుంది. నిజమైన విద్య కొంచెమైనా లేనందువల్ల అసలైన వినయ ముండదు.

'నా అర్హత ఏపాటిది'?

వినయ మెరిగిన వారిలో భేదభావ ముండదు. ఎవరినీ అతిగా విమర్శించరు. ఏ వ్యక్తిలో కనుపించే దోషమైనా అందరిలోనూ కొంతగానైతే కొంతైనా ఉండనే ఉంటుంది కాబట్టి. ఎవరినీ నీచంగా చూడరు యూదు జాతిలో సాధు పురుషుడుగా పేరొందిన మోషే లీడ్ తనవద్దనున్న ఆభరణాన్ని ఒక దుర్మార్గుడికి దానం చేశాడు. శిష్యులందరూ "మీ చివరి నాణెం దానం చేయడానికి ఈ దుర్మార్గుడే దొరికాడా? ఇంతకన్నా మంచి వాడు కనుపించలేదా!" అని విస్మయ మాడారు.

మోషీలిడ్ వారితో: "భగవంతుడు నాకా డబ్బు ఎలా ఇచ్చాడో నేనా డబ్బును అలాగే అందికిచ్చాను. నాకా నాణెం ఇచ్చి నప్పుడు భగవంతుడు ఏమంత ఆలోచించి ఇచ్చాడంటావు? ఆ డబ్బుకు నేను అర్హుణ్ణా అనే విషయం తర్కించి మరీ ఇచ్చాడంటావా? మరి నేనా వ్యక్తికి ఆ నాణెం దానం చేయాల్సి వచ్చినప్పుడు భగవంతుడి కన్నా ఎక్కువ ఆలోచించమంటావా?" అని తేల్చేశాడు.



శాఖోపశాఖలుగా విస్తరిల్లిన

విజయనగరం సంగీతకళాశాల

పూసపాటి రాజాబాబు మాన్సింగ్లనాడు నాటిన విద్యాబీజం పెరిగి పెద్దదయి శాఖోపశాఖలుగా విస్తరిల్లింది. అందులో ఒక శాఖ మహారాజ సంగీత నృత్యకళాశాల.

సుమారు 70 సంవత్సరాల క్రితం అందుకు గింగబాబు అనే వికలాంగుడు బ్రతుకు తెరువు కొఱకు మహారాణి లలిత కుమారి దర్శనం చేయగా యిటువంటి వారికి బ్రతుకుబాట చూపాలని తర్కతయిన విజయరామరాజుకు తెలియజేయగా అప్పటికే సంస్థానం కొలువులో సంగీత విద్యాంసుడుగా ఉన్న శ్రీ మదడ్డాడ అదిలక్ష్మి నారాయణదాసుగారిని ఏటికి విజయరామ గాన పాఠశాలను నెలకొల్పి వారిని ప్రథమ ప్రిన్సిపాలుగా నియమించి అనాథలను, సంగీతాభిలాషగలవారికి ఉచితలోన సదుపాయములు కల్పించి విద్యార్థులుగా చేర్చేశారు. అదే పాఠశాల కళాశాలగా స్థాయి సంతరించుకొంది.

అభినవభోజుడుగా ఆనందగజపతిరాజు పేరు సంపాయించుకున్నారు. సంగీత సాహిత్య కళాపోషకులు, మర్యాదులు, మాన్యాలు దర్శం చేసిన దాతృత్వం గల వాడు.

సంగీత కళాశాల ప్రథమ ప్రిన్సిపాలు శ్రీ మదడ్డాడ అదిలక్ష్మి నారాయణదాసు ఆ తదుపరి శ్రీ ద్వారం వేంకటస్వామి నాయుడు, శ్రీ దొక్కా శ్రీరామమూర్తి, శ్రీ ద్వారం నరసింగరావు, శ్రీ ద్వారం భావనారాయణరావు వీరి నేతృత్వంలో కళాశాల మూడు పూవులు ఆడు కాయలుగా భాసిల్లింది.

జమీందారీ శుద్ధం అమలు తదుపరి సంస్కృత కళాశాలతోబాటు సంగీత కళాశాలనుకూడ ఎటువంటి పారితోషికం కోరకుండా స్వచ్ఛందంగా 1949లో ప్రభుత్వ పరం చేశారు. పార్లమెంటు సభ్యులు శ్రీ పి. వి. జి. రాజు.

సంస్థ మహోన్నత సాంప్రదాయాలను, విద్యాప్రమాణాలను రక్షిస్తూ బోధనాపద్ధతులలోను, నిర్వహణలోను అధునాతనమైన సంతరింపజేశారు ప్రిన్సిపాళ్ళుగా పని చేసిన వారు.

శ్రీ ద్వారం భావనారాయణరావు ఐదేళ్ల తరువాత కళాశాలకు గ్రహణం పట్టిందన వచ్చు. సరైన ప్రిన్సిపాల్ను రానందున ఇదే కళాశాలలో నృత్యవిభాగంలో పని చేస్తున్న సీనియర్ అధ్యాపకురాలిని శ్రీమతి వి. అప్పలరాజును ఇన్చార్జి ప్రిన్సిపాలుగా నియమించారు. వీరికి ప్రిన్సిపాలు చేసే విద్యార్హతలు లేకపోయినా కాలాన్నిబట్టి వర్తమానంలో నియమించేరు.

ఆ తరువాత శ్రీ నేదునూరి కృష్ణమూర్తి. తరువాత శ్రీరంగం గోపాలకృష్ణను నియమించేరు. వీరు ఈ కళాశాల పూర్వ విద్యార్థులగాన వీరు కాలక్రమేణ అభివృద్ధికి పాటుపడుతూరనుకున్నారు. కాని ఎవరికి వారే ప్రయత్నించుకొని వెళ్ళిపోయేరు.

ఇదే కళాశాలలో శ్రీ ఘంటశాల వేంకటేశ్వరరావు, శ్రీ ఎస్. రాజేశ్వరరావు, శ్రీమతి ఏ. సుశీల సంగీతం నేర్చుకొని కళాశాల పేరు ప్రతిష్ఠలు కాపాడేరు. ఇటీవలి కాలంలో ఈ కళాశాలలో సంగీతం నేర్చుకున్నవారు ఏ ఒక్కరూ రాణించలేదు సంవత్సరానికి కళాశాల క్రింద సుమారు 8 లక్షలు జీత భత్యాలకు ఖర్చవుతోంది. అధ్యాపకులు పదవులు కొన్ని ఖాళీగానే వున్నాయి. రోజు రోజుకు కళాశాల స్థాయి దిగజారిపోతోంది

శ్రీ ద్వారం దుర్గాప్రసాద్ యిప్పుడు ప్రిన్సిపాలుగా నియమితులయారు. ద్వారం ప్రిన్సిపాల్సులో వీరు నాలుగవవారు. వీరు విజయనగరం వాస్తవ్యులు, పెదతండ్రుల వరసే వైలిన్ వాద్యంలో మంచిపేరు సంపాయించుకున్న దుర్గాప్రసాద్ పదవీకాలంలో ఈ కళాశాల వెనుకటివైభవం సంతరించుకుంటుందని అందరూ భావిస్తున్నారు. శ్రీ దుర్గాప్రసాద్ పెదతండ్రి శ్రీ వేంకటస్వామినాయుడు. తండ్రి శ్రీ నరసింగరావు, అన్నగారైన శ్రీ భావనారాయణరావు అనుగు తాదల్లో నడచి కళాశాలకు మంచిపేరు ప్రఖ్యాతులు తెచ్చి, త్వరలో ఈ కళాశాల దక్షిణాది రాష్ట్రాలలో ఉత్తమ కళాశాలగా అందరూ గుర్తించేటట్లు చేయగలరని అందరూ భావిస్తున్నారు.

-శ్రీనివాసుల శ్రీరామమూర్తి

ఒంగోలు జాతి పశుసంతతికి రక్షణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, ఫిబ్రవరి 7: మనదేశం పశు సంపదకు ప్రసిద్ధికెక్కినది. వీటిలో ఒంగోలు జాతి పశువులు ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవి.

అయితే ఒంగోలు జాతి ఆబోతుల సంఖ్య రాను రాను బాగా తగ్గిపోతున్నది. వీటి విలువ పెరుగుతున్నకొలదీ. సంఖ్య తరిగిపోవడం విచారకర పరిణామం. ఒంగోలు జాతి ఆబోతులను విదేశీయులు వచ్చి అధికరేట్లు ఇచ్చి కొనుగోలు చేసి తమ దేశాలకు తీసుకుపోతున్నారు. ఆ దేశాలలో ఈ జాతి పశు సంతతిని వృద్ధి చేసుకుంటున్నారు, ఒంగోలు జాతి పశువులకు గిరాకిని పసిగట్టిన విదేశీయులు, మన దేశానికి వచ్చి ఈ జాతి ఆబోతులను కొని, తమదేశాలకు తీసుకువెళ్ళి ఎన్నో రెట్ల వెలకు విక్రయిస్తూ కోట్లాది డాలర్లు గడిస్తున్నారు. మన రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమైన ఒంగోలు జాతి పశుసంతతి, కొందరు విదేశీయులు కుబేరులు కావడానికి సాధనంగా ఉపయోగపడుతోందని విదితమవుతోంది.

ఇటీవలి కాలంలో ఈ జాతి పశువుల వీర్యాన్ని విదేశాలకు ఎగుమతి చేయడం ప్రారంభమైంది. పశుసంతతిని, నిలుపుకోడానికి ఈ పద్ధతి కొంతవరకుతోడ్పడుతుంది అయినప్పటికి ఎక్కువడబ్బు ఒకేసారి చేతికి వస్తున్న కారణంగా అనేకమంది తమ పశువులను విదేశములకు అమ్మి వేయడం జరుగుతోంది.

ఈ పరిస్థితివల్ల ఆందోళన తెలుపుతూ ఒంగోలులో ఒంగోలు జాతి పశువులను పెంచుతున్న ఒక రైతు శ్రీ పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఇలా అన్నారు:

"పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ జాతి పశు సంతతి రెండేళ్ళలో నశించిపోయే ప్రమాదంవుంది. దీనిరక్షణకు ప్రభుత్వమే ముందుకు వచ్చి గట్టిచర్యలు తీసుకోవాలి."

ఒంగోలు జాతి ఆబోతుల వ్యాపారాన్ని తాను 1954నుంచి కొనసాగిస్తున్నానని, 1954వ సంవత్సరంలో 14 ఆబోతులను విక్రయించానని ఆ రోజుల్లో ఒక్కొక్క దానిరేటు రు. 1600 నుంచి రు. 2200వరకు వుండేదని నాలుగైదేళ్ళక్రితంనుంచి విదేశీయులు ఇక్కడకు రావడం, పశువులను కొనుగోలు చేయడం ప్రారంభించారని, అమెరికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలవారు ఈ జాతి పశువుల పట్ల ఎక్కువ మక్కువ చూపుతున్నారని ఆయన తెలియజేశారు. తనవద్ద ప్రస్తుతం ఉన్న విదేశీయులు కొనగోలు చేసి తరలించుకు పోయారని ఆయన చెప్పారు. ఒంగోలు జాతి ఆవులలో గ్రేడ్మైనవి 10 రీటర్లు, సాధారణమైనవి 14 రీటర్లు పాలు ఇస్తాయన్నారు గ్రేడ్మైనవైతే రెండు రు. 6 వేల వరకు వుంటుందన్నారు.

ఇక ఈ ఆబోతుల వీర్యాన్ని విదేశీయులు కొని లేబరేటరీలో గుడ్డ కట్టించజేసి తీసుకుపోతున్నారు. ఈ వీర్యం 24 సంవత్సరాల పాటైనా చెడిపోకుండా భద్రపరచే ఎర్పాట్లు కలవని తెలిపారు.

ఈ ఎర్ల దాణాకు, పోషణకు ఒక్కొక్కదానికి రోజుకు పాతిక రూపాయలకు తక్కువ కాకుండా ఖర్చు అవుతుందని, ఈ పశువులను అమ్ముకోడానికి, పోషణ భారం పెరగడం ప్రధాన కారణమని శ్రీ వెంకటేశ్వర్లు చెప్పారు. ఈజాతి సంపద అభివృద్ధికి ప్రభుత్వ సహాయం సరిగా అందడంలేదన్నారు.

విపరీతమైన ఒంగోలుజాతి ఆబోతుకు వుండవలసిన లక్షణాలను ఆయన వివరించారు.

ఒంగోలుజాతి పశుసంతతి అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అవసరమని, ఉచిత వైద్య సదుపాయంవుండాలని. ఏటాసంతతి ఎర్పాటుచేస్తే రైతులు వీటివల్ల అనుకూలత చూపుతారని. నాణ్యమైన వాటికి ఏటా బహుమతులు కూడా ఇవ్వాలని. ఆబోతుల వీర్యం ఎగుమతులకు తగిన ప్రోత్సాహం వుండాలని శ్రీ వెంకటేశ్వర్లు సూచించారు. అందుచేత ప్రభుత్వము ఒంగోలు జాతి పశు సంతతిపై సమగ్రమైన సర్వే జరిపి, ఈ జాతి అంతరించకుండా తగిన చర్యలు తీసుకోగలదని ఆశించవచ్చు.

ఒంగోలులో శ్రీ వెంకటేశ్వర్లు పెంచుతున్న ఒంగోలు జాతి ఆబోతు

ఎన్టీఆర్ విజయానికి తె. దే గ్రామ కమిటీలు

పామర్రు, ఫిబ్రవరి 7: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. టి. రామారావు గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తారనే వార్త ఈ ప్రాంతం తెలుగుదేశం పార్టీ నాయకుల్లో హర్షాతిరేకాలను కలిగించింది.

అంతేకాక ప్రతి గ్రామంలోను ఎన్నికల కోసం ఒక్కొక్క కమిటీనేసి అధిక మెజారిటీతో శ్రీ రామారావును గెలిపించేలా దుకు అప్పుడే తీవ్రమయిన సన్నాహాలు జరుగుతున్నాయి.

పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు యీ ప్రాంతంలో ఎక్కువమంది కాంగ్రెసుకు కట్టివ్వడంతో మళ్ళీ ప్రజాభిమానం చూరగొని ఓటర్లను తమదారిని మళ్ళించుకొనేందుకుగాను తెలుగుదేశం నాయకులు కాంగ్రెసు నాయకులను కొందరిని తమ పార్టీపైపు మళ్ళించుకొనేందుకు ముఖ్యంగా గ్రామీణస్థాయినాయకులు ఆలోచిస్తున్నారు ఈవిధమైన ప్రయత్నాలు కాంగ్రెసు(ఐ)ను తప్పకుండా దెబ్బతీస్తాయని రాజకీయ నాయకులు భావిస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ తరపున శ్రీ రామారావుకు ప్రచారంచేసేందుకు జాతీయస్థాయి నాయకులను గుడివాడ, పామర్రులకు తీసుకొని వచ్చారనికూడా అప్పుడే ప్రయత్నాలు సాగుతున్నాయి.

గుడివాడ స్థానం ముఖ్యంగా శ్రీ రామారావును పెద్ద మెజారిటీతో గెలిపించడం తెలుగుదేశం కార్యకర్తలు ప్రతిష్టాకరమైన విషయంగా భావిస్తున్నారు. (క)

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్

(గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంటర్ప్రైజెస్)
విశాఖపట్నం జింక్ స్మెల్టర్ (P. O.) విశాఖపట్నం-530016

NIT No. 244(43)/VZS/85 dt. 28.1.1985

టెండరు నోటీసు

ఈ దిగువ తెలియపర్చిన పనులకు సి.డబ్ల్యు.డి., సి.పి.డబ్ల్యు.డి., ఎం. ఇ. ఎస్. లేదా యిండ్ల పబ్లిక్ రంగములకు చెందిన, తగిన తరగతులలో రిజిష్టరైయున్న ప్రసిద్ధ మరియు అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి సీల్డు పర్సంటేజీ/బిడ్డింగ్ రేటు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	సుమారు అంచనా విలువ	ధరావతు సొమ్ము	టెండరు వెల	పూర్తి చేయు కాలం	టెండరు తెరచు తేదీ
		రూ.	రూ.	రూ.		
1.	రైల్వే ట్రాకు మెయింటెనెన్స్ కొరకు టర్మ్ కాంట్రాక్టు	50000	1000	10	8 నెలలు	16-2-85
2.	హార్టికల్చరల్ మెయింటెనెన్స్ కొరకు టర్మ్ కాంట్రాక్టు	50000	1000	10	6 నెలలు	16-2-85
3.	టౌన్షిప్స్ మెయింటెనెన్స్ కొరకు టర్మ్ కాంట్రాక్టు	50000	1000	10	8 నెలలు	16-2-85
4	స్ట్రక్చరల్ఫాబ్రికేషన్ అండ్ రిపేరుపనులకు టర్మ్ కాంట్రాక్టు	50000	1000	10	8 నెలలు	16-2-85
5	మిసలేనియస్ వుడ్ వర్క్సుకు టర్మ్ కాంట్రాక్టు	50000	1000	10	8 నెలలు	16-2-85
6.	ప్లాంట్ ప్రాంతంలో నీల్టు మరియు జంగిల్ క్లియరెన్సుకు టర్మ్ కాంట్రాక్టు	50000	1000	10	12 నెలలు	16-2-85

టెండరు షెడ్యూలు తేది 9-2-85 నుండి 15-2-85 వరకు విక్రయించబడును. టెండర్లు తేది 16-2-85 సా. 3-00 గంటల వరకు స్వీకరించి, అదే రోజు సా. 3-15 గంటలకు తెరవబడును.

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ వద్ద రిజిష్టరు చేసుకొనని కంట్రాక్టర్లు వారు రిజిష్టరైయున్న ప్రభుత్వ ఎజెన్సీలు / పబ్లిక్రంగ సంస్థల నుండి ఎన్లిస్టుమెంట్ సర్టిఫికేట్సు దాఖలుచేసికొనవలెను. ఇన్కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్సు, గడచిన రెండుయేండ్లలో వారు నిర్వహించిన పనుల వివరములు, అయా ఆఫీసు ఇన్చార్జి ఆఫీసర్ల అడ్రసులు కూడా జతపరచవలెను.

దరావతు సొమ్మును చీఫ్ మేనేజర్ (ఫైనాన్స్), హిందుస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం వారి పేర్న డ్రా చేయబడిన డిమాండు డ్రాప్టును నిర్ణీత టెండరు డాక్యుమెంటును జతపరచవలెను. టెండరు షెడ్యూళ్ళను నగదుగా చెల్లించి, స్వయంగా గాని, మనిఆర్డరు రూపంలో చెల్లించి పోస్టు మూలముగానూ అకౌంట్స్ డిపార్టుమెంట్, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం వారినుంచి కొనుగోలు చేయవచ్చును. టెండరు షెడ్యూళ్ళను ఏ పని రోజునయినానూ ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 1-00 గంటల నుండి సా. 3-00 గంటల వరకు కొనుగోలు చేయవచ్చును.

సీనియర్ సివిల్ ఇంజినీర్

చిత్రసమీక్ష

శ్రీకట్న లీలలు

ప్రపంచంలో పెట్టుబడిలేని "వ్యాపారం" వరకట్నం. దీనివల్ల ఎక్కువగా పరిగిపోతున్నది సుశిక్షితగిత కుటుంబాల వారే, అయితే అటు సంపన్న కుటుంబాలనూ, ఇటు విదుపేద కుటుంబాలను కూడా ఈ వరకట్నం ఇక్కట్లపాలు చేస్తోంది. ప్రముఖ రచయితలు పరుచూరి బ్రదర్స్ సమాజాన్ని కలచివేస్తున్న ఈ కట్నం సమస్యను యితివృత్తంగా తీసుకుని "శ్రీకట్న లీలలు" చిత్రాన్ని రూపొందించారు. ప్రముఖనిర్మాత డి. రామానాయుడు సురేష్ ప్రొడక్షన్స్ పతాకంక్రింద ఈ చిత్రాన్ని నిర్మించారు.

నీలకంఠం వడ్డీవ్యాపారి. అతని పెద్ద కూతురు పెండ్లికి అల్లుడివారింటికి వెళ్ళి ఎక్కువ కట్నం తెచ్చుకనే అహంతో వ్యవహరిస్తూ భర్తను చిన్నచూపు చూస్తూ వుంటుంది. చిన్నకూతురు జ్యోతి కళాశాల విద్యార్థిని. అనర్హవాది. నీలకంఠం మూలంగా రామయ్య అనే రైతు కూతురు పెళ్ళి పీటలమీద ఆగిపోవడం, పెండ్లి కూతురు అవమానం భరించ లేక ఆత్మహుతి చేసుకోవడం జరుగుతుంది నీలకంఠం దావమరిది పీకాపతి తన అల్లుడికి కడుపు యిస్తులేడ. మన్కా కొట్టడానికి ఎత్తులు వేస్తూవుంటాడు తాను కులాంతర వివాహం చేసుకొంటాడు. వరకట్నం దురాచారాన్ని నిర్మూలిస్తానని జ్యోతి కళాశాలలో శపథం చేస్తుంది. సాంఘికపరాయి అనే విద్యార్థి అమెను సవాలు చేస్తాడు నీలకంఠం ఆక్రమాల మూలంగా పామర సర్వయ్య కూతురు పెండ్లికూడా ఆగిపోతుంది. యిపుడు తెలుసుకున్న జ్యోతి వరకట్నంపేరిట ఆక్రమాలు చేసేవారికి బుద్ధి చెప్పాలని నిశ్చయించుకొని సాంఘిక శివరావు నాయం కోదుకుంది.

జ్యోతిగా తులసి చక్కటి నటన ప్రదర్శించింది. చంద్రమోహన్, మురళీ ప్రసాద్, గొల్లపూడి రాళ్ళపల్లి, పి ఎల్ నారాయణ, పరుచూరి వెంకటేశ్వరరావు పరుచూరి గోపాలకృష్ణ, రాజా, రాజేష్, జ్యోతి, సంగీత, నిర్మల, నగేష్, కొత్త శాస్త్రి అహల్య ఇతర ముఖ్య పాత్రలను పోషించారు.

దర్శకులు పరుచూరి బ్రదర్స్ కొన్ని సన్నివేశాలను హృదయాలను హత్తుకుపోయే విధంగా చిత్రీకరించారు. అదే విధంగా మంచి హాస్యపు సన్నివేశాలను కూడా పొందుపరిచారు. చక్రవర్తి బాణీలు కూర్చిన పాటలలో "మందారపూవు" "ఇది నిన్నటి నిజాలకు సమాధానాలు" వంటివి శ్రావ్యంగావున్నాయి. సుందరం కెమెరాను నిర్వహించారు. మాటలు, కథ పరుచూరి బ్రదర్స్ సమకూర్చారు.

సాంఘిక సమస్యలలో ఒక ముఖ్యమయిన సమస్యను ప్రతిబింబిస్తున్న "శ్రీకట్న లీలలు" చిత్రాన్ని నవయుగ వారు ఆంధ్రలో పంపిణీ చేశారు.

— వి

జాతీయ యోగ పోటీలకు శ్రీ రాధాకృష్ణమూర్తి

పామర్రు ఫిబ్రవరి 7: కృష్ణాజిల్లా యోగ అసోసియేషన్ అడ్హాక్ కమిటీ అధ్యక్షులు డా॥ వి. వి. అప్పారావు తమ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దావులూరి రాధాకృష్ణమూర్తి ఏప్రిల్నెల కేరళలో జరుగబోయే నాలుగవ జాతీయ చాంపియన్ యోగాసనాల పోటీలో పాల్గొనబోతున్నట్లు తెలియ చేశారు.

రాజమండ్రి గౌతమీ వ్యాయామశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీ రాధాకృష్ణమూర్తి ఎంపిక అయినట్లు కూడా తెలియచేశారు.

శ్రీ రాధాకృష్ణమూర్తి మరి ఇద్దరు, పామర్రు శ్రీ రామకృష్ణ సేవాసమితి వారు రాజమండ్రిలో క్రింటట నెలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో నెగ్గటం జరిగింది.

శ్రీ రాధాకృష్ణమూర్తి గత 6 సంవత్సరాల నుండి యోగవిద్యను ప్రచారం చేస్తున్నారు.

ఎం.కాం., చదువును పిడిచిరన్యాకుమారి వివేకానంద కేంద్రంలో మొదటి డ్యాబ్ లో శిక్షణ పొందినవారు

తమ భిన్నిజ్యాబ్ కార్యక్రమాలను గూర్చి తెలియచేస్తూ యువకులకు యోగ విద్యను నేర్పే దుకు పామర్రులో ఒక ఆశ్రమాన్ని నెలకొల్పుతామన్నారు. [క]

తూర్పుగోదావరిలో షె.కు. సహకార సంఘం కృషి

కాకినాడ, ఫిబ్రవరి 7: తూర్పుగోదావరి జిల్లా షెడ్యూల్డుకులాల సహకార సంఘంద్వారా 55997 కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. వీరికోసం 1054 జతల రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఇందులో 257 జతల రూపాయలు మార్జినల్ మనీగా విడుదల చేశారు.

ఈ సంఘం 1974-75లో ప్రారంభమైనప్పటినుండి షెడ్యూల్డు కులాలవారి కోసం ఎంతో కృషి చేసింది. (క)

తెనాలి పోటీలలో ఉత్తమ నాటిక 'అనగనగా ఒక రాజు'

తెనాలి, ఫిబ్రవరి 7: పట్టణ రంగస్థల కళాకారుల సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ వన్నపనేని వెంకట్రావు మెమోరియల్ నాటక కళా పరిషత్ చతుర్థ కళోత్సవాలు జనవరి 28 నుండి 30 వరకు జరిగాయి. అందులో బహుమతులను పొందిన నాటకాల వివరాలు

ఉత్తమ ప్రదర్శన: అర్కెప్రొడక్షన్స్ విశాఖ వారి "అనగనగా ఒక రాజు" ద్వితీయ: స్పందన ఆర్టు థియేటర్స్ హైదరాబాద్ వారి "పెద్ద బాలశిక్ష" ఉత్తమ చిరస్థ కళాతరంగిణి విశాఖ వారి "ఎవ్వనిచే జనించు" రచయిత శ్రీ దివాకరబాబు, ఉత్తమ దర్శకత్వం: స్పందన ఆర్టు థియేటర్స్ హైదరాబాద్ వారి "పెద్ద బాలశిక్ష" దర్శకుడు శ్రీ ఎం. వి. ప్రసాద్, ఉత్తమ నటుడు: జనశ్రేణి విజయవాడ "ఆదాలత్"లో చిరంజీవి పాత్రధారి శ్రీహృదయరాజు, ఉత్తమ నటి: పేకర్ కల్చరల్ అసోసియేషన్ శ్రీరామ్నగర్ వారి "తేనెటీగలు పగబడతాయి"లో పీకాలు పాత్రధారిణి శ్రీమతి కె.విజయలక్ష్మి. ఉత్తమక్యారెక్టర్ యూక్టర్: అర్.కె. ప్రొడక్షన్స్ విశాఖవారి "అనగనగా ఒకరాజు"లో రాజు పాత్రధారి శ్రీ కె. మందులు. ఉత్తమ హాస్య నటుడు: పైన్ ఆర్టు దావల్లవారి "అనమర్థుని దైరి"లో పరమానందం పాత్రధారి శ్రీ వి.వి. రావు. ఉత్తమ విలన్: కళాతరంగిణి విశాఖవారి "ఎవ్వనిచే జనించు"లో పూజారి పాత్రధారి శ్రీ దవళ సత్యారావు. ద్వితీయ నటుడు: కళా తరంగిణి విశాఖవారి "ఎవ్వనిచే జనించు"లో ఎల్లమంద పాత్రధారి శ్రీ కె.జి అర్. గాంధీ. ద్వితీయ నటి: గుంటూరు కళాసమితి దవళేశ్వరం వారి "నలభయియార్లో సమరం"లో శాంతి పాత్ర ధారిణి శ్రీమతి ఉమ. ఉత్తమ రంగాలంకరణ: పేకర్ కల్చరల్ అసోసియేషన్ శ్రీరామ్నగర్ వారి "తేనెటీగలు పగబడతాయి". ఉత్తమ ఆహార్యం: కళాతరంగిణి విశాఖవారి "ఎవ్వనిచే జనించు" శ్రీ ప్రకాష్. ఉత్తమ సంగీతం: తరంగిణి అర్టు హైదరాబాదువారి "ఢిల్లీపట్నం చూడరాబాబు". కన్సోలేషన్స్ "తేనెటీగలు పగబడతాయి"లో అడియ్య పాత్రధారి శ్రీ కె. శాస్త్రిరావు "ఢిల్లీపట్నం చూడరాబాబు"లో బ్రిటీష్ ఆఫీసర్ పాత్రధారి శ్రీ ఎ. రామమోహన్రావు, "నలభయియార్లో సమరం"లో నిముషంలో వన్నె పాత్రధారి బేబిరాణి బహుమతులు పొందారు.

ఆదివారోజున జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో శ్రీ కన్నెగంటి మధుసూదనం పలుకగా, శ్రీ వి. హెచ్. సుబ్బారావు వందన సమర్పణ చేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీ దేవి కృష్ణారావు పరిశాల పత్రం చదువగా, శ్రీ యస్. గోవర్ధనరావు (బ్రేక్ ఇనస్పెక్టరు-తెనాలి) బహుమతి ప్రదానం చేశారు. పైబోటీలకు శ్రీయుతులు రావుల శాస్త్రారావు, మైత్రేయ, సి.హెచ్. వి. నాగభూషణరావులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించగా, శ్రీ రాజా జాతయ్య నాటికల ఎంపిక పరిశీలనాధికారిగా వ్యవహరించారు. (క)

అత్తిలిలో వేదమంత్ర ప్రతిధ్వనుల మధ్య సత్యరథం

అత్తిలి, ఫిబ్రవరి 7: స్థానిక విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణస్వామి సత్యరథం ఇక్కడికి వచ్చిన సందర్భంగా శ్రీ వంగా మాధవయ్య దంపతులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీ కరెళ్ళ సూర్యారావు దంపతులు ధ్వజ ప్రతిష్ట చేయగా. చేకలపీటన్న దంపతులు స్వామివారి ధ్వారాలు తెరిచారు. శ్రీ యర్లపల్లి చొరకయ్య దంపతులు సూతన వస్త్రాలతో స్వామిని సత్కరించారు. వేలాది భక్తులు విచ్చేసిన ఈ కార్యక్రమంలో శ్రీ మంతెన బలరామరాజు లక్ష్మీపూజ చేశారు.

విభిన్న మతస్థులకు సంబంధించిన అతు వందలమంది దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేసుకున్నారు. సాయంకాలం సుమారు వెయ్యిమంది మహిళలు కుంకుమ పూజ చేశారు. దర్శనవిధికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చెన్నుఅప్పారావు అధ్యక్షత వహించారు, ప్రముఖ పండితులు శ్రీ నేతుమాధవస్వామి. శ్రీప్రయాగ సుబ్రహ్మణ్యం, బహు చల్లపి జగన్నాథం శ్రీ తోట్టల సుబ్రహ్మణ్యశాస్త్రితదితరులు ప్రసంగించారు. స్థానిక పరిషత్ అధ్యక్షులు శ్రీ బాడిమేటి రామకృష్ణ స్వాగతం చెప్పగా రాష్ట్ర దర్శకర్తల సంయోజకులు శ్రీ పెమ్మరాజు దానిరాజు వందన సమర్పణ గావించారు.

క్రైస్తవ, హిందూ, ముస్లిం, హరిజనులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక వర్తక సంఘం, సత్యనేవాసమితి. వైద్యమండలి, ముఖ్యంగా డిగ్రీ కళాశాల జాతీయ సేవాదళ వాలంటీర్లు సవతాయువ జన సంఘం వారు ఎంతో సేవచేసి పలువురి మన్ననలు పొందారు. డిగ్రీ కళాశాల అవరణలో ఈ కార్యక్రమం కన్నుల పండుగా జరిగింది. సుమారు 15వేల మంది భక్తులు స్వామిని సంద

రాష్ట్రీయ సంజయ్ మంచ్ అభ్యర్థుల తొలి జాబితా

హైదరాబాదు, ఫిబ్రవరి 7:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ సంజయ్ మంచ్ అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరామ్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే క్రింది వారితో తమ పార్టి అభ్యర్థుల తొలి జాబితాను నేడు విడుదల చేశాడు.

హైదరాబాద్ సిటి

సికింద్రాబాద్ : కె. జగన్ మోహన్ రావు (బి. సి.)

సికింద్రాబాద్ (కంటోన్మెంట్-రి) వి. అనంద్ (ఎస్. సి.)

బార్సినార్ : కిశోరీలాల్ సోని

మహారాజ్‌గంజ్ : డి. శంకర్

రంగారెడ్డి జిల్లా

మెడ్చెల్ : ఎస్, దర్మారెడ్డి

నల్గొండ జిల్లా

సూర్యాపేట(రి) : మైకేల్ (ఎస్.సి.)

వరంగల జిల్లా

జనగామ : కె. మోహనరెడ్డి

మహబూబాద్ : శ్రీమతి దామోతరంగిని బాయ్ (ఎస్.టి.)

కరీంనగర్ జిల్లా

ఇందుర్తి : ఎస్. మల్లేష్ (బి.సి.)

బుగ్గారం : వి. రాజేశ్వరరావు

జగిత్యాల : జి.ప్రకాశరావు

కరీంనగర్ : అన్వర్ ఆలం

నిజామాబాద్‌జిల్లా

బిచ్‌కుల్ : ఎ.ఎన్. పోశెట్టి (బి.సి.)

అర్మూడు : టి. అశోక్‌రెడ్డి

ఆదిలాబాద్‌జిల్లా

బోథ్ : తుమారామ్‌సోనేరావు (ఎస్.టి.)

నిర్మల్ : ఎ. భీమ్‌రెడ్డి (మాజీడిప్యూటి స్పీకర్)

మహాబూబ్‌నగర్ జిల్లా

మహబూబ్‌నగర్ : కె. మాధవ్‌రెడ్డి

మక్తల్ : వి. చంద్రకాంత్

మెదక్ జిల్లా

నర్సాపూర్ : కైలాస గౌరీ శంకర్

కడపజిల్లా

కడప : సయ్యద్ హుస్సేన్‌మహమూద్

గుంటూరుజిల్లా :-

మాచెర్ల : చప్పిడి వెంకటేశ్వర్లు

బెల్లంకొండ : గుమ్మడి శివప్రసాద్

రాష్ట్రీయ సంజయ్‌మంచ్ అభ్యర్థులు "ఫ్రీ" ఎన్నికల చిహ్నంతో పోటీ చేస్తున్నారని శ్రీ వెంకట్‌రామ్‌రెడ్డి తమ ప్రకటనలో తెలియచేశారు.

కర్ణాటకలో 57 కొత్త ముఖాలు

బెంగుళూరు, ఫిబ్రవరి 7:

కర్ణాటక శాసనసభకు ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. పాటిల్ గతరాత్రి విడుదల చేశారు. తమ అభ్యర్థులలో 57 మంది ఎన్నికలకు పూర్తిగా కొత్తవారని ఆయన అన్నాడు.

ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చినవెంటనే అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన శ్రీ పాటిల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీఆర్. గుండూరావుకు పార్టీ టికెట్టు లభించక పోవడంపై వ్యాఖ్యానించటానికి నిరాకరించాడు.

"పార్టీ అధిష్టానవర్గం బరాడు చేసిన జాబితా యిది. అంతకు మించి నేను ఏమి చెప్పలేను" అని ఆయన అన్నాడు. అయితే అభ్యర్థిత్వం ఆశించిన వారిలో శ్రీ గుండూరావు కూడ వున్నారని ఆయన అన్నాడు.

అభ్యర్థుల జాబితా ఏకగ్రీవంగా బరాడు చేయబడిందని, రద్దయిన శాసన సభలోని 83 మంది పార్టీ సభ్యులలో 62 మందికి తిరిగి టిక్కెట్టు యివ్వబడిందని ఆయన అన్నాడు.

గుత్తి తాలూకా తెలుగు యువత అధ్యక్షుని రాజీనామా

గుత్తి, ఫిబ్రవరి 7:

అసెంబ్లీ ఎన్నికలలో యువకులకు విద్యావంతులకు సచ్చీలురకు టిక్కెట్లు యిస్తామని ప్రకటించి చివరకు యువకులను పార్టీలో మొదటినుంచి పనిచేసిన వారిని నిరాదరణ చేసినందుకు నిరసనగా తాను పదవికి రాజీనామా చేసినట్టు గుత్తి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మిరెడ్డి చెప్పాడు. తన రాజీనామాలేఖను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ రామారావుకు పంపినట్టు ఆయన చెప్పాడు.

ఆదర్శాలు వల్లిస్తూ యువకులలో స్ఫూర్తి రేకెత్తించిన శ్రీ రామారావు మాజీ శాసన సభ్యులకు టిక్కెట్లు యివ్వడాన్ని శ్రీ లక్ష్మిరెడ్డి నిరసించారు. యువకులలో నీతి నిజాయితీ లున్నవాడు ఒక్కరయినా పార్టీ అధ్యక్షునికి కనిపించలేదా అని ప్రశ్నించాడు. మాజీ శాసన సభ్యులకే టిక్కెట్లు యివ్వాలని నిర్ణయించుకున్నప్పుడు యువకులకు ఆశలు రగిల్చిస్తూ పత్రికా ప్రకటనలు యివ్వడమెందుకని ఆయన నిగ్గదీశాడు.

గుత్తి అసెంబ్లీ నియోజక వర్గానికి తాను ఇండిపెండెంటుగా నామినేషన్ వేయగలనని శ్రీ లక్ష్మిరెడ్డి ప్రకటించాడు. (కం)

సూర్యాపేట తె. దే. అభ్యర్థిపై స్థానికుల అసంతృప్తి: ముఖ్యమంత్రిసభలో నల్లబెడ్జిలు

సూర్యాపేట, ఫిబ్రవరి 7

నల్లగొండ నియోజకవర్గం నుండి తెలుగుదేశంపార్టీ అభిమాన శ్రీ నందిమూరి తారకరామారావు నామినేషన్ దాఖలు చేసిన మూడుగంటలు ఆలస్యంగా సూర్యాపేటకు చేరుకున్నాడు. అయినా ఎండకుఓర్చుకొని సుమారు 25వేలమంది హాజరైనారు. ఒక వైపు శ్రీ రామారావుకు తెలుగుదేశంపార్టీ వారు స్వాగతం పలికినా టిక్కెట్ కొరకు ప్రయత్నించి విఫలులైన వారిలో కొందరు తమ మనుషులతో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ ఎన్టిఆర్ జిందాబాద్ సూర్యాపేట సీటుకు పోటీచేసే అభ్యర్థి శ్రీ దైదా సుందరయ్య ముర్దాబాద్ అంటూ మిన్ను మ్రోగే నినాదాలు చేశారు. శ్రీ రామారావు మాట్లాడేది జనానికి సరిగ్గా వినపడకుండా తెలుగుదేశంలోని అసమ్మతివాదులు గోల చేశారు.

శ్రీ రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ధనవంతుల జేబుల్లో నుంచి పుట్టలేదని, పీడిత కార్మిక కర్షక, వర్గాల కన్నుళ్ళల్లో పుట్టిందనీ, పీడితజనసముద్ధరణే తెలుగుదేశం పార్టీ అని అన్నాడు. కాంగ్రెస్‌తో పూడుకు పోయిన 35ఏండ్ల పాలనలోను అంతంచేసి నవ సమాజ నిర్మాణం కోసం వెలిసిన పార్టీయే తెలుగుదేశంపార్టీ కాని ఏ ఒక్కరి స్వార్థంకోసం స్థాపించింది కాదన్నాడు. రాజకీయ పిరాయింపులను రూపుమాపుటకు కొరకే అసెంబ్లీని రద్దు చేశానని చెప్పాడు.

తాను పేదలకు సహాయ పడాలని కొన్ని నిర్మాణాత్మకమైన నిర్ణయాలను తీసుకొని అమలు పడుతున్నానని ఆయన ఆయన చెప్పాడు. ప్రతిఒక్కడు తమ పిల్లలకు చదువు చెప్పించుకోవలనే ఉద్దేశ్యంతో పేదపిల్లలకు ఉచితపుస్తకాలు సౌకర్యం కల్పించానని, అదువేల రూపాయిల ఆదాయం తక్కువ వారికి కిలో రెండు రూపాయల పథకం ఏర్పాటు చేశామనీ, ఆర్థికంగా వెనుకబడి అర్ధ నగ్నంగా ఆడ పడుచులకు చౌకగా జనతా చీరలు, దోవతుల పథకం అమలు పెట్టామని, పేద వ్యవసాయ కార్మికులకు వృద్ధాప్య పింఛను పథకరాంద్రకు పింఛను ఇచ్చే పథకం అమలు చేశామని చెప్పాడు. యువకులకు ప్రోత్సహించాలని తంపులోనే నూటయాభై మంది క్రొత్త వారికి టిక్కెట్లు ఇచ్చామని చెప్పాడు. శ్రీ రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు సమానమేనని అందు వల్ల మూడు ప్రాంతాలనుండి పోటీ చేస్తున్నందుకు ప్రభుత్వంలో నిస్పృహ కనిపిస్తున్నదని పాత్రికేయులు విలేఖరులు శ్రీలంకనుండి పంపుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

శ్రీలంక ఉత్తర, తూర్పు ప్రాంతాలలో బాంబు దాడులు, హత్యలు, అరెస్టులు కొనసాగుతున్నాయనీ, ఇవి పెరిగిపోతాయేమోననే భయం ప్రభుత్వ వర్గాలలో కనిపిస్తున్నదనీ న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది.

శ్రీలంక- భారత ప్రభుత్వాలు తమ చేచిక్కిన ఒండోడులు దేశీయులను గత వారం విడుదల చేయటంతో ఉభయదేశాల మధ్య తలఎత్తిన ఉద్రిక్తత కొంత సడలించిందనీ, అయితే శ్రీలంక అంతరంగిక సమస్య పరిష్కారమయ్యే ఆశమాత్రం కనిపించటంలేదని ఈ పత్రిక వెల్లడించింది.

రాజస్థాన్‌లో 11మంది మంత్రులకు ఇం.కాం. టికెట్ నాస్తి

న్యూఢిల్లి, ఫిబ్రవరి 7:

రాజస్థాన్‌లో 11మంది మంత్రులకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయటానికి ఇందిరాకాంగ్రెసు టిక్కెట్లు నిరాకరించబడింది.

ఇం.కాం పార్లమెంటరీబోర్డుచే గతరాత్రి బరాడు చేయబడిన రాజస్థాన్ అభ్యర్థుల జాబితాలో అనేకమంది ప్రస్తుత ఎం.ఎల్.ఎల స్థానే కొత్తవారిని ఎంపిక చేయటం జరిగింది.

వరంగల్‌లో మట్కా నిర్వాహకుల అరెస్టు

వరంగల్, ఫిబ్రవరి 7:

వరంగల్ పట్టణ డి.ఎస్.పి. శ్రీ సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రముఖ మట్కాజూదం నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేశారు.

కన్నుమియా, కాని అనే ఈ నిర్వాహకుల ఇళ్ళపై నున్న మధ్యాహ్నం పోలీసులు దాడిచేసి రు.4వేల జూదానికి సంబంధించిన బాట్టులు, చీటీలు స్వాధీనపరచుకున్నట్టు డి.ఎస్.పి. తెలిపాడు.

టికెట్‌లేని రైలు ప్రయాణీకులకు జరిమానా, శిక్ష

రైళ్ళలో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న 600మందిని అరెస్టుచేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారందరికీ జరిమానా విధించినట్లు ఆయన తెలిపాడు. జరిమానా చెల్లించని 400మందికి వారం రోజులు జైలుశిక్ష విధించాడు.

టికెట్ లేని ప్రయాణీకులను గత నాలుగు రోజుల నుండి అరెస్టు చేస్తున్నాడు. దీంతో అరెస్టయిన వారిసంఖ్య 2017కు చేరింది. అరెస్టయినవారిలో 616మంది నుంచి రు.32 వేల జరిమానాగా వసూలుచేశాడు. జరిమానా చెల్లించని 1401కి వారంరోజులు జైలుశిక్ష విధించాడు.

585 మంది రాడికల్స్ అరెస్టు

వరంగల్లు, ఫిబ్రవరి 7

హైదరాబాదులో జరిగిన రాడికల్స్ సభలో పాల్గొనడానికి వెడుతున్న 17 మంది స్త్రీలతోసహా 585మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్. సి. శ్రీ అరవిందరావు తెలిపాడు. వరంగల్లు, తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన వీరి వద్దనుంచి క్యానెట్లు, కరపత్రాలు, సాహిత్యం స్వాధీనపరచుకున్నామని చెప్పాడు. 38 మంది మినహా మిగతా వారి వద్దనుంచి జరిమానా రూపంలో రు. 1200 వసూలు చేశామన్నాడు. టిక్కెట్లు లేకుండా ప్రయాణిస్తున్న మరో 72 మందిని అరెస్టు చేసి వారినుంచి రు. 1700 వసూలు చేశామని తెలిపాడు. (వి)

టి.వి. లో క్రికెట్ స్పెషల్

హైదరాబాద్, ఫిబ్రవరి 7

ఈనెల 8వ తేదీ శుక్రవారం రాత్రి 10.40 గం నుండి, ఇటీవల ముగిసిన భారత ఇంగ్లాండ్ జట్ల 5 టెస్టుల సీరీస్‌పై ప్రముఖ మాజీ క్రికెట్ కెప్టెన్ మన్‌సూర్ అలిఖాన్ పటౌడీ విశ్లేషణలో ప్రత్యేక కార్యక్రమాన్ని గ్రాడెక్ మరియు టమ్స్ ప్ సంస్థలు సమర్పిస్తాయి.

ఈ ప్రోగ్రామ్ సందర్భంగా ఉత్తమ బాట్స్‌మేన్, ఉత్తమబౌలర్, ఉత్తమ కొత్త పరిచయం, మరియు ఈ సీరీస్‌లోని అత్యుత్తమ కలిగించినమ్యాచులు నిర్ణయించడం జరుగుతుంది. ఉత్తమఆటగాని అవార్డు కూడా బహూకరించబడుతుంది.

అనంతపురంలో బాలికలకు ఐ.టి.ఐ.

హైదరాబాదు, ఫిబ్రవరి 7:

అనంతపురం, రాజమండ్రి పట్టణాలకు రెండు చొప్పున బాలికల ఐ.టి.ఐ.లను ప్రభుత్వం మంజూరు చేసింది.

అనంతపురం ఐ.టి.ఐ.లో 80 సీట్లు రాజమండ్రి ఐ.టి.ఐ.లో 100 సీట్లు వుంటాయి.

మజ్లిస్ అభ్యర్థుల జాబితా

హైదరాబాద్, ఫిబ్రవరి 7

అఖిల భారత మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అసెంబ్లీ ఎన్నికలకు తన అభ్యర్థులుగా ప్రకటించిన వారిని ప్రకటించింది.

అదిలాబాద్ : అక్బర్‌హుస్సేన్

కరీంనగర్ : షేక్‌జుమాయిద్ బిన్ సలీమ్ బవాజీర్

ఆదోని : అతవుల్లాపటేల్

ఖమ్మం : మహమ్మద్‌తాజుద్దిన్

నారాయణపేట్ : నారాయణరావు

సూర్యాపేట (ఎస్. సి) : పెంటబగ్గా మల్లయ్య

రేపు తుది జాబితాను విడుదల చేస్తామని శ్రీ ఓవైసీ తెలియజేశాడు.



త్యాగరాయ గానసభలో నవభారత్ ఆర్ట్ థియేటర్స్ తొమ్మిదవ వార్షికోత్సవాలను ప్రారంభిస్తున్న శ్రీ అయ్యప్పరెడ్డి ఎం. పి. సభాసామ్రాట్ కె. వి. భాస్కరరావు సంస్థ ప్రధాన కార్యదర్శి నవభారత్ రవి చిత్రంలో వున్నారు

"నవభారత్ ఆర్ట్‌థియేటర్స్ వారిచే బెజవాడ పాపిరెడ్డికి సన్మానం"

తెలుగు జాతి ఔన్నత్యాన్ని, తెలుగు సంస్కృతిని జాతీయ స్థాయిలో గుర్తింపుకు మన పార్లమెంటు సభ్యులు కృషిచేయాలని త్యాగరాయ గానసభలో నవభారత్ ఆర్ట్ థియేటర్స్ నవమి వార్షికోత్సవ సభలో పార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డి గారిని సన్మానిస్తూ అధికారభాషా సంఘం అధ్యక్షులు డా॥ సి. నారాయణరెడ్డి కోరాడు.

నవభారత్ అధ్యక్షులు శ్రీ వి. వెంకటరావు గారు స్వాగతం పలికారు. నవభారత్ ఆర్ట్ థియేటర్స్ ప్రధాన కార్యదర్శి నవభారత్ రవి కార్యదర్శి నివేదికను సమర్పించారు. సభను ప్రారంభిస్తూ పార్లమెంటు సభ్యులు శ్రీ అయ్యప్పరెడ్డి మాట్లాడుతూ బెజవాడ పాపిరెడ్డి అందరి లాంటి వాడు కారని తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేస్తారని అన్నాడు.

సభకు అధ్యక్షత వహించిన సభా సమ్రాట్ శ్రీ కె.వి. భాస్కరరావు మాట్లాడుతూ ప్రస్తుతం మనపార్లమెంటు సభ్యులపై ఎన్నోబాధ్యతలు ఉన్నాయని, మన రాష్ట్రాభివృద్ధికి వీటి కృషిచేయాలని, మన గొప్పతనమను జాతీయ స్థాయిలో తెలియపర్చాలనీ, ముఖ్యంగా యువతీ యువకులలో పుట్టు ఉత్సాహాన్ని ప్రోత్సహిస్తూ, మనసాహిత్య, నృత్య, సంగీత కార్యక్రమములు ఢిల్లీలోనూ, యితర రాష్ట్రాల ప్రదర్శనకు అవకాశం కల్పించాలనీ, తద్వారా తెలుగువారి గుర్తింపునకు కృషిచేయాలని అన్నారు.

శ్రీ యు తులు బి. కృష్ణంరాజు, శ్రీ బి. శరత్‌కుమార్ ఈ సందర్భముగా సన్మానితుని అభినందిస్తూ ప్రసంగించారు.

ఈ కార్యక్రమములో కుమారి శ్యామల భరతనాట్య ప్రదర్శన వేర్పిక్షకులను ఎంతో రంజింప చేసింది. శ్రీ భీష్మపతి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

అగ్నిప్రమాదానికి దారితీసిన పశుగ్రాసం తగాదా

ఆలూరు, ఫిబ్రవరి 7:

ఆలూరు తాలూకా హాళగుంది గ్రామములో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో 25 మేకలు, మూడు గడ్డివాములు, రెండు గుడిసెలు దగ్ధమైయాయి. పరిశంగా సుమారు 10 వేలు ఆస్తి నష్టం జరిగిందని ఈ కేసు దర్యాప్తు చేస్తున్న స్థానిక ఎస్.ఐ. శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి తెలిపాడు.

పశుగ్రాసం కోసం ఎర్పడిన తగాదాలే ఈ ప్రమాదానికి కారణమని ఆయన అన్నారు.

ఎప్పటిలాగా సిద్దమల్లప్ప తన గడ్డి వాములు నుండి పశుగ్రాసం ఇవ్వ నిరాకరించినందుకుగాను అదే గ్రామానికి చెందిన బోయి ముసలయ్యకే కన్నులు దొర్జన్యానికి ఒడిగట్టి గడ్డి వాములకు నిప్పు పెట్టగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఉవ్వెత్తున లేచిన మంటలలో ఆ సమీపములో ఉన్న 25 మేకలు, 5 మేకపిల్లలు అక్కడి కక్కడే మాడి మసయై పోయాయి.

14నుంచి బియ్యం మిల్లు కార్మికుల సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7:

జంటనగరాలు, పరిసర ప్రాంతాలలో బియ్యం మిల్లుల పనిచేసే కార్మికులు ఈనెల 14వ తేదీనుండి తమ కోర్కెల సాధనకై నిరవధిక సమ్మె ప్రారంభిస్తున్నారు.

బియ్యం మిల్లుల కార్మికుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. కె. సత్యనారాయణ కార్యదర్శి శ్రీ తిరుమలరెడ్డి గురువారం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, తమ కోర్కెలనిచయపై గత డిసెంబర్‌లో సమ్మెచేయగా యాజమాన్యాలవారు తమ కోర్కెలను పరిశీలిస్తామని అప్పట్లో హామీఇచ్చి ఇంతవరకు పరిష్కరించలేదని చెప్పాడు.

తమ కోర్కెల సాధనకై జంటనగరాలు, రంగారెడ్డి జిల్లాలోని దాదాపు 70 బియ్యం మిల్లులకు చెందిన సుమారు 3వేల మంది కార్మికులు ఈనెల 14నుండి నిరవధిక సమ్మెను ప్రారంభిస్తారు.

ఈ బియ్యం మిల్లులలోని కార్మికులను కాయపరచాలనీవారికి ఇ.ఎస్.ఐ.ప్రాపిడెంటు ఫండు వంటి సౌకర్యాలు కల్పించాలనీ అమలు జరపాలనీ వాడు కోరాడు.

కార్మికుల చట్టం ప్రకారం ఈ కార్మికులకు నెలవు సౌకర్యాలివ్వాలని కార్మికులు ప్రధానంగా కోరుతున్నారు.

ఈ మిల్లులలో కార్మికులు తక్కువ వున్నందునఉన్నకార్మికులపైనిరాదరంపెరిగిపోతోందనీ, వీరికి యాజమాన్యాలు కనీస వేతనాలుగూడా సరిగ్గా అమలుజరపకుండా వారిని తొలిగిస్తున్నట్లు ఇస్తున్నాయనిపైనాయకులు చెప్పాడు.

ఈ వ్యవహారంలో ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని, కార్మికచట్టాన్ని అమలు జరపాలనీ వాడు కోరాడు.

కుణ్ణంగా చర్చించే ఇం. కాం. జాబితా ఖరారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7:

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసేందుకు కాంగ్రెస్ (ఐ) 150 మంది కొత్త వారిని అభ్యర్థులుగా ఎంపిక చేసింది. రాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి పార్టిపార్లమెంటరీబోర్డుగురువారంతెల్లవారుజాము వరకు చర్చలు జరిపి జాబితా ఖరారు చేసింది.

పి. సి. సి (ఐ) సమన్వయ సంఘం ఇచ్చిన జాబితాలోని పేర్లపై పార్లమెంటరీ బోర్డు కూలంకషంగా చర్చలు జరిపినట్లు తెలిసింది.

అయితే నామినేషన్లకు గడువు ఇంకా ఒక్కరోజే మిగిలి ఉన్నప్పటికి నేటి మధ్యాహ్నం మూడుగంటలవరకు కూడా కాంగ్రెసి (ఐ) జాబితాను ప్రకటించక పోవడంతో టిక్కెట్లను ఆశిస్తున్నవారు గందరగోళంలో పడిపోయారు. అయితే ఖచ్చితంగా టిక్కెట్లు లభిస్తాయనే నమ్మకం ఉన్నవారు తమకు రావచ్చునని అనుకుంటున్నారు. కొందరు నేడు నామినేషన్లను దాఖలు చేయడానికి ఆయా నియోజక వర్గాలకు వెళ్లిపోయారు. పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజశేఖర్ రెడ్డి నేటి ఉదయం ఢిల్లీనుంచితిరిగివచ్చారు. టిక్కెట్లకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడం కోసం గాంధీభవన్‌వద్ద సుమారు 400 మంది ఉదయంనుంచి పడిగాపులుకాశారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక వివరాలకై నిన్నటినుంచి పత్రికా కార్యాలయాలకు ఎడతెరపి లేకుండా ఫోన్లు వచ్చాయి.

ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ జాబితాను పూర్తిగా ప్రకటించక పోవడం వల్ల ఇంకా అభ్యర్థులను ఎంపిక చేయని నియోజక వర్గాలలో ఆ పార్టీ టిక్కెట్లను ఆశిస్తున్నవారు కూడా అయోమయంలో పడిపోయారు.

ఇప్పటివరకు పార్టీఎకమిడిజాబితాలను విడుదల చేసింది. అయినప్పటికి ఇంకా 17 మంది అభ్యర్థులను నిర్ణయించవలసి ఉంది. బహుశా నేడోరాత్రిలోపు మరి జాబితాను ప్రకటించవచ్చునని భావిస్తున్నారు.

ప్రజాస్వామ్య తెలుగుదేశంపార్టీకూడా ఇంకా సుమారు 40 మంది అభ్యర్థులను నిర్ణయించవలసివుంది. ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఏ నియోజక వర్గంనుంచి పోటీ చేయాలనే విషయం ఇంకా నిర్ణయంకాలేదని తెలుస్తోంది. 42 మంది యువకులని, వీరంతా యువజన కాంగ్రెస్ (ఐ)చే నిపాదు చేయబడిన వారనీ శ్రీ పాటిల్ చెప్పాడు. నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా వాడు నిపాదు చేసిన ఇద్దరికి, సేవాదళ్ వాడు నిపాదు చేసిన మరో ముగ్గురికి కూడా పార్టీ టిక్కెట్లు యివ్వబడ్డాయని ఆయన అన్నాడు.

అన్ని వర్గాలకూ యిప్పటివిచ్చిన సంతగా ప్రాతినిధ్యం మన్నన్నాడు. యువజన లెదని బలాల వారిగా చూస్తే 1983 లో ఖరారు చేసిన జాబితాకన్నా ప్రస్తుత జాబితా మేరైనదనీ ఆయన అన్నాడు. 43 మంది రెడ్డీలు, 42 మంది వెలమలు, 19 మంది అల్ప సంఖ్యాక వర్గాలవారికి, 66 మంది వెనుకబడిన కులాలవారికి 8 మంది బ్రాహ్మణులకు, 30 మంది హరిజనులు, గిరిజనులకు, నలుగురు క్రైస్తవులకు పార్టీ టిక్కెట్లు యివ్వబడిందని ఆయన అన్నాడు.

శ్రీ గుండూరావుకు టిక్కెట్టు లభించక పోయినా యిటీవలనే పార్టీ లో చేరిన శ్రీ బంగారప్పకు, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. ఆర్ కి పార్టీ టిక్కెట్టు లభించింది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, ఫిబ్రవరి 7:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

బియ్యాలు		
మసూరి పాతవి	కి.	410-00
కొత్తవి	కి.	310-00
హంస పాతవి	కి.	255.00
కొత్తవి	కి.	245-00
కొన్నలు తెల్లవి	కి.	250-00
పచ్చవి	కి.	141-00
మొక్కజొన్నలు లోకల్	కి.	148-00
రాగులు	కి.	138-00
సజ్జలు	కి.	146-00
గోధుమలు :		
బన్సీ	కి	320-00
పర్వతి	కి.	294-00
నూనెగింజలు :		
ఆముదాలు	కి.	325-00
నువ్వులు	కి.	820-00
మిరప (మేలిరకం)	కి.	1158-00
ధనియాలు	కి.	605-00
వక్కపొడి కొమ్ములు		
పొట్టివి	కి.	1345-00
ఉల్లిపాయలు	కి.	91-00
చింతపండు	కి.	1390-00
అనకాపల్లి బెల్లం	కి.	850-00
నిజామాబాద్ బెల్లం	కి.	260-00
కూరగాయలు 10 కేజీల ధర		
మాదన్నపేట :		
బంగాళాదుంపలు	కి.	10-00
టమాటోలు	కి.	6-00
బెండకాయలు	కి.	25-00
వంకాయలు	కి.	8-00
పచ్చిమిర్చి	కి.	30-00
హిన్సాలంగాణ్ :		
బంగాళాదుంపలు	కి	11-00
టమాటోలు	కి	7-00
బెండకాయలు	కి.	15-00
వంకాయలు	కి.	8-00
పచ్చిమిర్చి	కి.	23-00
సర్జిమ్ మీ:		
బంగాళాదుంపలు	కి.	12-00
టమాటోలు	కి	5-00
బెండకాయలు	కి.	25-50
వంకాయలు	కి.	10-00
పచ్చిమిర్చి	కి.	20-00
వండ్లమార్కెట్ ధరలు :		
పచ్చ అరటిపళ్ళు గెల	కి.	20-00
యాపిల్ (100)		
మహారాజా	కి.	68-00
రాయల్ డెలిషియస్	కి.	145-00
సంత్రా	కి.	62.00
మోసంబి	కి.	50-00
ద్రాక్ష కె. జి.		
అనాబ్‌షాహి	కి.	3-00

వెండి, బంగారు ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 7

వెండి అరంధధర	కి.	3840.00
మంగింపు ధర	కి.	3825.00
స్టాండర్డు బంగారం	కి.	1985.00
మంగింపు ధర	కి.	1960.00
22 కారట్ల బంగారం	కి.	1820.00
మంగింపు ధర	కి.	1824.00

శ్రీలంక ఉత్తర ప్రాంతంలో సెటిల్మెంట్ పథకం అమలుజరిగితే దేశవిభజన తప్పదు

న్యూయార్క్, ఫిబ్రవరి 7:

తమిళ జనాధిక్యతగల శ్రీలంక ఉత్తర ప్రాంతంలో సింహళీయుల వలసలు ఏర్పాటు చేయాలని అధ్యక్షుడు జయవర్ధనే అలోచిస్తున్నారని. ఈ పథకం అమలు జరిగితే దేశ విభజన వినా మరో పరిష్కారం అసాధ్యం కాలదని తమిళ విమోచన సంఘటన (తుల్ఫ్) నాయకుడు శ్రీ అమృతలింగం హెచ్చరించాడు.

ఈ పథకం క్రింద శ్రీలంక ఉత్తర ప్రాంతంలో 30వేల సింహళీయులతో వలసలు ఏర్పాటు చేయాలన్నది జయవర్ధన్ పథకం ఈ పథకం వెస్ట్‌దాంకులో ఇజ్రేలి సెటిల్ మెంట్ పథకాన్ని పోలివున్నదని ఇది అమలు జరిగితే తమిళులు రాజీకి ఎంత మాత్రం ఆస్కారం లేని పరిస్థితికి చేడుకోగలరని శ్రీ అమృతలింగం అన్నాడు.

మద్రాస్‌తో వాషింగ్టన్ పోస్ట్ ప్రతినిధికి యిచ్చిన యింటర్వ్యూలో ఆయనపై అభిప్రాయాలు వెల్లడించాడు.

జయవర్ధనేసంకల్పించిన సెటిల్ మెంట్ పథకంవల్ల నవంబర్ 30 న జరిగిన సంఘర్షణల వంటి సంఘర్షణలు మరింతగా జరుగవచ్చని శ్రీ అమృతలింగం ప్రభృతులు హెచ్చరించినట్లు వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించింది. నవంబర్ 30 న ఉత్తర శ్రీలంకలోని ఒక సంహళీయుల సెటిల్ మెంట్‌పై దాడి జరిపిన తమిళ గెరిల్లాలు 72 మంది సింహళులను ఊచకోత కోశారు. మృతులు బాల వరకూ మాజీ సైనికుల్లు, వారి కుటుంబాల వారు, అంతకు 8 నెలల ముందు అక్కడికి వచ్చి స్థిరపడ్డారు.

తమిళుల తిరుగుబాటు నానాటికీ పెరిగిపోతున్నదనీ, వారి గెరిల్లా యుద్ధాన్ని శ్రీలంక సైన్యం ఎదుర్కొనలేక పోతుందని.

గూఢచారికేసు: బి.జె.పి ప్రదర్శకులఅరెస్ట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:

దాణక్యపురిలోని మూడు విదేశీ రాయబార కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు చేయటానికి యత్నించిన దాదాపు 30 మంది భారతీయ జనతా యువ మోర్చా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల రచ్చకెక్కిన గూఢచారి కార్యకలాపాలతో ఈ విదేశీ కార్యాలయాలకు సంబంధం వుందని వెలువడిన వార్తల దృష్ట్యా ఈ ప్రదర్శనలు సంకల్పించబడ్డాయి.

ప్రదర్శనలు జరుపటానికి ముందు ఈ కార్యకర్తలు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించటానికి దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ ఎస్ బి. చవాన్ గృహం చేరుకోగా పోలీసులు వారిని అక్కడే అరెస్ట్ చేశారు.

ఫ్రాన్స్, పోలెండ్, జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ రాయబార కార్యాలయాల ముందు ప్రదర్శనలు జరుపాలని బి.జె.పి. వర్కర్లుపిలుపునిచ్చారుకానివారికి పోలీసులు అనుమతి నిరాకరించారు.

ప్రదర్శకులను మెట్రోపాలిటన్ కౌన్సిలర్, యువమోర్చా ఢిల్లీ విభాగం అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎల్. గార్గ్ నాయకత్వం వహించాడు. "మిత్రుల వేషంలోవున్న శత్రువులు" వంటి నినాదాలు వ్రాసిన అట్టలను ప్రదర్శకులు చేత ధరించారు.

శ్రీ చవాన్‌కు ఒకటి రెండు రోజుల్లో ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించదలచుకున్నట్లు శ్రీ గార్గ్ పత్రికల వారితో అన్నాడు.

గూఢచారి కేసుగురించి దర్యాప్తు చేయటానికి భారత ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన ఒక జాతీయ సంఘాన్ని ఏర్పాటుచేయ వలసిందని తమ మెమొరాండంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయగలమని శ్రీ గార్గ్ చెప్పా

వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ

హెచ్‌టీఎస్/పార్ట్స్ బ్రీడింగ్ ఫారముల రిజిస్ట్రేషన్

దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ మరియు ప్రయివేట్ రంగంలోని హెచ్‌టీఎస్/పార్ట్స్ బ్రీడింగ్ ఫారములనుండి రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తులు కోరుతూ ప్రభుత్వం వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్‌కు కోరబడుచున్నవి. నిర్ణీత ఫారములలో దరఖాస్తులు (మల్టిప్లికేటులో) డిప్యూటీ కమిషనర్ (పార్ట్స్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ & కోఆపరేషన్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్, అండ్ రూరల్ డెవలప్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రూమ్ నం. 30-B కృషిభవన్, న్యూఢిల్లీ వారికి 5-2-1985 ముందుగా చేరునట్లు పంపవలెను. ప్రస్తుత్వ రంగంలోగల హెచ్‌టీఎస్/పార్ట్స్ బ్రీడింగ్ ఫారముల దరఖాస్తులను(మల్టిప్లికేటులో) తమ డిపార్ట్‌మెంట్/ఆర్గనైజేషన్ యొక్క ఆయా అధికారుల ద్వారా దాఖలు పర్చవలెను. గత సంవత్సరం ఈ డిపార్ట్‌మెంటుచే జారీచేయబడిన ప్రకటనకు సంబంధించి గడువు తేది అనగా 30-6-84 తర్వాత రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకొని వుండి రిజిస్టర్డు కాబడిని హెచ్‌టీఎస్/పార్ట్స్ బ్రీడింగ్ ఫారములు నిర్ణీత ఫారములో క్రొత్త దరఖాస్తులు దాఖలు పర్చవలసిందిగా కోరబడుచున్నది. 15-3-1985 తేదీ తర్వాత అందుకోబడిన దరఖాస్తులు సాధారణంగా పరిశీలింపబడవు. దరఖాస్తుపారం యొక్క కాపీనకుగాను డిప్యూటీ కమిషనర్ (పార్ట్స్) వారికి వ్రాసి పోస్టుద్వారా పొందవచ్చును.

DAVP 5519 (3139/84

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారి కార్యాలయం

భూ సేకరణ ప్రకటన

ఎల్. 5-76/85 తేది 25-1-85

1923 సంవత్సరపు 38 వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరింపబడిన 1894 సంవత్సరపు 1 వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

తూర్పు గోదావరి జిల్లా, యల్లవరం తాలూకా, పొక్కపాలెం గ్రామములోఉన్న క్రింది షెడ్యూలు దాఖలాభూమి పేదవారికి ఇండ్లస్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1 వ చట్టములో 4వ సెక్షన్ యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయడమైనది. తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారు ఇందుమూలముగా పెద్దాపురము స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూ సేకరణ యేలేడు రిజర్వాయరు ప్రాజెక్టు యూనిట్ నెం. 3. వారిని. వారి నిబ్బందిని. వారి పనివారిని చట్టములోని సెక్షన్ 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నారు.

చట్టములోని 17వ సెక్షన్‌లో 4వ ఉపసెక్షన్ క్రింద ఇది చాలా జరూరు విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ, నిబంధనలు దీనికి వర్తింపవని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి
తాలూకా : యల్లవరం
గ్రామము : పొక్కపాలెం

సర్వే నంబరు	భూమియొక్క వివరణ	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు ఎ. సెం.
15/2సి	జి. మెరక	బచ్చల మల్లయ్య	1-43
15/3సి	"	బిల్ల చిన్నబ్బాయి	1-50
		మొత్తం	2-93

(సం) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు,
తూర్పుగోదావరిజిల్లా.

తూర్పు గోదావరిజిల్లా కలెక్టరుగారి కార్యాలయము

యల్. 5. 1403/84, తేది 25-1-85

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76చే సవరింపబడిన 1894 సంవత్సరపు భూసేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీచేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76 చే సవరింపబడిన భూ సేకరణ చట్టములోని 6వ సెక్షన్ క్రింద తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు వారు ఎ. 6-25. సెంట్ల విస్తీర్ణముగాని కొద్ది హెచ్చు తగ్గులతోగాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిచే పేదవారికి ఇండ్లస్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని యిందుమూలముగా డిక్లేరు చేయుచున్నారు. అదే చట్టములోని 3, 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమింపబడినారు. ఆయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయదమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని(1), (2)ఉపసెక్షన్‌లక్రింద తూర్పుగోదావరి జిల్లాకలెక్టరు, కాకినాడవారు చట్టములోని 9(1)సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేది నుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నారు. సదరుభూమియొక్క పటము పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరువారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పని చేయు వేళలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పు గోదావరి
తాలూకా : రంగంపేట
గ్రామము : దూరుగుపూడి శివాడుపాలెం

సర్వే నంబరు	భూమి యొక్క వివరణ	భూమియొక్క యజమాని లేక ఆక్రమణ దారుని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం ఎ. సెం.
403/4-సి	మెరక	గుద్దటి రామయ్యమ్మ భర్త బ్రహ్మయ్య	0-43
403/4సి	"	గుద్దటి రాములు	0-34
434/4	"	అడారి సన్యాసిరావు	0-16
434/5	"	అడారి త్రిమూర్తులు	0-36
434/6	"	అడారి చంద్రరావు	0-12
434/7	"	అడారి సుందరరాజు	0-12
434/8సి	"	పరిచి పంతయ్య	0-09
434/8సి	"	దారి నూకరాజు	0-12
434/9	"	కర్రి గోవిందరావు	1-73
434/10సి	"	దాడి బాపిరాజు, సమ్మెట బొరయ్య	0-31
434/10 సి	"	కాపుగంటి సూరిబాబు	0-37
436/2	"	అడారి వీరాస్వామి, అడారి సీతారత్నం	1-05
436/3	"	అడారి వీరాస్వామి తండ్రి పేర్రాజు	1-05
		మొత్తం	6-25

(సం.) డి. వి. యల్. ఎన్. మూర్తి,
కలెక్టరు, తూర్పు గోదావరి జిల్లా.
కాకినాడ.

ప్రధానోపన్యాసం యిచ్చిన ఉస్మానియా విశ్వవిద్యాలయం కంట్రోలరు ఆఫ్ ఎగ్జామినేషన్సు డాక్టర్ వై. సరస్వతీ రావు.

యువతీ మండలి కృషి : పలువురి ప్రశంస

హైదరాబాదు, ఫిబ్రవరి 7

ఆంధ్ర యువతీమండలి అధ్వర్యాన నడుస్తున్న ఉద్యోగినీ వసతిగృహంరజతోత్సవాలు మూడురోజులపాటు జరిగాయి. ఈ ఉత్సవాల తొలిరోజు కార్యక్రమంగా సమాజంలో ఉద్యోగిని వసతిగృహ ప్రాముఖ్యత ఉద్యోగినుల సమస్యలు సంక్షేమాలు అనే అంశాలపై జరిగిన సదస్సును ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్ కుమారి లీలాదేవేకర్ ప్రారంభించారు, శ్రీమతులు దయాదేవి, కె.శారదాదేవి, కుమారి వాసిరెడ్డి సీతాదేవి, వివిధ సమావేశాలకు అధ్యక్షత వహించారు, శ్రీమతులు విద్యాదేవి, ఓంప్రకాశ్, మల్లాది అందరూ కొనియాడారు. నగరంలో ప్రస్తుతం మూడునాలుగు వసతిగృహాలున్నాయనీ జయశ్రీ ఉద్యోగినుల వసతిగృహాల వలన కనీసం ఇరవైవరకు ఇటువంటి హాస్టల్స్ ఉండాలని భావించారు. కొందరు వ్యక్తులు స్వలాభాపేక్షతోగాని ప్రభుత్వం తన అధికార యంత్రాంగంతోగాని నడిపే వసతి గృహాలకంటే స్వచ్ఛంద సేవాసంస్థలు స్థాపించిన హాస్టల్స్ ఉత్తమంగా నడుస్తాయని కూడా నిర్ధారణ జరిగింది.

సదస్సు మండలి గౌరవ కార్యదర్శిని శ్రీమతి ఎ.శ్యామలాదేవి స్వాగతంతో ఆరంభమై కన్వీనర్ శ్రీమతి సుగుణారెడ్డి వందన సమర్పణతో ముగినింది.

పంజాబ్ సమస్య: మతాచార్యుల మధ్యవర్తిత్వం

అమృత్‌సర్, ఫిబ్రవరి 7

పంజాబు సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ప్రభుత్వం అకాలీల మధ్య మధ్యవర్తుల భూమికను నిర్వహించడానికి బదులుగా నిక్కచ్చుమతాచార్యులు సిద్ధంగా ఉన్నారు.

అకాల్‌తక్ జాతేదార్ జ్ఞానీకృపాల్ సింగ్ తన ఇంట్లో విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని సూచించాడు.

ప్రభుత్వం నిజంగానే ఈ సమస్యను పరిష్కరించాలని అనుకుంటున్నట్లయితే అందుకు బదిగిన వాతావరణాన్ని సృష్టించడానికి వివిధ జైళ్ళల్లో ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న సీనియర్ అకాలీ నాయకులందరినీ విడుదల చేయాలని ఆయన అన్నాడు.

ప్రభుత్వం అకాలీ నాయకులందరినీ ఒకచోటికి తీసుకు రావాలని, అది పంజాబులో ఒక ప్రాంతమైతే బాగుంటుందని, నిక్కచ్చుమతాచార్యులకు వారితో ఏకాంతంగా మాట్లాడే అవకాశాన్ని ఇవ్వాలని ఆయన సూచించాడు.

జాతేదార్ కృపాల్‌సింగ్‌పై ఇటీవల హత్యాప్రయత్నం జరిగింది.

అజరుద్దీన్‌కు ఎస్.బి.ఐ. సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

టెస్ట్ క్రికెట్ హీరో మహమ్మద్ అజరుద్దీన్‌కు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా స్థానిక హెడ్డాఫీసు వారు మనంగా సన్మానం జరిపారు.

మద్రాసు టెస్టులో రెండవ సెంచరీ సాధించాక శ్రీ అజరుద్దీన్‌కు ఎస్.బి.ఐ. జూనియర్ ఆఫీసరుగా ప్రమోషన్ ఇవ్వబడితది.

ఎస్.బి.ఐ. స్థానిక బోర్డు అధ్యక్షుడు శ్రీ వి. కె. రావు అజరుద్దీన్‌ను అభినందించాడు. అతనికి పూర్తిగా ప్రోత్సాహం ఇస్తామని వాగ్దానం చేశాడు.

బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. వెంకటేశం మాట్లాడుతూ శ్రీ అజరుద్దీన్ సాధించిన విజయం సామాన్యుడు సాధించిన అసాధారణ విజయంగా పేర్కొన్నాడు. శ్రీ అజరుద్దీన్‌కు శ్రీమతి ఇందిరా గాంధి వర్ధ చిత్రాన్ని బహూకరించారు.

చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ సి. ఎల్. బేమానీ శ్రీ అజరుద్దీన్ భారత "బ్రాడ్‌మన్" కావాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పాడు.

శ్రీ అజరుద్దీన్ తనకు జరిగిన సన్మానానికి ధన్యవాదాలు తెల్పాడు.

అంతకుముందు శ్రీ అజరుద్దీన్ ఢిల్లీ నుండి రాగానే విమానాశ్రయంలో ఆయనకు మనస్ఫూర్తిగల స్వాగతం లభించింది. వివిధ క్రీడాసంస్థల ప్రతినిధులు విమానాశ్రయానికి వచ్చారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ సయ్యద్ ముజాహిద్‌పాషా, హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన శ్రీ మాన్‌సింగ్ శ్రీ అజరుద్దీన్‌కు స్వాగతం పల్కారు.

శ్రీ అజరుద్దీన్‌ను విశాఖ వాడిలోని ఆయన ఇంటివరకు ఊరేగింది తీసుకుని వెళ్ళారు.

పంజాబులో తీవ్రవాదుల అరెస్టు

చండీగఢ్, ఫిబ్రవరి 7 :

పంజాబులో అకాలీదళ్ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీ ప్రేమ్‌సింగ్ చాందు మద్రాసు, తీవ్రవాదుల విభాగంలోనున్నమరో ముగ్గురిని అరెస్టు చేసినట్టు, మరో ముగ్గురు పోలీసులకు లొంగిపోయారని వార్తలు వచ్చాయి.

పరిదోట జిల్లాలో అరెస్టు చేయబడిన ముగ్గురు తీవ్రవాదులనుండి కొన్ని ఆయుధాలు, మందుగుండు సామాగ్రి కూడా స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీసులు తెల్పారు.

మంగళవారం సెంట్రల్ జిల్లాలోని సునం శివార్లలో ఒకప్రార్థన మందిరంలో కొద్దిగా మంటలు లేదాయి. అది కావాలని విప్పుపెట్టిన సంఘటన కాదని పంజాబు ప్రభుత్వం తెలిపింది. అగడుపత్రుల నుండి విప్పి రవ్వలు పడి కొద్దిగా మంటలు లేచినట్టు అధికార ప్రతినిధి చెప్పాడు.

దాందు మద్రాసు ఆలీయ భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశాడు.

మధ్యప్రదేశ్ బి.జె.పి. కార్యకర్తల్లో అంతఃకలహాలు

జబల్‌పూర్, ఫిబ్రవరి 7 :

మధ్యప్రదేశ్‌లో వచ్చే నెలలో శాసన సభ ఎన్నికలు జరగనుండగా బి. జె. పి. కార్యకర్తలో పెద్ద పెట్టున అంతఃకలహాలు ప్రారంభమయ్యాయి.

ఎన్నికలకు పార్టీ టిక్కెట్లు పంపిణీపై పార్టీకి చెందిన ఏలుపురు నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి చెందినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇదిలా ఉండగా రాష్ట్ర బి.జె.పి. యువ మోర్చా అధ్యక్షుడు శ్రీ జయ్ విష్ణోయ్ తన పదవికి రాజీనామా ఇచ్చినట్టు తెలుస్తున్నది. మాజీ మంత్రి, రాష్ట్ర బి.జె.పి. నాయకురాలు శ్రీమతి జయశ్రీ బెనర్జీ పార్టీ తన పేరును అధికారికంగా ప్రకటించినప్పటికీ జబల్‌పూర్ కంటోన్మెంటు సీటుకు నామినేషన్ వేయలేదు.

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారి కార్యాలయం

భూ సేకరణ ప్రకటన

ఎల్. 5-74/85 తేది 25-1-85.

1923 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరింపబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

తూర్పుగోదావరిజిల్లా, యల్లవరం తాలూకా, చేనుపాతలుశివాడు గొండేలు గ్రామములోఉన్న క్రింది షెడ్యూలు భూమి పేదవారికి ఇండ్ల స్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు 38వ చట్టము, మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ సెక్షన్‌యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయడమైనది. తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుగారు ఇందు మూలముగా పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరువారిని, వారి నిబ్బందిని, వారి పనివారిని చట్టములోని సెక్షన్ 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నారు.

చట్టములోని 17వ సెక్షన్‌లో 4వ ఉపసెక్షన్ క్రింద ఇది చాలా జరూరు విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ, నిబంధనలు దీనికి వర్తింపవని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుగారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి
తాలూకా : యల్లవరం
గ్రామము : చేనుపాతలు శివాడు గొండేలు

సర్వే నంబరు	భూమి యొక్క విస్తీర్ణం	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు ఎ. సెం.
5/1సి	జి. మెరక	చోడె లక్ష్మమ్మ, చోడె బిల్లదొరసాని	1-50
		మొత్తం	1-50

(సం) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు.
తూర్పు గోదావరి జిల్లా.

హులేబీడులో యువజన సమాఖ్య ఏర్పాటు

ఆలూరు, ఫిబ్రవరి 7 :

ఆలూరు తాలూకా హులేబీడుగ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య గ్రామ కమిటీ ఏర్పాటయింది. అధ్యక్షుడుగా శ్రీ కె. జోగారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ షేక్‌సాహెబ్ ఎన్నికయ్యారు.

కమిటీ ఏర్పాటు తర్వాత జనార్దన స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటయిన సమావేశంలో తాలూకా కమిటి అధ్యక్షుడు శ్రీ సుబ్బారెడ్డి యువజన సమాఖ్య ఆశయాలను గురించి వివరించారు. (కం)

పబ్లిక్ నోటీసు

శ్రీ కె. బాలయ్య s/o K.రామయ్య మె॥ శ్రీనివాస మెటల్ ఇండస్ట్రీయొక్క యజమానిగా ప్రవర్తిస్తూ "ఈనాడు" నందు తేది 5-2-1985 నాడు 4 వ పేజీలో ప్రచురింపబడిన నోటీసుకు నా క్లయింట్ శ్రీ టి. లక్ష్మణ్‌రావు s/o టి. బలరాం r/o 2-3-703/2/B/1. అంబర్ పేట, హైదరాబాద్, తన అధికారమును తెలియజేస్తున్నారు. కె. బాలయ్యతో ఏ వ్యక్తిగాని లేదా వ్యక్తులుగాని ఏదేని లావాదేవీలు కుదుర్చుకొనే పక్షంలో తమ స్వంత బాధ్యతతోనే (రిస్క్) చేసుకొనవల్సి వుండును. సంస్థ యొక్క అక్కౌంటు సెటిల్‌మెంట్ మరియు లీగల్ డిజల్యూషన్ అయ్యేంత వరకు నా క్లయింట్‌కు పైన చెప్పిన మె॥ శ్రీనివాస మెటల్ ఇండస్ట్రీ 2-3-703/1/H. అంబర్ పేట, హైద్రాబాద్ నందు హక్కు గలదు.

బి. వి. వి. ఎస్. మూర్తి,
అడ్వకేట్, 2-4-226,
లింగంపల్లి, హైద్రాబాద్.

ప్రపంచ హాస్య మహాసభ

హైదరాబాదు

1985 ఫిబ్రవరి 8 నుండి 12 వరకు

నేటి కార్యక్రమం

	సమయం	స్థలము
శ్రీ బలరాం జక్కర్ లోక్‌సభ స్పీకర్ ఈ సభకు ప్రారంభోత్సవం చేయుదురు.	ఉ. 9-30	రవీంద్రభారతి
శ్రీ పి. అనంద గజపతిరాజు ఆరోగ్య & వైద్యశాఖామంత్రి అధ్యక్షత వహించెడు.		
శ్రీ శ్రావణ్‌కుమార్, చీఫ్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేక సంస్మరణ కవరుమీద ఆరంభ ముద్రవేసి సావనీర్‌ను విడుదల చేస్తారు.		-డిటో-
శ్రీ పి. అనంద గజపతిరాజు వైద్య మరియు ఆరోగ్యశాఖామంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కార్టూన్ల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేయుదుడు.	సా. 4.00 గం.	జవహర్ బాలభవన్ ఎగ్జిబిషన్‌హాల్ పబ్లిక్‌గార్డెన్
హాస్య ప్రదర్శన : పాల్గొనువారు : శ్రీ నిరంజన్ గోస్వామి శ్రీ శంకర్‌దత్తా గుప్తా శ్రీ వేణు మాధవరావు డా॥ చంద్రశేఖరన్	సా. 6.00 గం.	రవీంద్రభారతి

డి. బి. పి. ఆర్. అం. ప్ర.

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారి కార్యాలయం

భూ సేకరణ ప్రకటన

ఎల్. 5-94/85 తేది 26-1-85

1923 సంవత్సరపు 38 వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరింపబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట తాలూకా, మురారి గ్రామములో ఉన్న క్రింది షెడ్యూలు దాఖలా భూమి పేదవారి ఇండ్ల స్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు 38 వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22 / 76 లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ సెక్షన్‌యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయడమైనది. తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారు ఇందుమూలముగా పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరువారిని,వారిసిబ్బందిని,వారిపనివారిని చట్టములోని సెక్షన్4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నారు.

చట్టములోని 17 వ సెక్షన్‌లో 4వ ఉపసెక్షన్ క్రింద ఇది చాలా జరూరు విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ, నిబంధనలు దీనికి వర్తింపవని తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి
తాలూకా : రంగంపేట
గ్రామము : మురారి

సర్వే నంబరు	భూమియొక్క వివరణ	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు ఎ. సెం.
245/1	పురోహిత ఈనాము మెరక	బలగళ్ళ సత్యనారాయణ	1-50

(సం) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు.
తూర్పుగోదావరి జిల్లా.

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారి కార్యాలయం

యల్. 5-1249/84 తేది 25-1-85

ఆంధ్రప్రదేశ్ భూ సేకరణ చట్టము 22/76 చే సవరింపబడిన 1894 సంవత్సరపు భూ సేకరణ చట్టములో 6వ సెక్షను క్రింద జారీచేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టం 22/76 చే సవరింపబడిన భూ సేకరణచట్టములోని 6వ సెక్షన్‌క్రింద తూర్పుగోదావరి జిల్లా కలెక్టరువారు ఎ.10-74సెంట్లు విస్తీర్ణము గాని కొద్ది హెచ్చుతగ్గులతో గాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిచే పేదవారికి ఇండ్ల స్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని యిందుమూలముగా డిక్లేర్ చేయుచున్నారు. అదే చట్టములోని 3, 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు గాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమింపబడినారు. ఆయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయదమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని (1), (2) ఉప సెక్షన్‌ల క్రింద తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు, కాకినాడ వారు చట్టములోని 9(1)సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదినుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నారు. సదరు భూమియొక్క పటము పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి కార్యాలయములో ఉన్నది, దానిని కార్యాలయము పనిచేయు వేళలో తనిఖీ చేసికొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పు గోదావరి
తాలూకా : పెద్దాపురం
గ్రామము : రాయతూపాలపట్నం

సర్వే నంబరు,	భూమి యొక్క వివరణ	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు.	తీసుకొనుచున్న విస్తీర్ణం ఎ. సెం.
261	మెరక	దేవ అమ్మన్న	6-20
270/6	మెరక	రిమ్మలపూడి సూర్యనారాయణ	4-54
		మొత్తం	10-74

(సం) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు,
తూర్పుగోదావరి జిల్లా.

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారి కార్యాలయము

యల్5-1247/84 తేది 25-1-85

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 చే సవరింపబడిన 1894 సంవత్సరపు భూసేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీ చేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76 చే సవరింపబడిన భూసేకరణ చట్టములోని 6వ సెక్షన్ క్రింద తూర్పుగోదావరి జిల్లా కలెక్టరువారు ఎ. 5-00 విస్తీర్ణముగాని కొద్ది హెచ్చు తగ్గులతోగాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిచే పేదవారికి ఇండ్ల స్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని యిందుమూలముగా డిక్లేరు చేయుచున్నారు. అదే చట్టములోని 3, 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు గాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమింపబడినారు. ఆయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను. ఉత్తర్వులు ఈయదమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని (1), (2) ఉపసెక్షన్‌ల క్రింద తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు, కాకినాడ వారు చట్టములోని 9 (1) సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేది నుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నారు. సదరు భూమియొక్క పటము పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పనిచేయు వేళలో తనిఖీ చేసికొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి
తాలూకా : పెద్దాపురం.
గ్రామము : రాయతూపాలపట్నం.

సర్వే నంబరు	భూమి యొక్క వివరణ	భూమి యొక్క యజమాని లేక ఆక్రమణదారుని పేరు	[illegible] ఎ. సెం.
221/12సి	మెరక	శ్రీ మానినేని వీరరాజు	5-00

(సం.) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు
తూర్పు గోదావరి జిల్లా.



కైరాం: శ్రీదేవి పిక్చర్స్ బకింబాబు. ఫైడ్: శ్రీనివాస ఫిలింస్ గుంటూరు. కృష్ణా-గుంటూరు: మహాలక్ష్మీ పిక్చర్స్ విజయవాడ. నెల్లూరు: మహాలక్ష్మీ ఫిలింస్ నెల్లూరు. తూ.గో.: శ్రీ విజయలక్ష్మీ ఫిలింస్ రాజమండ్రి. ప.గో.: వాణీ ఫిలింస్ తణుకు. ఒరిస్సా: శ్రీ మహాలక్ష్మీ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ బరంపూర్. మైసూరు: సుధా చిత్ర బెంగుళూరు. వైజాగ్: శ్రీ పెటపోలు లక్ష్మీ ఫిలింస్